స్వాస్ మింట్స్
అమృతాంజన్ లిమిటెడ్
వారి మరో గొప్ప తయారీ

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

Andhra Patrika Regd. H/VJ No. 49 విజయవాడ — బుధవారం — 9-10-85 — సంపుటం : 72 — సంచిక : 188 — పుటలు: 8 — వెల : 70 పైసలు — ఉదయం

124844

For superb silverware crafted with traditional care. Rely on Bapalal.
A renowned name for over 70 years
బాపాలాల్ & కో జ్యూయెలర్స్ 29, రటన్ బజార్, మద్రాసు-600 003
ఫోన్: 37053 & 39573 తంతి: "BAPALALCO"

ప్రజలకు సత్వర న్యాయం: రాజీవ్ సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 8: ప్రజలకు సత్వరంగా న్యాయం జరగడానికి తక్షణ చర్యలు గైకొనాలని, ఈ దిశలో న్యాయ వ్యవస్థ అర్థవంతమైన పాత్ర నిర్వహించాలని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ సూచించాడు.

కొత్తగా లా ఏషియా పత్రికకు ప్రధాని నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ అవసరమైన కాలయాపనవల్ల అనేక దోషాలు తప్పించుకోవచ్చునన్నాడు.

సత్వర న్యాయ విధానానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకున్నదని, లోక్ అదాలత్‌లు (ప్రజాన్యాయస్థానాలు), పరిపాలనా ట్రిబ్యునల్స్ ఈ చర్యలలో భాగమేనని ఈ చర్యలు సత్వర న్యాయవిచారణకు దోహదం చేయగలవని ఆశిస్తున్నామని శ్రీ రాజీవ్ పేర్కొన్నాడు.

మరికొన్ని చర్యలు కూడా తీసుకుంటామని ఆయన చెప్పాడు.

భారం రోజులపాటు జరిగే ఈ సదస్సులో ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాల నుండి మొత్తం 500 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. వీరిలో ప్రధాన న్యాయమూర్తులు, నాయకాస్త్రవేత్తలు వున్నారు.

ఈ దశాబ్ది మధ్యలో "చట్ట పరిపాలన, చట్టం దృక్పథాల పాత్ర" అనే అంశంపై ఈ సదస్సు ముఖ్యంగా చర్చిస్తుంది.

కేవలం చట్టాలను గ్రంథస్థం చేయడం వల్ల లాభం లేదనీ, చట్టాలను ప్రజలు ఆమోదించాలనీ సమాజంలోని అన్ని స్థాయిలకు న్యాయం అందినప్పుడే ఇది సార్థకం అవుతుందని ప్రధాని అన్నాడు.

కాలం చెల్లిన చట్టాలపై గాంధీజీ సత్యాగ్రహం ఎలా నిర్వహించారో ప్రధాని గుర్తు చేశాడు. అమెరికాలో మార్టిన్‌లూథర్ కింగ్ కూడా ఈ పనే చేశారన్నాడు.

చట్టం వ్యక్తి సమాజశ్రేయస్సుల నేగాక యావత్ సమాజ శ్రేయస్సును కాపాడాలనీ, న్యాయస్థానాలు ఈ విషయం గమనించి తగినవిధంగా వ్యవహరించాలని శ్రీ రాజీవ్ కోరాడు

"కాపరక్షకులు, రాజకీయవాదులు, కోర్టులు కూడా పొరపాట్లు చేయవచ్చు. ప్రజాభిప్రాయం కూడా సరైన ఆధారం కాదు ప్రజాశ్రేయస్సు అన్నదే ప్రధానకారణం" అని ఆయన పేర్కొన్నాడు.

ఈ సదస్సులో చర్చల అనంతరం వెలువడే సూచనలవల్ల లాభం ఆశాభావంతో వున్నానని, ఈ సూచనలు సమస్యల పరిష్కారానికి దోహదపడగలవని ప్రధాని అన్నాడు.

సమానత్వం, న్యాయం అన్నవి ప్రాచీన భారత సంప్రదాయంలోని భాగాలేనని, కర్తవ్య నిర్వహణ, బాధ్యతలు, విలువలకు అంతిమం కావడం "ధర్మం"గా ప్రాచీనులు వ్యవహరించారని, ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనలను కాపాడుతుందన్నది భారతీయుల విశ్వాసమని శ్రీ రాజీవ్ చెప్పాడు

భారతదేశంలో ప్రతివ్యక్తికి న్యాయం లభిస్తుందని, స్వాతంత్ర్యానంతరం మనం సాధించిన విజయాలలో ఇదిఒకటని అయిన అన్నాడు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి.ఎన్. భగవతి ప్రసంగిస్తూ, మారుతున్న సమాజంతోపాటు చట్టం మారాలని అన్నారు.

చట్టాలు "యథాతథ" స్థితిలో వుండరాదనీ, సామాజిక మార్పులమట్టి అనికూడా మారాలని ఆయన పేర్కొన్నాడు.

వైమానిక దళం 53వ వార్షికోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబరు 8: దేశ ప్రయోజనాలన్నిసార్వభౌమాధికారాన్ని ఎల్లప్పుడూ పరిరక్షిస్తామని బాగ్దానంచేస్తూ భారత వైమానికదళం (వి.ఎ.ఎఫ్.) నేడు 53వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నది.

ఇక్కడి పాలం వైమానిక దళ కేంద్రంలో పరేడ్‌నుద్దేశించి ఎయిర్ చీఫ్ మార్షల్ డి.ఎ. లాపాంటైన్ ప్రసంగిస్తూ, దేశ గౌరవాన్ని, ప్రాదేశికత్వాన్ని కాపాడేందుకు విమానదళంపై గొప్పబాధ్యత మోపబడిందని పేర్కొన్నాడు.

ధైర్య సాహసాలు ప్రదర్శించిన అధికారులను, సిబ్బందిని ఆయన అభినందిస్తూ ఏ పవాలునైనా ఎదుర్కొనేలా విమాన దళం తయారు కావాలని కోరాడు.

రిటైరయిన ఉద్యోగులకు పరిహారంపై ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 8: రిటైర్మెంట్ కేసును సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు దృష్ట్యా అర్హులయిన ఉద్యోగులు అందరికీ పరిహారంలో వాస్తవ సంతును వీలయినంత త్వరగా చెల్లించవలసిందిగా, రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది

పరిహారం చెల్లించటానికి అవసరం అయిన సమస్త చర్యలూ తీసుకొనవలసిందిగా ప్రభుత్వం ఈనెల 1వ తేదీన ఉత్తర్వులు జారీచేసింది.

56 సంవత్సరాలు వచ్చి 1983 ఏప్రిల్ 28 నుండి రిటైరయిన ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక, తదితర సంస్థలలో పనిచేసిన వారందరికీ, పరిహారం మొత్తాన్ని చెల్లించడం జరుగుతుంది. రిటైరయిన, లేక తిరిగి ఉద్యోగంలోకి తీసుకొనబడిన ఉద్యోగులకు పరిహారాన్ని మదింపుచేసే సందర్భంగా వారు ఉద్యోగంలో కొనసాగి వుంటే జీతభత్యాలు ఎన్నటికప్పుడు ఎంతెంత అలివెన్సు వుండేవో పరిగణనలోకి తీసుకొంటారు.

అయితే, ఈ విధంగా లెక్కకట్టబడిన మొత్తంలోనుండి ఇంతకు ముందే వారికి చెల్లించిన పెన్షన్, ఎక్స్‌గ్రేషియా, తదితర సహాయాలను మినహాయిస్తారు

ఒకవుద్యోగి రిటైర్ అయిన నాటినుండి 1985 అక్టోబరు 31వరకుగానీ, లేక అతడు అంతకుముందే 58 ఏళ్ళు చేరుతుంటే ఆ తేదీవరకూ పరిహారం చెల్లింపబడుతుంది.

తిరిగి ఉద్యోగంలోకి చేర్చుకోబడిన ఉద్యోగుల విషయంలో అంతకు ముందు బాగా రిటైర్ చేయబడిన తేదీ నుండి తిరిగి ఉద్యోగంలో, చేర్చుకోబడిన తేదీ వరకూ పరిహారం చెల్లిస్తారు.

పరిహారం పొందే అర్హత గల ఉద్యోగులు అందరూ నిర్దిష్ట ఫారాన్ని పూర్తి చేసి పెన్షన్ చెల్లింపు అధికారులకు సమర్పించవలసి వుంటుంది.

ఈ ఫారంలో ఉద్యోగి పేరూ, తండ్రి పేరూ, రిటైరయిన నాటికి అతనుచేస్తున్న హోదా, స్కేలు, జీతం, ఏ కార్యాలయం నుండి రిటైరు అయిందీ, రిటైరయిన తేదీ వుట్టిన తేదీ, పెన్షన్ మొత్తం, యాంటి ఏపేటరీ పెన్షన్ తీసుకొంటూ వుంటే దాని వివరాలూ, తిరిగి చేర్చుకొంటే ఉద్యోగంలో ఆ చేరిన తేదీ, తిరిగి ఉద్యోగంలో చేరితే దాని కాల పరిమితీ, ఈ సందర్భములో ఎక్స్‌గ్రేషియా తీసికొంటే దాని వివరాలూ, మొదలైన వివరాలకాస్తులో తెలుపవలసి వుంటుంది.

చెరుకు రైతుకు అందని పరిశోధన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 8: భారతీయ వ్యవసాయపరిశోధనసంస్థ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంసంయుక్తంగా విశాఖపట్నంలో చెరుకుపంట అభివృద్ధిపై ఏర్పాటుచేసిన జాతీయగోష్ఠుల సదస్సుకు, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా॥ ఎ.అప్పారావు ఈ ఉదయం ప్రారంభోత్సవంగా విస్తూ, చెరుకుపంట అభివృద్ధికి దేశంలో వివిధ పరిశోధన సంస్థలద్వారా రూపొందుతున్న సాంకేతిక పరిజ్ఞానం, రైతులకు అందడంలేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ రంగంలో పరిశోధకులు సంపాదించిన విజ్ఞానానికీ, దాని అమలు పరచే విషయంలో నూ మధ్యదూరం పెరిగిపోతున్నదని. పరిశోధకుల సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందనంతవరకు మనం చెరుకు పంటలో పురోగమనం సాధించలేమ అని డా॥ అప్పారావు అభిప్రాయపడ్డాడు.

రాష్ట్రంలో ఒక కోటి ఉమ్మడి చెరుకు ఉత్పత్తి అవుతున్న ఎక్కడా కర్మాగారాలు 50 లక్షల టన్నులనన్నా అరికట్టలేకపోతున్నాయని కూడా ఆయన తెలియచేశాడు. భారత దేశంలో వ్యవసాయ పరిశోధన సంస్థ అసిస్టెంట్ డియిరెక్టర్ జనరల్ శ్రీ పి. కెంపన్న స్వాగత వచనాలు పలుకుతూ, భారతదేశంలో అత్యధికంగా చెరుకు పండే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌కి ప్రముఖస్థానం ఉన్నదనీ, రాష్ట్రంలో పదమస్థానం విశాఖజిల్లాకు ఉన్నదన్నాడు.

అనకాపల్లిలో బెల్లం మార్కెట్ ద్వితీయ స్థానంలో ఉంది. కనుక విశాఖపట్నంలో ఈ సదస్సు ఏర్పాటు చేయడం ఎంతయినా సమంజసంగా ఉన్నదని అన్నాడు భారత దేశంలోఏటా 600కోట్ల రూపాయల అరిదు చేసేపంచదార విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని కూడా ఆయన తెలిపాడు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర సాంకేతిక విద్యా మంత్రి శ్రీ అయ్యన్నపాత్రుడు ప్రసంగిస్తూ సదస్సులో వివిధ చర్చల వలన చెరుకు అభివృద్ధికి దోహదం జరగగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు

జిల్లాకలెక్టరు శ్రీ కె.వి. రావు సదస్సుకు అధ్యక్షత వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ కె. రామకృష్ణారావు ఈ సందర్భంలో ప్రచురించిన సావనీరును ఆవిష్కరించారు.

మొన్న మీావూళ్లో పదినిముషాలు వర్షం పడ్డది కదా_మీాది కరువు ప్రాంతం ఎట్లా అవుతుంది అంటున్నారు !

కప్పుల వేటు పంటకు చేటు

న్యూఢిల్లీ, అక్టోబరు 8: పాశ్చాత్య దేశాలకు ఎగుమతికి భారీ ఎత్తున కప్పలను తరలించడంవల్ల దేశంలో వరి పంటకు పెద్ద ముప్పుగా తయారైంది. అక్కడవాడు కప్పలను దుర్వినియోగ పరిస్తాడు.

రెండు రకాల కప్ప జాతులు దేశంలో మటుమాయమైపోవడంలో కంగారు పడిపోయిన భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐ సి ఎ ఆర్) కప్పలు పెంపొందే మే నుండి ఆగస్టు మాసాల వరకు కప్పల నిర్మూలనాన్ని నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరింది. అయితే కప్పలు పట్టేవాడు దీనికి వ్యతిరేకిస్తున్నాడు.

నిపుణులు చెప్పినదానిప్రకారం జాతావరణం దేశంలో ఆహారోత్పత్తికి సంబంధించి కప్పలకు చాలా ప్రాముఖ్యం ఉంది. పంటలను నాశనం చేసే పురుగులను తిని కప్పలు బ్రతుకుతాయి.

జనతా చేనేత ఉత్పత్తికి రు. 180 కోట్లు సబ్సిడీ

న్యూఢిల్లీ, అక్టోబరు 8: కొత్త జవుళి విధానం ప్రకారం జనతా వస్త్ర ఉత్పత్తి చేనేతకు బదిలీ చేయబడినందువల్ల 1985-86లో చేనేతకు రు 180 కోట్ల సబ్సిడీ లభిస్తుంది. ఇది క్రిందటి సంవత్సరం కన్నా మూడురెట్లు ఎక్కువ.

కొత్త జవుళి విధానానికి అనుగుణంగా ప్రజానీకానికి తగిన నాణ్యతగల వస్త్రం న్యాయసమ్మతమైన రేటుకు లభించేందుకు రకరకముల జనతా వస్త్రముల నాణ్యత పెంపొందించేందుకు చర్యలు తీసుకొనవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసిందని అధికార ప్రతినిధి ఒకడు తెలిపాడు

చేనేత కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు, సంవత్సరమంతా వారికి ఉపాధి కల్పించేందుకు కంప్రోలు వస్త్రాన్ని చేనేత రంగానికి బదిలీ చేయడం జరిగింది.

ఈ పథకం క్రింద ప్రజలకు మేలు రకం వస్త్రాలు లభించేందుకు గాను రంగులు, డిజైనులు, ముందలతో వస్త్రముల ఉత్పత్తి జరిపించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమైందని కూడా ఆ ప్రతినిధి చెప్పాడు.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు చేనేత సేవా కేంద్రాలు పాయపడాలని అదేశము నివ్వబడ్డట్లు కూడా ఆయన చెప్పాడు.

జనతా వస్త్రాల విక్రయానికి సంపిటికి ఏర్పాట్లు మెరుగుపరచాలని కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచన చేసింది. సత్ర సంబంధాలేలా చొరవకొరాదు. వినియోగదార్ల సహకార సంఘాలను భారీ ఎత్తున నిర్వహించేందుకు కనీసం ఒక్క విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.

గ్రామీణ ప్రాంతాలో ఉత్పత్తి సమయాలలోను, అలాంటి ఇతర సందర్భాలలోను రాష్ట్ర ప్రభుత్వాలు విక్రయ ఉద్యమాలు నిర్వహించాలనికూడా సూచించబడింది.

జనతా వస్త్రాల ఉత్పత్తికి కేంద్రం ప్రస్తుతం మీదడుకు రు 2ల వంతున రాష్ట్ర ప్రభుత్వాలకు సబ్సిడీ ఇస్తున్నది

వినియోగదార్ల ధర కూడా సమయ సమయాల్లో సవరించబడుతోంది ఈ చర్యలు జనతా వస్త్రాల ఉత్పత్తి అధ్వ పెరుగుదలకు దోహదం చేయడానికి దోహదం చేస్తున్నాయి అని ఆయన అన్నాడు

జనతా వస్త్ర ఉత్పత్తికి ఇవ్వబడుతున్న సబ్సిడీ మిల్లు రంగంలోని జవుళి ఉత్పత్తులపై అదనపు మంకాల వసూలు ద్వారా సమకూర్చబడుతోంది, అందువల్ల మిల్లులు చౌక వస్త్రాలను ఉత్పత్తి చేసే పేదలకు అందించే సాంఘికబాధ్యత నుండి తప్పించబడ్డాయని అనడం సరికాదు అని ఆయన అన్నాడు.

జనతా వస్త్రోత్పత్తికి అధిక లక్ష్యాలు నిర్ణయించడంవల్ల మందకొడిగా నడిచున్న పెక్కు మగ్గాలను చురుకుపరచి చేనేత కార్మికులకు విలకడగా ఉపాధి కల్పించడానికి దోహదం చేస్తుందని ఆయన అన్నాడు.

ప్రస్తుతం దేశంలోగల మగ్గాలలో 7 శాతం మాత్రమే జనతా వస్త్రాన్ని చేస్తున్నాయి. జనతావస్త్ర ఉత్పత్తిలక్ష్యాన్ని పెంచడం. దానిని చేనేతకు బదిలీచేయడం వల. 7వ ప్రణాళికాంతానికి 18 శాతం చేనేత మగ్గాలకు ఈ పథకం క్రింద పని లభిస్తుందని ఆయన వివరించాడు.

జనతావస్త్ర ఉత్పత్తి ఏర్పాట్లను, చేనేత కార్మికులకు మరి ఎదార్థాల సరవరాలో అమి సంధానం చేయాలని, రాష్ట్రాలకు ఆదేశాలివ్వబడ్డాయని ఆయన వెల్లడించారు.

మూలు, తదితర ముడిసరుకుల ధరల హెచ్చుతగ్గులను సమన్వయంచేయడుకు జాతీయ చేనేత అభివృద్ధి కార్పొరేషన్ ఒక పథకాన్ని రూపొందిస్తోంది. దీనివల్ల జనతా వస్త్రాన్ని ఉత్పత్తిచేసే చేనేత కార్మికులకు ముడి పదార్థాలు సరవమైన ధరలకు లభిస్తాయని ఆయన చెప్పాడు.

ప్రపంచబ్యాంకి ఐ.ఎమ్.ఎఫ్. సమావేశం

పారిస్, అక్టోబరు 8: ప్రపంచ వ్యాప్తికి అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐ.ఎమ్ ఎఫ్.) యీ రెండూ, ఋణ భారం, మరియు పెరుగుదల సమస్యల గురించి వ్యవహరించేందుకు ఒక వ్యూహం లేదా అవగాహనాత్మకం అయిన ఎత్తుకు రూపొందించేటి తీర్మానం, నేటి ఉదయం ఇక్కడ సదయుక్త సమావేశాన్ని ప్రారంభించాయి ఇవి రెండూ ఐ ఎమ్ ఎఫ్. ప్రపంచబ్యాంకి వెలకొల్పబడి నేటికి 40 ఏళ్ళు అయింది. ప్రపంచం, పెరుగుదల సాధించే సంధి సమయంలో వున్నదనీ యీ రెండు సంస్థలు భావిస్తున్నవి. సదయుక్త సమావేశానికి దక్షిణాఫ్రికా అధ్యక్షుడు శ్రీ జాన్ దోహనాన్ లాంఛనంగా ప్రారంభోత్సవం చేశాడు

కడచిన 8 ఏళ్ళలోనూ వర్తమాన దేశాలు సాధించింది ఎంతో వుంటుంది. మొత్తంమీద పెరుగుదలరేటు పుంజుకున్నాయనీ సమావేశ ప్రారంభం సందర్భంగా తమ ఉపన్యాసంలో ఐ ఎమ్ ఎఫ్. చైర్మన్. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జె డీలరోషియర్ పేర్కొన్నాడు. అయితే చాలా దేశాలలో, జీవన ప్రమాణాలు ఇంకా కొన్ని సంవత్సరాల కిందటి కంటె కూడా తక్కువ స్థాయిలో వున్నమాట ఆయన అంగీకరించాడు.

ప్రపంచ బ్యాంకి, అంతర్జాతీయ ద్రవ్యనిధి, సంస్థ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గురించి చేసిన పదిరోజుపు అంగీకరిస్తూ ప్రారంభ సమావేశంలో అమెరికా సంయుక్త రాష్ట్రాల మంత్రి శ్రీ జేమ్స్‌బేకర్ వర్తమాన దేశాల ఋణ సమస్య గురించి వ్యవహరించుటకు "సీలకడియిన పెరుగుదలకు ఒక కార్యక్రమం" అని తాను పేర్కొంటున్న దాన్ని గురించి సూటిగా తెలియచేశాడు.

వైదొలగాలని క్లాసెన్ నిర్ణయం

పారిస్, అక్టోబరు 8: కామరూన్ వేదికలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షపదవి నుండి వైదొలగగలమని, ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు శ్రీ టామ్ క్లాసెన్ నేడు ప్రకటించాడు.

దానితో రెండవసారి పదవీకాలానికి శ్రీ క్లాసెన్ పేరును అమెరికా సం. రా. ప్రభుత్వం ప్రతిపాదించదు. ఆయన ఒకే 5 ఏళ్ళ పదవీకాలం మేరకు మాత్రమే యీ అధికారంలో వుండాలని నిర్ణయించుకొన్నామనీ, ఆ పదవీకాలం వచ్చే జూలైకి ముగిసిపోతుందనీ పేర్కొన్నాడు.

ప్రపంచ ఋణసమస్య పరిష్కారానికి, ప్రయివేటు బ్యాంకులు 2వేల కోట్లు డాలర్లు 3 ఏళ్ళ మీద అందించగలవని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జేమ్స్‌బేకర్ ప్రకటించిన ప్యాకేజి ప్రతిపాదనలో ఒకటిగా పేర్కొనబడింది.

ఈ ప్యాకేజి ప్రతిపాదనలు ఋణపీడిత దేశంలో కలకడ అయిన పెరుగుదలను పెంపొందించుటకు, పుద్దేశించబడినట్లు అని తిరిగి ఋణాలను చెల్లించి వేయ గల్గటానికి కూడా యీ ప్రతిపాదనలవలన దోహదంకాగలదని, శ్రీ బేకర్ తెలియచేశాడు

ఆయన మూడు ప్రతిపాదనలు చేశాడు మిగతా రెండూ. ఋణగ్రస్త దేశాల పద్ధతులు విధానాలు కొనసాగింపు. బహుళపక్ష సంస్థలు సవరించే పెట్టుబడిలో పెరుగుదలకు అనే అంశాలకు సంబంధించినవి; ఈ విషయం శ్రీ బేకర్. ఐ ఎమ్.ఎఫ్, ప్రపంచ్యాంకి, వాణిజ్య సమావేశంలో ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ చెప్పాడు.

ప్రైవేటు ఆస్పత్రుల కమిటీకి చుక్కెదురు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 8: పట్టణంలోని డాక్టరులు నిర్మాణ వ్యక్తంచేయడంతో గుంటూరువచ్చిన ప్రయివేటు నర్సింగ్‌హోమ్‌ల కమిటీ ప్రయివేటు నర్సింగ్‌హోమ్‌లు సందర్శించకుండానే తెనాలికి బయలుదేరి వెళ్ళిపోయారు,

రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్న ప్రయివేటు నర్సింగ్‌హోమ్‌లు, క్లినిక్‌ల ఎస్టాబ్లిష్‌మెంటు రెగ్యులేషన్ చట్టం పట్ల స్థానిక డాక్టర్లు తీవ్ర విరసన వ్యక్తం చేశారు. మెడికల్ అసోసియేషన్ హాలులో సమావేశమయి, రాష్ట్ర ప్రభుత్వ కమిటీకి తీవ్ర అసంతృప్తిని తెలిపారు.

నిధుల కొరతను ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్లను వేధించి కొన్ని నిధులు సేకరించాలనే ఈచట్టం ఉద్దేశించిందని పలువురు విమర్శించారు.

రాష్ట్రంలో వెలాది మంది డాక్టర్లు పదుద్యోగులుగా మిగిలిపోతే వారికి ఉపాధి చూపలేని ప్రభుత్వం, స్వయం ఉపాధికై ప్రారంభించిన నర్సింగ్ హోమ్‌లపై ఆంక్షలు విధించడానికి తగినట్లు అశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. భారత వైద్యమండలి వద్ద డాక్టర్లు నమోదు అవుతున్నారనీ, వృత్తిరీత్యా కొన్ని ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేస్తున్నామనీ, న్యాయవాదులకు, ఇంజనీర్లకు లేనివిధంగా తిరిగి రాష్ట్ర ప్రభుత్వం వద్ద రిజిస్ట్రేషన్ ఎందుకని ప్రశ్నించారు. నర్సింగ్‌హోమ్‌ల ఏర్పాటుకు ఎటువంటి సౌకర్యాలు కల్పించని ప్రభుత్వానికి, వాటిప్రమాణాలను నిర్దేశించే అధికారంలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎటుచూచినా పెరిగిపోతున్న వాటా వైద్యులు నకిలీవైద్యులను అరికట్టలేని ప్రభుత్వం తమపై ఆంక్ష విధించడంపట్ల అధ్వంతరం తెలిపారు న్యాయస్థానాలు ఉండగా నర్సింగ్‌హోమ్‌లపై 6 వేలల జైలుశిక్షలే సహా 6 వేల రూపాయల వరకు జరిమానా విధించే చెల్లింపు పద్ధతి వైద్యవృత్తిని కిందపరచడానికేనని విమర్శించారు.

సమావేశానికి డా॥ కోటిశాస్త్రి అధ్యక్షత వహించారు పందిమందికి పైగా డాక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రప్రభుత్వ కమిటీలో ప్రభుత్వ సలహాదారుడు డా॥ ఎమ్. వెంకట్రావు. వైద్యశాఖ సహాయ కార్యదర్శి డా॥ సహదేవ భారతీయ వైద్యమండలి అధ్యక్షులు డా॥ బి. వెంకట్రావు, డా॥ జయం చంద్రారెడ్డి, డా॥ మహేంద్రరెడ్డి ఉన్నారు.

భారీ వర్షసూచన

విశాఖపట్నం, అక్టోబరు 8: బంగాళాఖాతంలో పశ్చిమమధ్యప్రాంతంలో, యీ ఉదయం అల్పపీడనప్రాంతం ఏర్పడినట్లు ఇదివరకే తుఫాను హెచ్చరికకేంద్రం వారు తెలియచేశారు.

దీని ప్రభావంవలన వచ్చే 48 గంటలలోనూ, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా ఒక మోస్తరువర్షాలు, అక్కడక్కడ, భారీవర్షాలు కురియవచ్చని, యీ కేంద్రం ప్రకటించింది.

శ్రీహరికోటనుంచి రాకెట్ ప్రయోగం

హైదరాబాద్, అక్టోబరు 8: శ్రీహరికోటలోని "షార్" రేంజిలో ఈ నెల 11 నుండి 18 వరకు రాకెట్లను ప్రయోగిస్తారు

మధ్యాహ్నం 8 గంటలనుండి సాయంకాలం 5 గంటలవరకూ ఈ రాకెట్ల ప్రయోగం కొనసాగుతుంది.

కాంగ్రెస్ శాసనసభ్యుల ఢిల్లీ యాత్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 8: రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితి సరిచేస్తున్న తీరును ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీకి తెలియజేసేందుకు కాంగ్రెస్ శాసనసభ్యుల ప్రతినిధి వర్గం ఢిల్లీ వెళ్లనున్నదని శాసన సభ్యుడు మాజీ మంత్రి శ్రీ తమ్మోలు వెంకట్రావు చెప్పడింది.

మంగళవారం ఇక్కడి పత్రికల వారితో మాట్లాడుతూ ప్రధాని విదేశ పర్యటనకు బయలుదేరేముందే ఈ యాత్ర వుండగలదని ఆయన అన్నాడు.

రాష్ట్రంలో ప్రాంతాల మధ్య అసమానతల నివారణ కృషిలో భాగంగా కొన్ని ముఖ్యమైన నీటిపారుదల పథకాలు శీఘ్రంగా పూర్తి అయ్యేందుకు తగిన నిధులు రాష్ట్రానికి కేటాయించాల్సిన అవసరాన్ని ప్రధాని దృష్టికి తీసుకొని వెళ్ళాలని పార్టీ శాసనసభాపక్ష సమావేశం నిర్ణయించిందని ఆయన వెల్లడించారు.

రాష్ట్రంలో 7 వ ప్రణాళిక అంతానికి వివిధ ప్రాజెక్టులపైన రు. 6400 కోట్లు అప్పులకావలసి ఉంటుందనీ అంచనాలు వేసుకోగా, 84-85 అంతానికి రు. 1600 కోట్లు మాత్రం అప్పు పెట్టారనీ. ఈ ఎనిమిది 260కోట్లు ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు కేటాయించబడిందనీ తత్ఫలితమైన కేటాయింపులో ఎన్నాళ్ళకు ప్రాజెక్టులు పూర్తి అవుతాయనీ, ఈ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకొనివెడుతున్నామని ఆయన అన్నాడు

పోలవరం, ఇప్పంపల్లిపంటి ముఖ్యమైన భారీ ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా పరిగణించి కేంద్రం తీసుకొనవలసివుంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు.

రాష్ట్రంలో ఉత్పత్తికి దోహదపడని ఖర్చులను తగ్గించుకొని ఇరిగేషన్ విద్యుదుత్పత్తి రంగాలపైన ఖర్చు చేయకపోతే భవిష్యత్తు ప్రమాదం కాగలదని ఆయన అన్నాడు.

కృష్ణాడెల్టా తరదు సీటిఎద్దడికి గురవుతున్న రైతుల్లో కార్యక్షమతిస్కారం కోసం పులివిందుల రిజర్వాయరు పథకం చేపట్టాల్సివున్నదని ఆయన అన్నాడు.

శ్రీశైలం కుడికాలువ, పోదంపాడు కాల్వల పొడిగింపు వంశధార రెండవ దశ మున్నగు వాటికి హెచ్చుగా నిధులు కేటాయించాల్సి వుంటుందని ఆయన చెప్పాడు.

ఇటీవలి వర్షాలకు కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతాల్లో పంటలు కొంత తేడకొన్నా, పంట పూర్తిగా దక్కేందుకు తక్షణం చెరువులన్నిటినీ సాగర్ జలాలతో నింపాలని ఆయనకోరాడు.

నూజివీడు, పైలవరం, గన్నవరం కాలువల్లో వాయిదా పడిన కాల్వల త్రవ్వకం పనులు పూర్తి అయ్యేందుకు అవసరమైన రు 10 కోట్లు వెంటనే విడుదలచేసి రెండేళ్లలో అయినా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన సూచించాడు.

ఈ కాల్వలు పూర్తి అయితే 40 వేల హెక్టార్లకు నీరు లభిస్తుందని ఆయన అన్నాడు. మెట్టప్రాంతంలోని చెరువులన్నీ పూడిపోయి ఉన్నాయనీ, వాటిని ఒక క్రమపద్ధతిలో పునరుద్ధరించాల్సి వుంటుందని ఆయన అన్నాడు. గత రెండేళ్లుగా గ్రయినేకిపట్ల అశ్రద్ధ వహిస్తూండటంలో డెల్టా ప్రాంతం ఎంతటి దెబ్బతింటున్నదనీ, ఇటీవలి వర్షాలకు కూడా కొన్నిచోట్ల మంచునకు గురి అయి పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఏర్పడిం

మిగతా 2వ పేజీలో

వరదల్లో 200 మంది మృతి

కాన్‌బెరా (పూర్టోరికో) అక్టోబరు 8: వరదలవల్ల రెండువందల మంది అందులో చాలామంది పెద్ద సంఖ్యలో పశువులు పశువులు వరదల వల్ల ఇక్కడ మరణించినట్లు తెలియవచ్చింది. గత 60 ఏళ్ళలో ఇంత పెద్ద వరద హోరం జరగలేదని పూర్టోరికో గవర్నర్ శ్రీ రాఫేల్ హెర్నాండెజ్ కొలన్ అన్నాడు.

సెమీఫైనల్‌లో తూర్పుమండలం

విజయవాడ, అక్టోబరు 8: తూర్పు మండలం జట్టును అదృష్టం వరించి. దులీప్ ట్రాఫీ సెమీఫైనల్‌కు చేరే అవకాశం లభించింది. ఈ పోటీ అక్టోబరు 11న ఇక్కడ ప్రారంభమవుతుంది.

తూర్పు, మధ్య మండలాల మధ్య జరగవలసిన క్వార్టర్ ఫైనల్ పోటీ వర్షం వల్ల సాగలేదు. అందుచేత టాస్ పద్ధతిని విజేతను నిర్ణయించారు

దక్షిణాఫ్రికా అలరు: మరో ఇద్దరి మృతి

జోహన్స్‌బర్గ్, అక్టోబరు 8: దక్షిణాఫ్రికాలో అల్లర్లు తిరిగి చెలరేగాయి. ఇద్దరు నల్లజాతివారు మరణించారు. హింసాకాండ ప్రజ్వరిల్లకుండా అణచివేయడానికి సంస్కరణలను సత్వరం ప్రవేశపెట్టాలని ప్రముఖ వ్యాపారవేత్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్యాస్‌పోర్టుకు ఆర్థిక హామీ అవసరం ఉండదు

న్యూఢిల్లీ, అక్టోబరు 8: నవంబరు 1 నుండి పాస్‌పోర్టుదారులు వెరిఫికేషన్ పత్రాలు, ఆర్థిక హామీలు సమర్పించవలసిన పని ఉండదు.

వెరిఫికేషన్ పత్రాలు పొందడమే ఒక పెద్దపని అయిపోయిందని వచ్చిన విజ్ఞప్తుల దరిమిలా ఈ విధంగా నిర్ణయించబడింది.

మామూలుగా పాస్‌పోర్టు దరఖాస్త

EDUCATIONAL

ఆర్ ఎం పి, ఫార్మాసిస్ట్/ఎంఆర్ఎస్ హెచ్ (లండన్) / యితర కోర్సులపై గైడెన్స్ కవదు పంపండి. Royal Academy, Ashram, NewDelhi. 110014.

కావలెను

10వక్లాసువరకు ఇంగ్లీషు, లెక్కలు బోధించుటకు సమర్థతగల బి. యిడి లు లేక పోస్టు గ్రాడ్యుయేట్లకు రు. 700 to 800, రిటైర్డ్ బి.యిడి లకు రు. 850 యిస్తాము. విశ్వ భారతి విద్యానికేతన్, గుడివాడ-521301.

కావలెను

లెక్కలు బి.యిడి, సెకండరీగ్రేడు, P.E.T. మరియు M.sc.టీచర్స్ కావలెను. దరఖాస్తులు వారంరోజులోపు అందవలెను వివరములకు బాక్స్ నెం. 57 C/o ఆంధ్ర పత్రిక, విజయవాడ-3 కి వ్రాయండి.

ప్రకటన

నాకు యిబ్బందిగా వున్నా ప్రస్తుతము తెనాలి కాటాకా తూములూరు గ్రామకాపురస్థులు (1) దాంతిరెడ్డి శీతారామమ్మ (2) వెంకట శివారెడ్డి, (3) దండ్రశేఖరరెడ్డి (4) రామి రెడ్డి (5) పూర్ణచంద్రారెడ్డి (6) శ్రీనివాస రెడ్డి (7) రాజ్యలక్ష్మిగార్లు తంపున యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా 1వ క్లయింటు భర్త, మిగతా వారి తండ్రి అయిన దాంతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి యావత్తు దురలవాట్లకు లోనై తాయింటు కుటుంబమునకున్న గోరంట్ల గ్రామములోని D. No. 75/1 B లో గల AC. 0.09½ సెంట్ల స్థలమును అన్యాక్రాంతము చేయ తలంపుతో నున్నట్లు తెలియుచున్నది. పదర్హస్తి అయింటుకుటుంబ అస్తిత్వ ఉన్నది. నా క్లయింట్లు యావన్మందికి అందులో హక్కుకలదు. కనుక సదరు స్థలిని ఎవరు కొన్నను అది చెల్లకపోవు టయే గాక నా క్లయింట్లను బద్దవడ జాలదని ఇందుమూలముగా తెలియజేయుడమైనది.

గజేశుని రత్నకిషోర్, అడ్వకేట్.
1/4, బ్రాడీపేట, గుంటూరు-2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము,
వం. రాజ్, గుంటూరు. ది. 27-9-85

టెండరు నోటీసు

నెం. 15/హెచ్, డి/85-86

గుంటూరు వం. రాజ్ సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయమునందు ది. 15-10-85న జరుగు టెండర్లనకు తాడేపల్లి రోడ్లు పనులు చేపట్టు నిమిత్తం వం. రాజ్ డిపార్టుమెంటులో కాంట్రాక్టర్లుగా నమోదు కాబడిన వారి నుండి మరియు తదితర డిపార్టుమెంటులలో మొదటితరగతి నుండి తృతీయ తరగతివరకు కాంట్రాక్టర్లుగా నమోదుకాబడిన వారినుండి టెండర్లు కోరబడుచున్నవి. షెడ్యూలుకొరకు దరఖాస్తులు ది. 11-10-85 వరకు వం. రాజ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, గుంటూరు వారి కార్యాలయమునందు స్వీకరించబడును. ది. 14-10-85 నందు షెడ్యూల్సు వారి చేతుబడును. పనులయొక్క వివరములు ఈ కార్యాలయపు వేళలలో అడిగి తెలుసుకొనవలయును. టెండరు షెడ్యూల్సు పోస్టు ద్వారా పంపబడవు.

(సం)ఆర్.వి.ప్రసాదరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (వం, రా)
గుంటూరు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక కలువబాల, బాలరంజని, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను

ఊరు		జిల్లా
కనిగిరి	—	ప్రకాశం
మద్దిపాడు	—	"
మేదరమెట్ల	—	"
నాగులుప్పలపాడు	—	"
దాసరి	—	గుంటూరు
చీరకలూరిపేట	—	"

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రపత్రిక.

ఆల్ ఇండియా రేడియో,
విజయవాడ.

ఈ దిన పత్రిక 14-8-85 లేదిన ప్రకటించిన davp. (90 (136)85 ద్వారా అర్టిస్టు / ఇన్స్ట్రుమెంటలిస్ట్ (స్టాఫ్) వుద్యోగాలకు దరఖాస్తులు కోరబడినవి. సదరు గడువు లేదిన 11-10-85 లేదీ వరకు స్టేషన్ డైరెక్టర్, ఆల్ ఇండియారేడియో, విజయవాడ వారిచే పొడిగించబడినది "అంధులు/వికలాంగులైన అర్టిస్టులు సంప్రదాయ లేదా లలిత సంగీతంలో "బి" గ్రేడు లభించి యున్నవారిని కూడా పరిశీలించబడుదురు" అని యివ్వబడిన ప్రత్యేక పదలింపు కూడా ఉపసంహరించబడినది. ఇతర వివరములలో మార్పు లేదు.

davp. 590 (217) 85

డిపార్టుమెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్
డైరెక్టర్ వారి కార్యాలయం, మెయింటనెన్స్,
సదర్న్ టెలికమ్-సర్కిల్-రీజియన్, మద్రాస్-600001

D. 300 ఫార్గో పెట్రోల్ వాన్ అమ్మకము

డి-300 ఫార్గో పెట్రోల్ వాన్, 1973 మోడల్ లేదీ 30-9-1981 నాటికి 173000 కి. మీ. ప్రయాణముచేసిన వాన్ అమ్మకమునకు లభించును. డి-300 ఫార్గో పెట్రోల్ వాన్‌కు సీలు కొనేవన్నును ది డైరెక్టర్ మెయింటనెన్స్ సదర్న్ టెలికమ్ సర్కిల్ రీజియన్ 5వ అంతస్తు. బాపూజీ సర్వీస్, 39 రాజాజీసాలై, మద్రాసు-600001 వారికి 31-10-1985 న లేదీలోగా అందునట్లు పంపవలెను. పాట అంగీకరించువిషయంలో టెండరింగ్ అథారిటీదే తుది నిర్ణయము. ఇతరవివరములకు, బండిని తనిఖీకోసం ఈక్రింది అధికారివిసంప్రతించవచ్చును

డివిజనల్ ఇంజనీర్, కొయాక్సియల్ మెయింటనెన్స్,
చంద్రమోళిపురం, విజయవాడ-520010.

డైరెక్టర్, మెయింటనెన్స్,
సదర్న్ టెలికమ్ సర్కిల్ రీజియన్, మద్రాస్-600001
davp. 711 (436) 85.

లారీ ప్రమాదంలో బాలిక మృతి

దొన్నిపాడు. అక్టోబరు 8: దొంగి విమానాశ్రయం దగ్గర 1వ లేదీ ఉదయం సుమారు గం. 8ం ప్రాంతంలో జరిగిన లారీ ప్రమాదంలో సరస్వతి అనే 8 సంవత్సరాల బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. లారీ డ్రైవరును పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప చేస్తున్నట్లుగా డొబ్బిలి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ సి. హెచ్. దాలకృష్ణ తెలిపారు. (క)

శాసనసభ్యుల ఢిల్లీయాత్ర

(1వ పేజి తరువాయి)

దని శ్రీ చమ్మోలు వివరించారు.

ఇరిగేషన్, డ్రయినేజి పథకాలను విడి విడిగా గాక సమన్వయ దృష్టితో చూడాల్సి వున్నదని ఆయన అన్నారు.

రేట్లు గిట్టుబాటు గాక కంట్రాక్టర్లు ముందుకురాక పనులు పూర్తికావడం లేదని వెంటనే షెడ్యూల్ రేట్లను సవరించాలని ఆయన కోరారు.

థర్మల్ కేంద్రం జలాల పథకంపై రైతుల సమావేశం

థర్మల్ కేంద్రం వినియోగ జలాలను పొగుకు మళ్ళించే పథకానికి దాదాపు 2 కోట్లు అవసరం అవుతుందని. మూడేళ్ళుగా ఈ పథకం ఇంకా అసంపూర్తిగా వున్నదని. 16 గ్రామాల్లోని 16 వేల ఎకరాలకు దీనివలన ప్రయోజనం కలుగుతుందని. రైతులు తమ వాటాగా కొంత మొత్తాన్ని భరించడానికి గల అవకాశాలనుగూర్చి చర్చించేందుకు ఈవారం 6 వేదికొండూరులో రైతులసమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని శ్రీ చమ్మోలు వెల్లడించారు.

సామాజిక అడవుల పెంపకం పథకానికు కోట్లు ఇచ్చు పెరుగుతున్నారని. దాని కంటే అటవీ భూములను పేదలకు చెట్టు పట్టాల క్రింద కేటాయిస్తే హెచ్చుగా ప్రయోజనంపొందుతుందని ఆయన చెప్పారు.

మైలవరం తాలూకాను పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించాలని. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూజివీడు, జగ్గయ్యపేట, గన్నవరం తాలూకాలను ప్రకటించి వున్నదని ఆయన అన్నారు. మైలవరం ప్రాంతంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ 400 ఎకరాల భూమిని సేకరించి. అభివృద్ధిపరచవున్నదని దానిలో 30 శాతం ప్రాంతం స్థానికులకే కేటాయించాలని ఆయన కోరారు. పాల్ప్రాజెక్టు వద్ద రైల్వే మార్గంపై ఓవర్ బ్రిడ్జి అవసరమని ఈ విషయమై రైల్వేశాఖను కోరతామని ఆయన చెప్పారు.

మాజీ మంత్రి శ్రీ పాలడుగుపై జరిగిన దాడిని శ్రీ చమ్మోలు ఖండిస్తూ. ఈ సంఘటనపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రవేశపన్ను: కేంద్ర అనుమతికి నిరీక్షణ

చీమకుర్తి, అక్టోబరు 8: జువ్వి, పొగాకు, చక్కెరపై ఎంట్రీ టాక్సును విధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు భారత ప్రభుత్వం నుండి ఇంకా అనుమతి లభించలేదని రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖ మంత్రి శ్రీ పి. అశోక్‌గజపతిరాజు ఈ 3న ఇక్కడి చీమకుర్తి వాణిజ్య మండలి ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

మండలి సమర్పించిన విజ్ఞప్తి పత్రానికి మంత్రి సమాధానమిస్తూ 1981 లోనే రాష్ట్రప్రభుత్వం ఈ కొత్త పన్ను ప్రతిపాదన చేసింది. దీనికి కేంద్రం నుండి అనుమతి ఎదురు చూస్తోందని అనుమతి రాగానే దీని అమలును గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయనచెప్పారు.

ఆర్థిక వ్యవహారాల్లో అసంతృప్తి కలిగించిన కారణం కల్పించబడిందని సక్రమంగా పన్ను చెల్లించేవారికి దానివల్ల ఇబ్బంది ఏమీ ఉండదని ఆయన వివరించారు.

అక్షరూపాయలకు పైగా పన్నుబకాయిలు ఉన్నవారికి. నిరంతరం పన్నులు ఎగవేసేవారికి వాణిజ్య పన్నుల శాఖకమిషనర్‌ను సంప్రదించి కనీసపైలు శిక్ష విధించడం జరుగుతుందని. వాణిజ్య పన్నులశాఖ అధికార్లపై దాడులరిగే సందర్భాలలో కనీస పైలుశిక్ష విధింపబడుతుందని, ఆర్థిక నేరాలుచేసే వాణిజ్యపన్నుల శాఖ అధికార్లకుకూడా పైలుశిక్ష విధింపబడుతుందని మంత్రి తెలిపారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో సమర్పించబడిన విజ్ఞప్తి పత్రానికి మంత్రి సమాధానమిస్తూ ప్రభుత్వం వర్తకపన్నుల విధానంనుండే ఒకేస్థానంలో పన్నువిధించే పద్ధతివైపు సాగుతున్నదని అన్నారు.

అంతకు ముందు వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ హరిపెట్ట సత్యనారాయణమూర్తి సమర్పించిన వివేదికపత్రంలో రాష్ట్రంలో జవుళికి ప్రవేశ పన్ను విధించరాదని కోరారు.

శ్రీయుతులు పి. వి. నరసింహారావు, పై. నారాయణస్వామి ప్రసంగించారు. మండలి కార్యదర్శి శ్రీ మెంటే సుబ్బారావు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు కొటికలపూడి గోవిందరావు, కోటగిరి విద్యాధరరావు, దండు శివరామరాజు, కలిదిండి రామచంద్రరాజు ప్రభృతులు హాజరయినారు. కార్యదర్శి శ్రీ కె. సూర్యనారాయణరాజు వందన సమర్పణ చేశారు. (క)

ఇక్కడి ప్రైస్‌కట్ ప్రారంభోత్సవం సందర్భముగా పట్ కలెక్టర్ శ్రీ వినాయకుమార్. అధ్యక్షులు శ్రీ ఆర్. పద్మనాభరావు. తదితర సభ్యులు.

పొన్నలూరు చెరువుకు పాలేరు నీరు మళ్ళించాలి

కనిగిరి, అక్టోబరు 8: కందుకూరు రెవిన్యూ డివిజన్‌లో గల "పొన్నలూరు" చెరువుకు పాలేరు నదీజలాలను మళ్ళించాలని పొన్నలూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పాలడుగు అంజయ్య డిమాండ్ చేస్తున్నారు. 1962లో కొలనూరు అగ్రహారం సమీపం నుండి పాలేరు నదీజలాలను, పొన్నలూరు చెరువుకు "పట్టెదారుల" ద్వారా మళ్ళించాలని పథకం రూపొందించారు. అందుకుగాను రు. 11 లక్షల అంచనా. నాటి రోజులలో కొంతమంది రాజకీయ నాయకుల మధ్య ఏర్పడిన మనస్పర్థల వలన ఆ నిర్మాణ పథకం, పురిటిలోనే వంధిగొట్టింది.

ప్రస్తుతం ఈ చెరువు క్రింద 1500 ఎకరాలకు నీరు అందుతోంది - పాలేరు నదీజలాలు మళ్ళించిన రాష్ట్రకాలువ. పేంపాడు. పుప్పలదిన్నె మొదలగు 8 గ్రామాలలో గల 3 వేల ఎకరాలు పైగా సాగు బడిలోకి వస్తుందని. కావున ప్రభుత్వం వెంటనే పథకం పునఃప్రారంభించాలని శ్రీ అంజయ్య డిమాండ్ చేస్తున్నారు. (వి)

ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీ నరసింహమూర్తి

తణుకు, అక్టోబరు 8: పెరవలి మండల యితీ సమితి గ్రామసీమ దివటం ప్రాథమికోన్నత పాఠశాలలో సహాయ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న శ్రీ జి.వి.యల్ నరసింహమూర్తికి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డులభించింది.

1976లో ఉత్తమ ఉపాధ్యాయునిగా యెన్నికచేసి అవార్డుయిచ్చారు.

వయోజన విద్యారంగంలో శ్రీ నరసింహమూర్తి కృషికి ఫలితంగా కలెక్టరు నేతృత్వంలో విద్యాశాఖ డైరెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ బంగారుపతకం, ప్రశంసా పత్రాన్ని బహూకరించారు. (క)

కనిగిరిలో బుణాల మాఫీకై విజ్ఞప్తి

కనిగిరి, అక్టోబరు 8: స్థానిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు గతంలో షెడ్యూలు కులాలు, తెగల వారికి సామూహిక వ్యవసాయ దావులకు రుణాలు మంజూరు చేసారు. కాని ఈ సంవత్సరం ఏర్పడిన కరువు-కాటకాల వలన ప్రజానీకం అనేక ఇబ్బందులకు లోనవుతున్నారు. కావున వారికి ఇచ్చిన రుణాలు మాఫీ చేయ వలసిందిగా కనిగిరి ప్రాంత హరిజన సంక్షేమ సంఘ అధ్యక్షు. కార్యదర్శులు శ్రీ నూకతోటి ప్రభాకరరావు, శ్రీ పాపాబత్తిన నారయ్యలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన సామూహిక వ్యవసాయ దావుల పద్ధతిని అభినందిస్తూ, ఆ పద్ధతి అధిక సంఖ్యలో చేపట్టాలని కోరుతున్నారు. (వి)

మద్దిపాడులో గుడిసె కూలి వ్యక్తి మృతి

ఒంగోలు, అక్టోబరు 8: ప్రకాశం జిల్లా మద్దిపాడు గ్రామానికి చెందిన దేవరకొండ రామయ్య మొన్నటి వానకు బాగా దాని వున్న గుడిసె కూలటంతో, మరణించాడు.

ఒంగోలు ఆర్.డి.ఓ. శ్రీ టి. ప్రత్యగాత్మ ప్రమాద స్థితిలోన్ని పరిశీలించి మృతుని కుటుంబానికి వేయి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వటానికి చర్యలు తీసుకొంటామని. మృతుని భార్య అయిన అప్పమ్మకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయటానికి కూడా చర్యలు తీసుకొంటామని. ఆయన తెలియచేశారు. (క)

పాలస్తీనా గెరిల్లాల ఖైదులో ఇటలీనౌక

కైరో, అక్టోబరు 8: పాలస్తీనా గెరిలాలు మధ్యధరా సముద్రంలో ఒక ఇటలీనౌకను దారిచుట్టింది, 400 మందిని బందీలుగా పట్టుకున్నారు. ఇజ్రాయెల్ నిర్బంధంలోవున్న పాలస్తీనియన్లను విడుదల చేయకపోతే బందీలను ఒకరి తరువాత ఒకరిని హతమారుస్తామని గెరిల్లాలు బెదిరిస్తున్నారు.

పాలస్తీనా గెరిల్లాలు ప్రయాణికులలో కలిసిపోయి వున్న అలెగ్జాండ్రియాలోని ఎబిల్లాలో రేవుపద్ద నౌక ఎక్కారు.

ఈజిప్టు ప్రాంత జలాలను దాటిన తరువాత గెరిల్లాలు నౌకను స్వాధీనం చేసుకున్నారు.

ఇజ్రాయెల్ నిర్బంధంలో వున్న 50 మంది గెరిల్లాలను విడుదల చేయాలన్న తమ కోర్కెను అంగీకరించకపోతే నౌకను పేల్చివేస్తామని పాలస్తీనా గెరిల్లాలు బెదిరిస్తున్నట్లు ఈజిప్టు అధికారులు చెప్పారు. ఈ ఉదయం నౌకలో రేడియో సంబంధాలు తెగిపోయాయి. గెరిలాలు తమ రేడియోను కట్టివేసి వుండవచ్చునని అధికారి ఒకరు చెప్పారు

రోమ్‌లో ఇటలీ ప్రభుత్వ నాయకులు అత్యవసర సమావేశం జరిపారు. రక్షణ శాఖ నైపిక దళాలను అప్రమత్తం చేసింది. ఇటలీ పౌరుల ప్రాణాలను, ఆస్తులను కాపాడటానికి సన్నద్ధంగా వుండాలని నైపిక దళాలను హెచ్చరించింది.

అయితే యుద్ధనౌకలు గాని, విమానాలు గాని బయలుదేరిన వివరం తనకు తెలియదని రక్షణ శాఖ అధికారి ఒకరు చెప్పారు.

ఏడుగురు గెరిల్లాలు నౌకను స్వాధీనం చేసుకున్నారని, బందీలను దంపుతామని బెదిరిస్తున్నారని ఈజిప్టు భద్రతా అధికారి ఒకరు తెలియజేశారని రోమ్ రేడియో ప్రకటించింది.

ఈ నౌక నాలుగురోజుల క్రితం జెనోవా నుండి బయలుదేరింది. ఇందులో ఆస్ట్రియా, ఇటలీ, జర్మనీ, అమెరికా, బ్రిటన్, స్పెయిన్, ఫ్రెంచిదేశాల ప్రయాణీకులున్నారు. చాలామంది అలెగ్జాండ్రియా ప్రదేశాలను చూడటానికి కైరోలో షాపింగ్ కోసం దిగిపోయారు. అయితే దాదాపు 100 మంది (ఎక్కువ మంది వృద్ధుల) నౌకలో వుండిపోయారు నౌక సిబ్బంది 340 మంది వున్నారు.

నౌక అలెగ్జాండ్రియా నుండి బయలు దేరింది. నౌకలో నుండి దిగిన ప్రయాణీకులు తదుపరి మళ్లీ ఈ నౌకను చేరుకోవలసి వుంది. నౌక అంతర్జాతీయజలాల్లో ప్రవేశించగానే గెరిల్లాలు నౌకను వశపరచుకున్నారు.

పాలస్తీనా విమోచన సంస్థ క్రింద పాలస్తీనా విమోచన ప్రంటు పేరిట ఒక కమాండో ఉద్యమం వుందని దౌత్య వేత్తలు పేర్కొంటున్నారు.

అయితే ట్యునీస్‌లోని పి.ఎల్.ఓ. కార్యాలయం ఈ సంఘటనలో తనకేమీ సంబంధమలేదని ప్రకటించింది.

బందీలలో కనీసం ఇద్దరు అమెరికన్లు వున్నట్లు తెలుస్తోంది.

తమ కొర్కెలను ఈజిప్టు పెరిగిన ప్రచారం చేయకపోతే మిట్ట మొదట అమెరికా వ్యక్తిని చంపుతామని గెరిల్లాలు బెదిరించారని ఇజ్రాయెల్ రేడియో ప్రకటించింది.

ఈ సంఘటనలో సంబంధంగల దేశాలను అమెరికా సంప్రదిస్తున్నది.

గయిడ్ ఓడరేవుకు 40 నాటికల్ మైళ్ళ దూరంలో ఇటలీ నౌక వుందని ఇజ్రాయెల్ రేడియో తెలియజేసింది.

సామర్లకోటలో 69 లక్షలతో నీళ్ళట్యాంక్

పెద్దాపురం అక్టోబరు 8: గాంధీజయంతి సందర్భంగా, సామర్లకోటలో పురపాలక సంఘం అధ్యర్యాన మంచినీటి సప్లయి చేయడానికి రు. 69 లక్షలతో నిర్మించనున్న వాటర్ హెడ్‌ట్యాంకుకి సహకార శాఖామంత్రి శ్రీయనమల రామకృష్ణుడు శంకుస్థాపన చేయగా లక్ష ఇరవై వేల రూపాయల ఇచ్చుతో మున్సిపల్ ఆఫీసు ఆవరణలో నిర్మించిన "శ్రీ చందలాడ పద్మరాజు మున్సిపల్ ఆడిటోరియాన్ని" ఎక్సైజ్ శాఖామంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం ప్రారంభించారు.

ఈ ఆడిటోరియం నిర్మాణానికి శ్రీ చందలాడవారు రు. 50 వేలు విరాళంగా సమర్పించారు. చిన్న పట్టణాలలో ఇటువంటి థియేటర్లు ఎక్కడా లేవని, కళాకారుల కెంతో ఉపయోగ పడుతుందని శ్రీ చందలాడవారిని పలువురు శ్లాఘించారు.

వాటర్ హెడ్‌ట్యాంకు శంకుస్థాపన సందర్భంగా జరిగిన సభలో మంత్రి శ్రీ రామకృష్ణుడు ప్రసంగిస్తూ, పథకానికి రు. 57 లక్షలు మంజూరు అయిందని. 19 లక్షలు ప్రభుత్వ గ్రాంటుకాగా. ఎల్.ఐ.సి లోనే కొంత వుందని చెప్పారు. రాష్ట్రంలో 15 వందల మురికివాడలున్నాయని, ముఖ్యంగా బడుగువర్గాలు నివసించే ఆ ప్రాంతాలను బాగుచేయించుటకు ప్రభుత్వం బాధ్యతను బట్టు చేస్తుందని తెలియజేశారు

ప్రభుత్వం మున్సిపాలిటీలను రద్దు చేస్తుందని కొందరు ప్రచారం చేస్తున్నారని, అది పూర్తిగా అబద్ధమని, అయితే. ఆ స్థానిక సంస్థలలో అవకతవకలుంటే సరిచేయడం మాత్రం జరుగుతుందని చెప్పారు.

మున్సిపల్ ఆడిటోరియంని ప్రారంభించిన సందర్భంగా జరిగినసభలో మంత్రి శ్రీ పద్మనాభం ప్రసంగిస్తూ. ఈ ప్రాంతంలో వున్న కళాకారులకు ఈ థియేటరు ఎంతో ఉపయోగ పడుతుందని, వారి కళ ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేస్తూ, సమాజానికి తోడ్పడాలని కళాకారులకు విజ్ఞప్తి చేశారు. ఆడిటోరియం నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన శ్రీ చందలాడవారి కుటుంబాన్ని శ్లాఘించి ఈ ఆడిటోరియంని నేను ప్రారంభించడం నా అదృష్టమని, చెప్పారు.

ఈ రెండు సభలకు స్థానిక శాసన సభ్యులు శ్రీ బలుసు రామారావు అధ్యక్షత వహించగా. మున్సిపల్ చైర్మన్ శ్రీ పి. వెంకటరాజు మంత్రులకు స్వాగతంపలికి. వివేదిక సమర్పించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ తోట గోపాలకృష్ణ. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బొడ్డు భాస్కర రామారావు, శాసనసభ్యులు శ్రీయుతులు ఎన్నా నాగేశ్వరరావు, వడ్డి వీరభద్రరావు, నాయకర్, పలువురు పురప్రముఖులు హాజరయ్యారు. ఆడిటోరియానికి విరాళమిచ్చిన దాతలైన శ్రీ చందలాడ వారిని పలువురు వూరేగింపులతో సన్మానించారు. వివరలో మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ ఆనంద ఎర్రనాథం వందన సమర్పణ చేశారు. (క)

కంప్యూటర్లవల్ల ఉత్పత్తికి దోహదం

కాకినాడ, అక్టోబరు 8: కంప్యూటర్స్ సహాయంతో ఉత్పత్తి వృద్ధి చెందుతుందని మానవ శక్తికి అతిండదానికి కాదని పైదేశాలతో పోల్చి చూస్తే భారత దేశంలో దరవరల పెరుగుదలకి ఇంకా పాత పద్ధతులని కొనసాగించడమే కారణమని నిన్న తూర్పు గోదావరి జిల్లా గొల్లపోలు గ్రామంలో నేత్ పేరాజీ లుండాజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాబోధనకి కంప్యూటర్స్ కోర్సు ప్రారంభోత్సవం చేస్తూ భారత ఎలక్ట్రానిక్ కమిషన్ చెయిర్మన్ డాక్టర్ ఎం. ఎస్. సంజీవరావు వెల్లడించారు.

దేశాభివృద్ధికి విద్యావిస్తృతి జనాభా పరిమితి అవసరమని భారతదేశంలో విద్యాశాతం 36 వుండగా, రాష్ట్రంలో ఇది 30 శాతం వున్నదని. కేరళలో 70 శాతం విద్యనొందినవారు వున్నారని అయితే అప్రాంతంలోవారు తమ బాధ్యతలను గుర్తించి వారిజీవనస్థాయి పెరుగుదలకి కుటుంబనియంత్రణకేమే పథకాలు అమలు చేసుకుంటున్నారని డాక్టర్‌రావు వెల్లడించారు.

దేశంలో అదులవల 65 వేల గ్రామాలు వుండగా 5 లక్షలపైగా పాఠశాలలు వున్నాయని, వాటిలోచాలావరకు ఏకోపాధ్యాయ పాఠశాలలని, కనీస సౌకర్యాలు లేవని పరిస్థితిని గమనించి మాజీ భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఎలక్ట్రానిక్ పద్ధతిన విద్యాబోధనకు నిర్ణయం తీసుకున్నారని అందువల్లనే ఇన్‌సాట్ 1.బి శాటిలైట్ ద్వారా 136 టెలివిజన్ కేంద్రాలు దేశవ్యాప్తంగా ఒకేసారి ప్రారంభించి 28 శాతం మాత్రంవున్న టెలివిజన్ కార్యక్రమాలను 70 శాతం మందికి అవకాశం కల్పించడం జరిగిందని డాక్టర్ రావు అన్నారు.

ఇక్కడ ప్రారంభించిన ఈ పాఠశాల కంప్యూటర్ కోర్సు దేశంలోని 250 ప్రాంతాల్లో ఒకటని అందు పదిమాత్రం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేయగా 2 తూర్పు గోదావరిజిల్లాలోమొదటికాకినాడ వి.ఆర్. హైస్కూలులోను, రెండవది ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు.

ఈ ఏడాది మరో 600 కేంద్రాలు మంజూరు అయ్యాయని భారత్‌లో జనాభా పెరుగుదల విద్యాహీనతవల్ల తన్న మతాలవల్ల కాదని విద్యావిస్తృతి కలిగిన కేరళ ఋజువు చేసిందన్నారు.

భారతీయులు ఇతర దేశాలకి వెళ్ళకుండా ఎదవుల్లో వెళ్ళాలి తప్ప. ముఖ్యంగా మహిళలు అయోలుగా వెళ్ళే పద్ధతిలోని విముక్తి పొందాలన్నారు.

రాష్ట్ర సహకారశాఖామంత్రి శ్రీ వె. రామకృష్ణుడు కంప్యూటర్‌కు స్విచ్ ఆన్ చేస్తూ జిల్లా పరిషత్ ఈ కంప్యూటరు కోర్సుకి 50 వేల రూపాయలు ఇచ్చు చేసిందన్నారు.

కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ సభ్యులు శ్రీ ముత్తా గోపాలకృష్ణ, శంఖవరం సమితి అధ్యక్షుడు శ్రీ పర్వతం సుబ్బారావు జిల్లా విద్యాధికారి శ్రీ కృష్ణరావు గొల్లపోలు సర్పంచ్ శ్రీ పామర్తి సూర్యారావు తుమ్మల గోపాలకృష్ణ. సువర్ణ వెంకట రత్నం కూడా ప్రసంగించారు.

పిఠాపురం సమితి అధ్యక్షుడు సంగిశెట్టి వీరభద్రరావు సభను ప్రారంభించారు.

శాసనసభ్యుడు శ్రీ వెన్నా నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ గంధేటి రామచంద్రమూర్తి వందన సమర్పణ చేశారు. (క)

పల్లెల్లో క్షయ నిరోధ కృషి

కాకినాడ, అక్టోబరు 8: పులేరియాకు వలెనే క్షయ వ్యాధికూడా నిర్మూలించేందుకు ఎక్కువ గ్రామాల్లో దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి డా॥ ఎం. ఎస్.ఎస్. కోటేశ్వరరావు శ్రీ రంగరాయ వైద్యకళాశాలలో జరిగిన 13వ ఆంధ్రప్రదేశ్ క్షయ, ఛాతీవ్యాధుల కార్యకర్తల సమ్మేళనంలో ప్రసంగిస్తూ అన్నారు.

రాష్ట్రంలో 9 లక్షల మంది క్షయ వ్యాధిలో బాధపడుతున్నారని, దానివిరుగడికి పనేందుకు. ఇందులకు సోకకుండా ఉండేందుకు సమర్థమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

వైద్యులతో పాటు. ప్రజలు స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ విషయంలో కృషి చేయాలని ఆయన కోరారు.

ఈ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం రు 2 కోట్ల 60 లక్షలు ఇచ్చు చెస్తున్నదని. కేంద్రం ఏటా రు. 80 లక్షలు మంజూరు చేస్తున్నదని ఆయన చెప్పారు.

ఈ వ్యాధిగ్రస్థులు దీర్ఘకాలం అస్పత్రిలో ఉండవలసి ఉంటుంది కనుక అస్పత్రి చికిత్స కన్నా, గృహాలలో చికిత్సా పద్ధతికి ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలని, క్షయవ్యాధి అదుపు కార్యక్రమాన్ని గ్రామాలలో ఎక్కువగా అమలు చేయాలని, ప్రతి శిశువుకు బి. సి. జి. టీకాలు వేయించాలని ఆయన అన్నారు. సభ చేసే సిఫార్సులను పరిశీలిస్తామని ఆయన అన్నారు.

ఎయ్డ్స్ మంత్రి శ్రీముద్రగడ పద్మనాభం 36వ టి. బి. విల్సు అమ్మకాలకి ప్రారంభోత్సవం చేశారు. తమ శాఖల ద్వారా విల్సు అమ్మకానికి కృషి చేస్తామని మంత్రులు అన్నారు. విశేష కృషి చేసిన డాక్టర్లకు సహకారశాఖమంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు బహుమతులందజేశారు. దేశజనాభాలో 80 శాతం ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారని; ఆ నిస్పత్తిలో వారి సంక్షేమానికి వ్యయం జరగడంలేదని ఆయన అన్నారు

జిలా టి. బి. ఆసోసియేషన్ అధ్యక్షులు జిల్లా కలెక్టరు అయిన శ్రీ డి.వి.ఎస్.ఎస్. మూర్తి స్వాగతం పలికారు. సంస్థ గౌరవ కార్యదర్శి డా. డి. వి. రామారావు సందేశాలు చదివారు. ప్రధాన గౌరవ కార్యదర్శి డా. పి. శ్రీనివాసరావు వివేదిక సమర్పించారు, డా. బి. రంగారావు క్షయ నిరోధక కార్యక్రమాన్ని సమీక్షించారు వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. వి. గిరి అధ్యక్షత వహించారు. వైద్య విద్యా కార్యదర్శి డా. పి. ఆర్. రెడ్డి సావెనీరు విడుదలచేశారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టరు డా. డి. సుందరరావు వైజ్ఞానిక సభను ప్రారంభించారు అధ్యక్షులు డా జి. నరసింహారావు ప్రసంగించారు, సంఘటనా కార్యదర్శి డా. జి. తిప్పన్న వందన సమర్పణ చేశారు.

నెల్లూరుజిల్లా కరువుపనులకు 10 కోట్లు

నెల్లూరు అక్టోబరు 8: జిల్లాలో కరువు సహాయ కరువు క్రింద రు 10.34 కోట్లను వివిధ పనులకు కేటాయిస్తూ జిల్లా ప్రణాళికా సంఘం రెవెన్యూ మంత్రి వల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానించ

విజయనగరంగ్రామీణబ్యాంకుచేరు9కోట్లు

విజయనగరం, అక్టోబరు 8: విజయనగరం జిల్లాలో బిజినెస్ పాయింట్ ఏర్పాటులో వరుసగా 84, 85 సంవత్సరాలలో శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకు ఉత్తమంగా ఎన్నికైనట్లు బ్యాంకు జిల్లా మేనేజరు శ్రీ ఎస్. వి. రమణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రాధాన్యతరంగాల క్రింద ఈ బ్యాంకు ఇప్పటివరకు 69,886 కుటుంబాలకు రు. 9.06 కోట్లు అప్పునిచ్చింది అయిన వివరించారు. జిల్లా పరిషత్ ప్రణాళికలోను, వార్షిక కార్యాచరణ ప్రణాళికలోను ఈ బ్యాంకుకు 28 శాతం వాటావుందని అయన తెలిపారు. కార్యాచరణ ప్రణాళిక లక్ష్యం రు 5.09 కోట్లు కాగా ఈ బ్యాంకు రు. 3.32 కోట్లు అప్పునిచ్చిందని అయన పేర్కొన్నారు.

16న కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ల ఎన్నిక

విజయనగరం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు 12 మంది డైరెక్టర్ల బోర్డు ఎన్నిక ఈ 16న జరుగనుంది. గడువాంనాడు 10 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. 12611 మంది టిల్లింగ్‌లో పార్టీనవలసి వున్నది.

గంట్యాడలో 100 మందికి ఫించన్లు మంజూరు

1985-86 సంవత్సరానికి గంట్యాడ మండలంలో చామిలెని వ్యవసాయ కార్మికుల పింఛన్ పథకం క్రింద 100 మందికి పింఛను మంజూరు చేసినట్లు గంట్యాడ మండల రెవిన్యూ అధికారి శ్రీ కె వెంకటరావు తెలియజేశారు. వ్యవసాయ కార్మికులకు సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు ద్వారా రు 12.1 లక్షల రుణాలు మంజూరు చేసినట్లు అయన వివరించారు.

ఎన్.జి.ఓ.ల ప్రదర్శన

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు అవశ్యకృతంగా వున్న తమ కోర్కెలను ఎరిపర్చాలని కోరుతూ శుక్రవారంనాడు ఇక్కడి ప్రభుత్వ ఉద్యోగుల లంచ్ విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రదర్శన జరిపారని జిల్లా ఎన్.జి.ఓ.ల సంఘం కార్యదర్శి శ్రీ కె. శేషావతారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సాయంత్రం జరిగిన సభలో అనేకమంది కార్మిక నాయకులు పాల్గొన్నట్లు అయన తెలిపారు.

విస్తృత పారిశ్రామిక ప్రచారం

గుడివాడలోనాడు ఇక్కడి జిల్లా పరిశ్రమల కేంద్రంలో పారిశ్రామిక ప్రచారం నిర్వహించబడింది. 75 లక్షల రూపాయల పెట్టుబడితో చిన్నతరహా పరిశ్రమలు చేస్తేందుకు 20 మంది దరఖాస్తుదారులు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎ. నారాయణ మూర్తి ప్రచారానికి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు శ్రీ కె. చంద్రశేఖరన్ ప్రసంగించారు.



పోలీసు చర్య గర్హనీయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ అక్టోబరు 8: కారంచేడు హరిజనులపై జరిగిన హత్యాకాండకు నిరసనగా అఖిలభారతవాడు ఇక్కడ దళిత వర్గాలు సభ జరుపుకొనే సందర్భంలో, వారి నాయకుడు కర్తి పద్మారావు అరెస్టును, ప్రజలపై జరిపిన లాఠీచార్జీని సి పి ఐ. కృష్ణా జిల్లా కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.

ప్రదర్శన, బహిరంగసభ నిర్వహించుకొనేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారని. పేలాది ప్రజలు హాజరైన ఆ సభలో పద్మారావును అరెస్టు చేయడం రెచ్చగొట్టే వ్యాఖ్య మరొకటి కాదని అయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సభకు వచ్చిన అనేకమంది సామాన్య ప్రజలైన నిరాయుధ రహితంగా దాడుణంగా లాఠీచార్జీ చేసిన పోలీసు చర్యను అయన గర్హించారు.

కారంచేడు సమస్యలతో సున్నితంగా పరిష్కరించవలసిందిపోయి, దళితవర్గాల నాయకుడు పద్మారావును సభలోనే అరెస్టు చేయడం, ప్రదర్శించిన కార్యకర్తలపైన సామాన్యులపైన దాడుణంగా లాఠీచార్జీ చేయడాలను అయన ఖండించారు. ప్రజలను రెచ్చగొట్టే ఎత్తుగడలను విడనాడి సామరస్య పద్ధతుల్లో సమస్య పరిష్కారానికి ప్రయత్నించాలని, కారంచేడు సంఘటనలో శారీరకంగాను, మానసికంగాను గాయపడిన హరిజనుల పునరావాసానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు లగిన చర్యలు తీసుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు.

పోలీసుల వైఖరితో తె.దే. అప్రతిష్ఠపాలు

పోలీసుల వైఖరి వలన తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల్లో అప్రతిష్ఠపాలయిందనీ రెండు మూడు నెలల్లో ప్రయోజనంకోసమో ఉన్నదని ప్రజలు భావిస్తున్నారని జయప్రకాష్ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కె. టి పి నేదంద్రపాల్ పేర్కొన్నారు.

కారంచేడు సంఘటన యాదృచ్ఛికంగా జరిగిందని అనుకొన్నా, ఆదివారం సంఘటనతో ఇది జాతీయ సమస్య కాగలదని అయన హెచ్చరించారు.

జాతీయ పక్షాలని చెప్పుకొంటున్న పార్టీలు సమస్య తీవ్రతను గుర్తించి, జరుగు నష్టం హక్కులను కాపాడడానికి ముందుకు రావాలని అయన విజ్ఞప్తి చేశారు.

ఏ విధమైన ముందు హెచ్చరికలు లేకుండా ప్రశాంతంగా వున్న వేలాది మందిపై విచ్చలవిడిగా, పాశవికంగా పోలీసులు లాఠీచార్జీ చేసి సభను భగ్నం చేయడాన్ని అయన ఖండించారు. పోలీసు అధికార్లు ముందుగా వేసుకొన్న పథకం ప్రకారం చేసిన ఈ చర్యలను చూస్తే, స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ పోలీసులు కూడా ఇంతగా ప్రవర్తించి వుండరని అనిపిస్తున్నదని అయన వ్యాఖ్యానించారు.

పోలీసులు కిరాతకంగా లాఠీచార్జీ చేయడాన్ని, పద్మారావును అరెస్టు చేయడాన్ని దళితజ్యోతి యూత్ ఆర్గనైజేషన్ తీవ్రంగా ఖండించింది. కారంచేడు సంఘటనకు బాధ్యులైన వారిని అరెస్టు చేయకుండా దళిత నాయకులు పద్మారావు, రాజశేఖర్‌లను అరెస్టు చేయడం శ్రీ ఎన్.టి. రామారావు అసమర్థతకు, దివాలాకోరు తనానికి నిదర్శనమని సంస్థ సమావేశం పేర్కొన్నది.

శాంతియుతంగా జరిగే దళిత ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే పాలకపక్షం దాని ఫలితాన్ని అనుభవిస్తుందని అధ్యక్షుడు శ్రీ ఎం. రాజారావు హెచ్చరించారు.

విజయవాడలో జరిగిన సంఘటన జలియన్‌వాలాబాగ్ దురంతాన్ని గుర్తు చేస్తున్నదని ఓ పి డి ఆర్. ప్రదాన కార్యదర్శి శ్రీ సి. భాస్కరరావు వ్యాఖ్యానించారు.

పద్మారావును వేదరంగా విడుదల చేయాలనీ, బహిరంగ సభపై లాఠీచార్జీకి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని, కారంచేడు సంఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలని అయన కోరారు.

కార్మిక భాగస్వామ్య పథకం

న్యూఢిల్లీ, అక్టోబరు 8: యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యాన్ని పెంపుచేసే విధానానికి ప్రభుత్వంపూర్తిగా కట్టుబడి ఉందని కేంద్ర ఇంధన శాఖ మంత్రి శ్రీ వసంత సాఠే నిన్న ఇచట అన్నారు.

కార్మిక మంత్రిత్వశాఖ రూపొందించిన పథకమొకటి వచ్చి కొరంలో అనుసరించబడుతున్నదని అయన బొగ్గు పరిశ్రమ యాజమాన్యంతో కార్మికుల భాగస్వామ్యం అనే విషయంపై ఇక్కడ ఒక సదస్సును ప్రారంభిస్తూ అన్నారు.

గాంధేయ ధర్మాకర్తృత్వ సిద్ధాంతాన్ని కార్మిక యజమాని సంబంధ విధానాన్ని స్వీకరించిన ఎర్రిక్ రంగసంస్థలు ఈ విషయంలో అనుకూలాభిప్రాయంగా ఉండడం అవసరమని అన్నారు.

ఈ పథకాన్ని క్రింది స్థాయిలోనేగాక బోర్డు స్థాయిలోకూడా అమలు చేయాలని అయన అన్నారు.

ద్రాక్షారామేశ్వరునికి కాన్కా

కాకినాడ, అక్టోబరు 8: ఇక్కడి గోదావరి ఎడుపులు, రసాయనాల సంస్థ తమ స్టాకులను మార్కెట్లోకి విడుదలచేసే ముందు మొదటి ఎడుపుల ఐస్తూను ద్రాక్షారామంలోని భీమేశ్వర స్వామికి సమర్పించింది.

ప్రభుత్వాలచేహత్యాకాండ: అమ్నెస్టీ విమర్శ

లండన్, అక్టోబరు 8: శ్రీలంక భద్రతా దళాలు, పోరాటం ఎడుగని తమిళ పోరాటాలను యథేచ్ఛగా అణచి వేస్తూ వుండటం పట్ల "అమ్నెస్టీ ఇంటర్నేషనల్" తీవ్ర ఆందోళన, కలత వ్యక్తం చేసింది. కస్టడీలో అనేక మంది చిత్రహింసలకు గురిచేయడం, దాని వలన అనేక మంది తమిళులు మృతి చెందటం గురించి, శ్రీలంకలో తమిళుల మానవ సంబంధమైన హక్కులు ఉల్లంఘించబడటం గురించి 1984వ సంవత్సరపు మానవ హక్కుల సంస్థ వార్షిక నివేదికలో యీ సంస్థ పేర్కొన్నది. నివేదిక మొత్తం 360 పుటలు వున్నది.

ఈ నివేదికలో భారత్‌ను కూడా అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఎదిరి పెట్టక, పరిణామ లేకుండా ప్రిజనర్ డిటెన్షన్ చట్టం క్రింద రాజకీయ ఖయిదీలను నిర్బంధంలో వుంచుతున్నారని విమర్శించింది.

నేరస్థులుగా అనుమానితులు అయిన వారిని రాజకీయ ఖయిదీలనీ, భారతలోని ప్రతి రాష్ట్రంలో, ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో, పంజాబులో చిత్రహింసకు గురిచేస్తున్నట్లు ప్రతి రాష్ట్రం నుంచి అమ్నెస్టీ ఇంటర్నేషనల్‌కు రిపోర్టులు అందినట్లు నివేదిక తెల్పింది. ఆ చిత్రహింసల వలన పలువురు మృతి చెందారని కూడా ఆరోపించబడింది.

1984లో పంజాబులో పలువురు అరెస్టు అయినారు. అయితే, పంజాబులో తీవ్రవాదులు అమాయకులను చంపివేశారనీ, యీ హత్యలకు అమ్నెస్టీ నుంచి ఎటువంటి ఆందోళన గానీ, కలవరం గానీ వ్యక్తం కాలేదనీ. భారత విదేశాంగ కార్యదర్శి జూన్‌లో అమ్నెస్టీకి లేఖ వ్రాశారు.

భిన్నదేశస్థులపై తీవ్రవాదులుదాడులు పెరిగిపోవటంలో ఆగ్రహించి నిరాయుధులైన తమిళ పౌరులను శ్రీలంకలో విచ్చలవిడిగా చంపివేస్తున్నారనీ, ఈ వధలపై దర్యాప్తు జరుపటంలో శ్రీలంక ప్రభుత్వం విఫలం అయిందనీ. అనేకమంది తమిళ ఖైదీలు కస్టడీలో చిత్రహింసలకు కాల్పులకు మూలాన మృతిచెందారనీ, యీ నివేదిక విమర్శించింది.

ఇక పాకిస్తాన్‌లో వందలాది రాజకీయ ఖయిదీలు సైనిక న్యాయస్థానాలముందు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంకాని రీతిలో విచారించబడుతున్నారనీ ఖయిదీలను చిత్రహింసలకు గురి చేస్తున్నారనీ, తరచు మరణ శిక్షలు, కొరడా దెబ్బల శిక్షలూ విధించబడుతున్నవని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ అభిప్రాయపడింది.

పాకిస్తాన్‌లో 1984లో 70 మందికిపైగా ఖయిదీలను ఉరితీశారని, అమ్నెస్టీ సంస్థకు రిపోర్టులు చేరాయి. వారిలో మూడింట రెండువంతుల మందిపై సైనిక న్యాయస్థానాలే విచారణ జరిపాయి. 100 మందికిపైగా వ్యక్తులకు మరణశిక్ష విధించబడింది.

ప్రభుత్వపరంగా చిత్రహింసల వలన గానీ, ఉరితీయటం ద్వారా గానీ మరే విధంగానైనా హతమార్చటం ద్వారా ఖయిదీలు చంపబడటం అనే దాన్ని ప్రపంచ ప్రజాభిప్రాయం సహించరాదని, ఈ నివేదిక స్పష్టంచేసింది.

"ప్రపంచ దేశాల ప్రభుత్వాలచే 1984లో పేలాది పౌరులు ప్రాణాలు తీయబడినవి" అని అంతర్జాతీయమానవహక్కుల పరిస్థితి సమీక్షించిన యీ నివేదిక పేర్కొన్నది.

1984లో, న్యాయస్థానాలు 1500 పైగా మరణశిక్షలను ఆదేశించాయి. ఇది అమ్నెస్టీకి అందిన సమాచారాన్ని బట్టి. నిజానికి అయితే. ఇంకా ఎక్కువ మందే అశిక్ష విధించబడి వుంటారు అని నివేదిక పేర్కొన్నది

బొబ్బిలిలో 144వ సెక్షన్

బొబ్బిలి, అక్టోబరు 8: బొబ్బిలిలో మూడు ప్రాంతాలలో 144వ సెక్షను నేటినుండి విధించారు సంస్థానోన్నత పాఠశాల, ప్రాంప్ హైస్కూలు, రాజాస్ కాలేజీ ప్రాంతాలలో విధించారు. 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న కారణంగా ఎటువంటి అలజడులు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. వివేకానంద తెలిపారు (క)

గిరిజన సహకార సంస్థకు రు. 60 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8: రాష్ట్రంలోని గిరిజన తెగల కుటుంబాలకు మార్జిన్ పైకాన్ని సమకూర్చేందుకు గాను, సంస్థాగత సహాయ సమీకరణ ప్రదానంగా ఉపకరించేందుకు గాను రాష్ట్రీ గిరిజన తెగల సహకార ఆర్థిక సంస్థ (కైర్)కు ప్రభుత్వం రు. 600 కోట్ల లక్ష్యం కేటాయించింది.

గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ఒక ఉన్నతాధికారి "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ పై విషయాన్ని తెలిపారు. ఏటా రు. 4,500 కంటే తక్కువ ఆదాయంగల గిరిజన కుటుంబాలకు 10 వేల రూపాయల వరకు సహాయాన్ని సమకూర్చేందుకు ప్రభుత్వం నిర్ణయించుకున్నదని అయన చెప్పారు. ఈ సహాయంలో 20 శాతం మార్జిన్ పైకంగా గిరిజన తెగల ఆర్థిక సంస్థ అందజేస్తుందని కూడా అయన చెప్పారు.

రమారమి 47,138 గిరిజన కుటుంబాలు ఈ మేరకు ఆర్థిక సహాయాన్ని పొందగలవని, ఐ.టి.డి.ఎ., పి.టి.జి., పి.ఓ. డి యు., డి.ఆర్.డి.ఎ. కార్యక్రమాల క్రింద 60 శాతం సబ్సిడీని సమకూర్చటం జరుగుతుందని. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రు 260 లక్షలు కేటాయించిందని, మిగతా మొత్తం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆ అధికారి పేర్కొన్నారు.

ఈ సంస్థ లాభార్జనకోసం ఉద్దేశించింది కాదుకనుక సబ్సిడీకర్యోద్యోగ వ్యయానికి ప్రభుత్వమే సబ్సిడీ ఇస్తుందని ఈ మేరకు రు 13.14 లక్షలను కేటాయించడం జరిగిందని అయన అన్నారు.

పెట్రోలియం సంస్థలో సమ్మె విరమణ

(ఆంధ్రపత్రిక విలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 8: విశాఖ హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థలో దీర్ఘకాలంగా సాగుతున్న సమ్మె విరమిపజేయబడింది.

సమ్మెదార్లకు కేంద్ర ప్రధాన లేబర్ కమిషనర్‌కు మధ్య కుదిరిన పరిష్కారం దరిమిలా ఇది జరిగింది. 31 రోజులు సాగిన ఈ సమ్మెలో 600 మంది కార్మికులు పాల్గొన్నారు. అమెరికన్ సరహాదార్లలో కార్మికుల వచ్చిన ఘర్షణ తర్వాత ఆగస్టు 8 నుండి కార్మికులు సమ్మె చేస్తున్నట్లు ఇక్కడకు అందిన వార్తలనుబట్టి తెలియవచ్చింది.

తమిళనాడుకు రామగుండం విద్యుత్తు: వాణిజ్యమండలి సూచన

తమిళనాడులో విద్యుత్‌కొరత నివారణకు రామగుండం థర్మల్‌పథకం ఉత్పత్తి శక్తిని రెట్టింపు చేయటం, తమిళనాడుకు ఎక్కువ నీటా ఇవ్వడం అవసరమని దక్షిణ భారత వాణిజ్య పారిశ్రామిక మండలి సూచించింది. మండలి వార్షిక సమావేశంలో మండలి అధ్యక్షుడు శ్రీ ఎ.సి. ముత్తయ్య ఈ సూచన చేశారు. తమిళనాడు పారిశ్రామికాభివృద్ధికి విద్యుత్తు కొరత పెద్ద ప్రతిబంధకంగా ఉంది. అందువల్ల రామగుండం పథకం ఉత్పాదన శక్తిని, తమిళనాడు వాటాను పెంచాలని అయన సూచించారు.

తండ్రిని చంపిన తనయులు

ముజఫర్ నగర్, అక్టోబరు 8: షాహపూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని సమీప గ్రామంలో కొడుకులిద్దరు తండ్రిని కాల్చి చంపినట్లు నేడిక్కడికి చేరిన పోలీసు నివేదికనుబట్టి తెలుస్తోంది.

భూమి తగాదా ఇందుకు కారణమని పోలీసులన్నారు. ఇంతవరకూ అరెస్టులేమీ జరగలేదు



భారత వైమానికదళం అందుపై అక్టోబరు 88 53 ఎస్సు. ఈ 53 ఏళ్ళలో దళం ఎంతో ప్రగతిని సాధించింది. చిత్రంలో బాణాగా పేకరించబడిన గజరాజ్ (జిఎల్ 76 ఎం డి) విమానాన్ని చూడవచ్చు. రెక్కల క్రింద నాలుగు శక్తివంతమైన ఇంజన్లతో ఎంతో ఎత్తున 48 నిముషాల ఐదువులో 4000 కి మీ. ప్రయాణం చేయగల పటిష్టమైన నిర్మాణమిది.

మార్కెట్ ధరలు

మద్రాసు మార్కెట్

మద్రాసు, అక్టోబరు 8:

వేదుశనగ గింజ	481.00
వేదుశనగ నూనె	1400.00
వేదుశనగ పిండి	145.00
కొబ్బరినూనె (16.6 కె. జి.)	836.00
నువ్వుల నూనె	1250.00

వెండి, బంగారం ధరలు

	రు	పై
బంగారం 10 గ్రాములు	2185	00
వెండి (కిలో)	3900	00
10 గ్రాములు	40	00
22 క్యారెట్ల బంగారం	206	50

బొంబాయి మార్కెట్

బంగారం	2110.00
వెండి	3810.00

ఒంగోలు పురపాలక అధికారులపై ఆరోపణలు కొట్టివేస్తూ లోకాయుక్త తీర్పు

ఒంగోలు అక్టోబర్ 8: పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ డి బాలయ్య, కమిషనర్ శ్రీ సత్యనారాయణ, ఇంజనీరు రామిరెడ్డి, పరికొండలు పట్టణంపై వచ్చిన అవినీతి ఆరోపణల కారణాల కారణాల పురపాలక సంఘ సమావేశంలో అధ్యక్షుడు సత్యం హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

39 పేజీల తీర్పు నభలోనదివారు తీర్పు పాఠాలు ఈ రోజున ఉంది. ఒంగోలు పురపాలక సంఘ అధ్యక్షుడు, అధికారులు సత్యంపై శ్రీ పి రామారావు, శ్రీ బి కొటేశ్వరరావు ఆరోపించిన కొన్నిఎంక అవకతవకలను గురించి స్వీకరించి విచారణ గురించి వీరు చేసిన ఆరోపణలు రుజువు కాలేదని. అధికారులు ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని సత్యమూర్తి లోకాయుక్త తీర్పు ఇవ్వడం జరిగింది.

ఈ కేసు కథానాయకుడు లోకాయుక్త శ్రీ అప్పల సాంబశివరావు నిర్వహించారు.

అదేవాది దూషణలు లోకాయుక్తగా ఉండగా పెట్టి శ్రీ దాకయ్య కేసును మూసివేయించుకున్నారని శ్రీ కొటేశ్వరరావు ఆరోపించారు.

సమావేశానికి హాజరయిన సభ్యులలో ఇద్దరు మినహా మిగిలిన సభ్యులు కోర్కె మీద చర్చతో నిమిత్తం లేకుండా చర్చించి అధ్యక్షుడు సమావేశం మిగిలిన్నట్లు ప్రకటించడమూ ప్రజలకు సత్యుడియిన మెట్ట వెంకట బుచ్చయ్య ఎవరికి చెప్పకుండా సమావేశం అర్థం కలబడి గది కిటికీలు బంధించి సమావేశానికి హాజరయిన సభ్యులందరినీ బయటకు పంపివేసి తలుపులు బిగించి అవిశ్వాసం పరిశీలనలో దూషించారు అదుపాటి కొంతమంది సభ్యులు అవిశ్వాసం మీద తాదాపులో పరిశీలించారు సభ్యులు వారిని వారించి అక్కడ ఏమీ జరగలేదు అని ఎడిటర్ వివరించారు.

METAL CANS, DRUMS AND BARRELS MANUFACTURERS.



Whether you are a manufacturer of 0.25 to 5 l. metal cans or 20 to 205 l. drums and barrels, you can select Resistance Welding machines from Mechelonic's range, that exactly meets your specific requirements.

Metal Box, Poysha, Zenith, Balmer Lawrie, Indian Oil, Premier Grinders ... they all largely count on Mechelonic's Resistance Welding equipment and technical competence for their complex and specialised welding needs.

Mechelonic's engineering skill and vast experience help you get the best equipment in this country.

Which is why they are ideal, cost-effective solutions for the welding requirements of the container industry.

Mechelonic's in-depth and multifaceted expertise can guide you for the right process and machines.

Mechelonic's range of machines for the container industry includes:

Container Side Seam Welder, Handle Welder, Ear Lug Welder, Edge Grinder, Stretch Former. Longitudinal/Circumferential Seam Welder, Rocker Arm Spot Welder.

Save time, labour and money with MECHELONIC RESISTANCE WELDING MACHINES



mechelonic®
ENGINEERS PVT. LTD.
Factory: 406/3 G.I.D.C., Vapi (Gujarat)
Sales Office: 18, Govt. Industrial Estate, Kandivli (W), Bombay 400 067.
Phone: 691979 Telex: 011-71126 WELD IN

JYESHTA-ME 3/85

పద్మావతీ అమ్మవారికి వజ్రకిరీటం తయారీకి టి. టి. డి. సంకల్పం

తిరుపతి, అక్టోబరు 8: తిరుమలకు సమీపంలో వున్న తిరుచానూరులోని పద్మావతి అమ్మవారికి వజ్రకిరీటం చేయించాలని తిరుమల తిరుపతి దేవస్థానం తలపెట్టింది.

8 కోట్ల రూపాయల ఖర్చుతో శ్రీ వెంకటేశ్వరస్వామి వజ్రకిరీటం తయారీపని పురోగతిలో వున్నది. ఈ కిరీటం వచ్చే జనవరి 1వ తేదీకి సిద్ధం కావచ్చునని భావించబడుతున్నది.

ఈ కిరీటం కోసం టి.టి.డి. 26 వేల వజ్రాలను అంటివేర్స్, బెల్జియంలనుండి దిగుమతి చేసుకున్నది. ఇంకా 6 వేల వజ్రపు రాళ్ళు అవసరమైవుంది. ఈ సందర్భంగా టి. టి. డి. పెండరు కూడా పిలిచింది.

భారత వర్తకులనుండి కనుక ఆ వజ్రాలను సేకరించని పక్షంలో టి. టి. డి. బెల్జియంనుండి వాటిని దిగుమతి చేసుకోవచ్చునని ఇక్కడ తెలుస్తున్నది.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938 - 1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధననామ సం. భాద్రపద బ. దశమి : బుధవారం

1985వ సం, అక్టోబరు 9 : బుధవారం బ. దశమి : రా. 10-46. పూర్వా. వ. 11-57. వర్జ్యం : రా. 12-35 మొదలు 2-10 వరకు.

1985వ సం, అక్టోబరు 10: గురువారం బ. ఏకాదశి : రా. 9-26 అశ్లేష: వ. 11-39, వర్జ్యం : రా. 11-07 మొదలు 12-39 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

శ్రీ క్రోధననామ సం. భాద్రపద బ. దశమి : బుధవారం

సామ్యాలు

దక్షిణ ఆఫ్రికాలో నల్లజాతివారు దమననీతికి గురి అయి నప్పుడు ప్రపంచం అంతటా సంచలనం కలుగుతుంది. ఎక్కువ సంచలనం తెల్లజాతివారి దేశాలలో కనిపించటం గమనార్హం. భారతదేశంలో అంటరానివారుగా పరిగణింపబడిన వారు యింకా అత్యాచారాలకి గురి అవుతూనే వున్నారు. వారిపక్షాన మాటలాడే తీవ్రవాదులు కొందరు అధికారుల ఆగ్రహానికి గురి అవుతూనే ఉన్నారు. ఆఫ్రికాఖండంలో నల్లజాతివారి విముక్తిపర పోట్లాడే తీవ్రవాదులు వీరులుగా అభిమానించబడుతూ ఉంటే ఇక్కడ వారు చట్టాలని అతిక్రమించేవారుగా లెక్కలోకి వస్తూ ఉంటారనిపిస్తుంది. శ్రీలంకలో కొందరు తమిళులు అక్కడి ప్రభుత్వంయొక్క విధానాలకి వ్యతిరేకంగా దౌర్జన్యచర్యలకి దిగితే వారు లేదా వారి ప్రతినిధులు భారతదేశంలో ఒక జాతీయోద్యమం నాయకులుగా పరిగణించబడుతున్నారు. పంజాబుతో దౌర్జన్యవాదుల ధోరణి ఎక్కువ మంది మన్నన పొందలేదనే అనాలి. జాతి, మతం, భాష వీటికి సంబంధించిన సమస్యలు ప్రపంచం అంతటా తీవ్రంగానే ఉంటున్నాయి.

భారతదేశంలో జాతులను వేరుగా చూడటం కష్టం. అయినప్పటికి ఇక్కడ అభివృద్ధి చెందిన వర్ణవ్యవస్థ జాతివివక్షణ మీద ఆధారపడినదే అని మేధావులు అంటూ ఉంటారు. భారతదేశంలో శ్వేతవర్ణంవారికి లభించే అభిమానం తక్కువ ఏమీకాదని నిరూపించే యదార్థాలకి కొదువలేదు. కాని ఈదేశంలో ప్రభుత్వ విధానాలు అనాదిగా ఘోరమయిన అన్యాయాలకి గురి అవుతూ వచ్చిన వారికి ప్రోత్సాహం కల్పించేట్లుగా ఉంటే ఆచరణలో విషాదం కలిగించే సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. నేడు హరిజనులుగా వర్ణింపబడేవారికి అన్యాయాలు జరిగితే అని వార్తలలో ప్రముఖంగా కనపడటంలో వింతలేదు. బలహీనవర్గాలుగా పిలువబడే వాటికి చెందినవారికి తగిన సంరక్షణ లభించటానికి ఈ ధోరణి తోడ్పడగలదు. పరకట్నం పేర యువతులు దారుణంగా చంపబడినప్పుడు ఆ సంఘటనలవార్తలు ప్రచురింపబడటంలో ఉద్దేశంకూడా ఇంతే అనవచ్చు. ఇటీవలే రాష్ట్రంలోని ఒకఊరిలో హరిజనులు కొందరు అత్యాచారాలకు గురి అయ్యారు. మరొక ఊరిలో దళిత వర్గాలవారు చేసుకుంటున్న సభని పోలీసువారు చెదరగొట్టారు. ఈ పరిణామాలని గురించి అందరూ ఆలోచించవలసిన అవసరం ఎంతయినా ఉన్నదనిపిస్తుంది.

పంజాబులో మళ్లీ శాసనమండలి?

పంజాబులో శాసనమండలిని పునరుద్ధరించాలన్న ప్రతిపాదన వెలువడినట్లు వార్తలు తెలుపుతున్నాయి. ఈ రాష్ట్రంలో రాజకీయాలు ఎప్పుడూ అల్లకల్లోలంగా ఉంటూనేఉంటాయి. పార్టీ మార్పిడులు, తిరుగుబాటులు - వీటికి అంతులేదనిపించేట్లుఉంటాయి. అక్కడి పరిణామాలు. కొంతకాలంకింద ముఖ్యమంత్రి శ్రీ బైరాన్‌ని హత్య చేశారు. ఇటీవలికాలంలో పంజాబు రాష్ట్రంలో ఏర్పడిన సంక్షోభాన్ని వర్ణించటం తేలిక కానేకాదు. సిక్కు మతాభిమానం పెల్లుబికినందువలనా, కాంగ్రెసు (ఐ)పార్టీ నాయకుడు శ్రీ రాజీవ్ గాంధీ గెలవటానికి గట్టిగా ప్రయత్నం చెయ్యకపోవటం చేతా శ్రీ బర్నాలా ముఖ్యమంత్రి కాగలిగారన్న వ్యాఖ్యలు వెలువడుతూనే ఉన్నాయి. ఇది దౌర్జన్యవాదులకి దెబ్బ. ప్రజాస్వామ్యానికి గెలుపు అని కొందరు అంటున్నారు. దౌర్జన్యవాదులు ఎన్నికలలో తమ ఉపాయాన్ని ఆధారం చేసుకుని పోటీ చెయ్యలేరు కనుక ఈ రకం వ్యాఖ్యని విమర్శించటం కష్టం.

పంజాబులో (తక్కిన రాష్ట్రాలలో లాగే) పదవులు దొరకని వారు ఎదురుతిరుగుతూ ఉంటారు. అటువంటివారికి స్థానాలు కల్పించేందుకని శాసనమండలిని మళ్ళీ నెలకొల్పాలని శ్రీ బర్నాలా అనుకుంటున్నారేమో తెలియదు కాని ఈ సభ పునరుద్ధరణని సమర్థించే వారు కొందరు చెప్పే మాటలుమాత్రం వింతగానే ఉన్నాయి. పంజాబులో సగంకన్నా కొంచెం తక్కువగాఉన్న హిందువులకి అకాలీ శాసనసభాపార్టీలో ప్రాతినిధ్యం లేదుకాబట్టి వారికి శాసనమండలి ద్వారా అవకాశాలుకల్పించవచ్చునని చెప్పబడుతోంది. కాంగ్రెసు(ఐ) వారు అధికారంలో ఉన్నప్పుడే పంజాబులో సిక్కుమతానికి చెందిన వారే అన్ని ప్రధానమయిన పదవులలోనూ ఉండేవారు. ఇప్పుడు ఇక చెప్పనే అక్కరలేదని అనుకోవచ్చు. అయితే, శాసనమండలి ఒక ముఖ్యమయిన శాసనసభ కాదని కొందరు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి వారి అభిప్రాయానికి కాపలినంత బలం ఉంది. ఇక్కడివారు కొందరి అభిప్రాయానికి కారణం ఏదయినప్పటికీ పంజాబులో వెలువడిన అభిప్రాయం మాత్రం కొన్ని వినోదకరమయిన వాగ్వివాదాలకి దారితీసినా తియ్యవచ్చు.

సహకార చక్కెర కర్మాగారాల దుస్థితి

వ్యవసాయ దేశమైన భారతదేశములో వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన ప్రధాన పరిశ్రమలు కేవలము రెండే రెండు వున్నాయి. ఒకటి చక్కెర పరిశ్రమ. రెండవది జౌళి పరిశ్రమ. దేశంలో పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు పారిశ్రామికవేత్తలే నిర్ణయించుచుండగా వ్యవసాయ ఉత్పత్తుల రాష్ట్ర ప్రభుత్వమో, ధరలుమాత్రం కేంద్రప్రభుత్వమో లేక మధ్యవర్తులే నిర్ణయిస్తున్నారు. అందు మూలముగ యీనాడు పారిశ్రామిక వస్తువుల ధరలు రోజు రోజుకు విపరీతముగ పెరిగిపోతూంటే వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మాత్రము పెడగుదలలో ఇటీవల సంవత్సరములో దాదాపుగ నిలకడగ వున్నాయనే చెప్పవచ్చును. వ్యవసాయ ఉత్పత్తులలో కూడా చెరకు ధర మరింత అన్యాయముగ వున్నది. గత ఐదు సంవత్సరములలో చెరకు ధర కేవలం ఏడు శాతము మాత్రమే పెరిగినది.

చక్కెరకు విదేశ ఎగుమతి అవకాశాలు, విదేశ మారక ద్రవ్యం సంపాదించే అవకాశాలు మెండుగ వున్నాయి. చెరకు పండటకు అనువైన భూములు, పండించటానికి అవసరమైన నీటి వనరులు యితర వసతులు కూడా మన దేశములో విస్తారంగా వున్నాయి. ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్‌లో వున్నాయి. అయినప్పటికి 1981-82వ సంవత్సరము లాంటి ఒకటి రెండు సంవత్సరములలో తప్ప మన అవసరమునకు సరిపోవునంత చెక్కెర మన దేశంలో దాదాపుగ సంవత్సరములలో ఉత్పత్తి కావటములేదు. ఎంతో విలువైన విదేశ మారక ద్రవ్యాన్ని సంవత్సరమునకు దు. 400 కోట్లు ఖర్చుపెట్టి యీ నాడు చక్కెర దిగుమతి చేసుకుంటున్నాము.

మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్ లాంటి రాష్ట్రములు తమకున్న చెరకు పండించే వనరులను పూర్తిగా వినియోగించుకుంటున్నాయనే చెప్పవచ్చును. ఆ రాష్ట్రముల కంటే మెరుగయిన ప్రకృతి పరమయిన సహజ వనరులు మన రాష్ట్రమునకు వున్నాయి. వీ నియోగించుకొనటములో మాత్రము మనము వెనుకబడి వున్నాము. దానికి ప్రధానమైన కారణము చెరకు పండించే రైతుకు గిట్టుబాటు ధర లభించకపోవటము. కర్మాగారాలు నడుపుచున్న తీరులో లోపాలుండటము. ఈ రాష్ట్రంలో వున్న 32 చక్కెర ఫ్యాక్టరీలలో సహకార రంగంలో 18, ప్రభుత్వము యొక్క యాజమాన్యంలో 7, మిగతా 7 ఫ్యాక్టరీలు ప్రవేటుయాజమాన్యం క్రింద వున్నాయి. ప్రవేటు యాజమాన్యంలో వున్న ఫ్యాక్టరీల పరిధిలో వున్న రైతుల కంటే, ప్రభుత్వ యాజమాన్యంలో వున్న ఫ్యాక్టరీల పరిధిలోని రైతులు సహకార రంగములో వున్న ఫ్యాక్టరీలలోని రైతులు మరింత కష్టనష్టములకు గురియగుచున్నారు ప్రవేటుయాజమాన్యం ఫ్యాక్టరీలు ప్రతి సంవత్సరము ఎంతో కొంత లాభాలు గడిస్తూ వుండగా మిగతా రెండు రంగాలలోని ఫ్యాక్టరీలు దాదాపుగా నష్టాలతో నడుస్తున్నాయి.

దీనికి కారణములు లేక పోలేదు. ప్రవేటు యాజమాన్యంలోని ఫ్యాక్టరీలు మంచి పారిదర్శకమయిన డెల్టా ప్రాంతంలో వున్నాయి. తమకు కలాంటి ప్రదేశములలో నెలకొల్పబడినవి, వెనుకబడిన ప్రాంతాలు కూడా అభివృద్ధి చేయవలసిన బాధ్యత మరి ప్రభుత్వంపై ఉండటముతో ప్రభుత్వ ఫ్యాక్టరీలు, సహకార ఫ్యాక్టరీలు దాదాపు పరిధిలోన వనరులు వసతులు కూడా లేని వెనుకబడిన ప్రాంతాలలో నెలకొల్పబడినవి. ప్రవేటు ఫ్యాక్టరీలకు అవసరమయిన పెట్టుబడి కూడ సకాలములో పెడతాడు. మిగిలిన రెండు రంగాలకు సకాలములో ఎప్పుడూ అవసరమైన డబ్బు అందదు. అడుగు తప్పిన తడవాత యిస్తూవుంటుంది ప్రభుత్వము. అంతేగాక అవసరమైన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ యీ రెండు రంగాలకు లేదు. రాష్ట్ర ప్రభుత్వమే ఆ అధికారాలు తన చేతిలో వుంచుకొని నిర్ణయాలు కూడా సకాలములో చేయకపోగా ఆ నిర్ణయాలు సరియైన అవగాహన గలిగినవిగా కూడా వుండవు తరచు ఉన్నత స్థాయిలోని అధికారులను, ఫ్యాక్టరీల కార్యనిర్వహణాధికారులను బదిలీలు చేయటము మరొక ప్రధాన కారణము పనికిరాని ఉద్యోగిని తీసివేయటానికి గాని. ఫ్యాక్టరీ మంచికి ఉపయోగపడే ఉద్యోగిని చేర్చుకోవటకు గాని యీ ఫ్యాక్టరీ యాజమాన్యాలకు స్వేచ్ఛ లేకుండా చేయటము కూడా ఒక ప్రధాన కారణము పోతే అనేక కారణము ఒకటి వుండనే వుంది.

ముఖ్యంగా సహకార రంగానికి సంబంధించి చెరకు ఉత్పత్తి దాదులపే ఎన్నుకోవటము మేనేజిమెంటు బోర్డులను ప్రభుత్వము నమ్మకములేనికి తీసుకొనకుండా, వాటికి ఎట్టి కార్యనిర్వహణ అధికారాలు లేకుండా కేవలము సలహా సంఘాలుగా మాత్రమే వుంచటము ప్రభుత్వముచే నియమించబడే మేనేజింగ్ డైరెక్టర్‌లకే కార్యనిర్వహణాధికారాలు పూర్తిగా యివ్వటము వలన కూడా యీ పరిస్థితి కుంటుపడుచుండని చెప్పక తప్పదు.

"ఈ ఫ్యాక్టరీలు రైతులకే అంకితం కావాలి, బ్రిటిష్ కాలములో లాగా అధికారుల మేనేజిమెంట్ వుండరాదు." అని మన ముఖ్యమంత్రిగారు యిటీవల జరిగిన రాష్ట్ర చెక్కెర పరిశ్రమల గోష్ఠిలో ఉద్ఘాటించారు. ఏనటానికి మాటలు చెక్కెరకంటే తియ్యగా నున్నవి. కాని ఆయన పరిపాలన వచ్చిన తరువాత యిప్పటికి సంవత్సరము క్రితము యీ నామమాత్రపు రైతు ప్రతినిధుల బోర్డులను కూడా నిలవనీయకుండా సహకార చక్కెర ఫ్యాక్టరీల యాజమాన్య బోర్డులను తొలగించి పూర్తిగా పెత్తనం అధికారులకే అప్పగించినారు. యింత వరకు తిరిగి ఎన్నికలు జరపలేదు. ఇప్పట్లో ఎన్నికలు జరిపే ఆలోచన కూడా వున్నట్లు కనిపించదు. ఎన్నికలు జరపకపోవటానికి కారణము యీ ఫ్యాక్టరీల కార్యనిర్వహణకు డెక్కోన్ట్రోల్సును నియమించడజని నానుంటున్నారు. డెక్కోన్ట్రోల్సును నియమించడానికి ఎన్నికలకు సంబంధపడేయున్నారి? డెక్కోన్ట్రోల్సు నియమిస్తే యిక రైతు ప్రతినిధుల అవసరము లేదా?

యీ సంవత్సరము రాష్ట్ర ప్రభుత్వము ముందుగానే టన్నుకు రూ. 220 లు ధర ప్రకటించినప్పటికి, దేశంలో చక్కెర ధర హెచ్చుగా వున్నప్పటికి, రైతుప్రతినిధులు మేనేజిమెంట్‌లో లేనందువల్ల రైతులకు సరియైన ప్రోత్సాహము లభించనందు వలన యీ సంవత్సరము సహకార ఫ్యాక్టరీల చెరకు పైడు విస్తీర్ణము మరింత తగ్గిపోయినది. ఉదాహరణకు గుంటూరు జిల్లా, జంపని వద్ద వున్న యస్.వి.ఆర్ సహకార చక్కెర ఫ్యాక్టరీ దాని యొక్క మొదటి క్రషింగ్ పీజనైన 1984-85 సంవత్సరమునకు బాలగుపేట అయిదు వందల ఎకరాలలో చెరకు వేయించి, ఒక లక్ష టన్నుల చెరకు పరపరాకు రైతుల నుండ ఎగ్రిమెంట్స్ తీసుకొనగా, క్రషింగ్ సమయానికి రైతుప్రతినిధులు మేనేజిమెంట్‌లో లేక, అధికారులు రైతులతో సత్సంబంధాలు పెట్టుకొనలేక 71 వేల టన్నుల మాత్రము అడించినారు. 1984-85 లగాయతు 5 సంవత్సరములు కేంద్ర ప్రభుత్వ రాయితీలు కూడా ఆ ఫ్యాక్టరీకి వున్నాయి. యీ సంవత్సరములో స్వేచ్ఛ మార్కెట్‌లో చక్కెర ధర హెచ్చుగా వుంది అయినప్పటి ఈ సంవత్సరము (1985-86) చెరకు విస్తీర్ణాన్ని 8 వేల ఎకరాలకు విస్తరించి ఫ్యాక్టరీ పూర్తి స్థాయితో 2 లక్షల టన్నులు చెరకు అడివలసిన పరిస్థితి. కృష్ణా, పశ్చిమ డెల్టా మొత్తంలో చక్కెర ఫ్యాక్టరీ యిది ఒక్కటే కావటం చేత, సక్రమముగా నిర్వహించి రైతులకు సమ్మతం కలిగించిన యెడల యీ ఫ్యాక్టరీకి 2 లక్షల టన్నులు చెరకు సమకూర్చుకోవటం ఒక సమస్యే కాదు. కాని యీ సంవత్సరము చెరకు విస్తీర్ణంయూడు వేల ఎకరాలకు తగ్గిపోవటమే కాకుండా ఎగ్రిమెంట్స్ 50 వేల టన్నులకు మాత్రమే పరిమితమయినయి. యీ ఫ్యాక్టరీ దాని కెపాసిటీలో బాగ్గవ వంతు కూడా అడే అవకాశం కనపడుటలేదు. కేంద్ర రాయితీలు వున్న సమయంలో ఫ్యాక్టరీని ఈ స్థితిలో వుంచటానికి ప్రభుత్వ అవక తన అర్యలే కారణమని చెప్పక తప్పదు అధికారులకు అప్పగించినప్పటికీ వారిలోనైనా ఒకరికి బాధ్యతయిచ్చి కొంతకాలము విశ్వాసముగా వుంచక, అవసరమైన బదిలీలు చేసి, చరకు పాటించ వలసిన సమయములో ఫ్యాక్టరీకి మేనేజింగ్ డైరెక్టరు నెవ్వరిని కూడా లేకుండా చేయటం పెద్ద తప్పిదముగా కనపడుతోంది.

(ఇంకా వుంది)

ఆలపాటి ధర్మారావు,
(కాసనపల్లి యుడు)

యుద్ధకాండ

—యామిజాల పద్మనాభస్వామి

128వ సర్గ

—: అవిశేష పాదుగ్రిః—

సౌవర్ణాన్ వామరేంద్రాణాం చతుర్థాం చతురోపటాన్
దదౌ శీఘ్రంపనస గ్రీవః సర్వరత్న విభూషితాన్ 49

ఇదిగో అన్నాడు సుగ్రీవుడు. సకల రత్నాలు కాపిన నాలుగు బంగారు కలశాలను వలుగురు వానర వీరులకిచ్చాడు.

తథా ప్రత్యూషసమయే చతుర్థాం సాగరాంభసాం
పూర్ణైర్ఘటైః ప్రతీక్షధ్వం తథా కురుత వానరాః 50

అలా ఇచ్చి అన్నాడు వారితో : నాలుగు సముద్రాల జలాలు నిండుగా ప్రభాత సమయానికి యీ ఘటాలను తీసుకురావాలి. మీరే చెయ్యాలి యీ పని :- ఎదురుచూస్తూ ఉంటాము.

ఏవముక్తా మహాత్మానో వానరా వారణోపమాః
ఉత్పేతుర్గగనం శీఘ్రం గరుడా ఇవ శీఘ్రగాః 51

సుగ్రీవుడిలా అనిగానే ఆ వానరవీరులు నలుగురున్నూ వేగానికి గరుడుణ్ణి, బలానికి దిగ్గజాలనూ పోలినవాడు ఆ క్షణమే ఆకాశానికి లేగిరాడు.

జాంబవాంశ్చ హనూమాంశ్చ వేగదర్శీ శతానరః
ఋషభశ్చైవ కలశాన్ జలపూర్ణాన్ సహస్రశః 52

ఆ వల్లినవాడు జాంబవంతుడు హనుమంతుడు, వేగదర్శి ఋషభుడున్నూ. నలుగురూ వేర్వేరుగా నాలుగు సముద్రాలకూ వెళ్ళి, బంగారు బిందెలిండా నీళ్లు పట్టి అక్కడి ఉన్నట్టుగా తెచ్చారు.

[సశేషం]

లేఖలు

సిబ్బంది, ఇబ్బందులు

ఆర్యా, రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలలోని నాల్గవతరగతి ఉద్యోగులు చేసే పనులకు, ఇతర శాఖలలో ఇదే తరగతి ఉద్యోగులుచేసే పనులకు ఎంతో తేడా వున్నది. ఇతర శాఖలలో స్వీపరు, వాటర్ బాయిస్, వాచ్‌మెన్‌లను నియమించగా, రిజిస్ట్రేషన్ శాఖలో అన్ని పనులు అదనపు బడువుగా, తలకుమించిన భారముగా ఆపెండర్సు చేయవలసి వస్తున్నది. స్వీపరుపని, వాటర్‌బాయ్ పనులతోపాటు ఉదయంనుండి సాయంత్రవరకు వేలి ముద్రలు తీయుటలోనేమి, రికార్డు భద్రపరచుటలోనేమి అతిజాగ్రత్తతో అసిస్టులు పనిచేసి, మరలా రాత్రి కావలా బాగా నైట్‌డ్యూటీ చేసే దుర్గతి ఈ శాఖలోనే వున్నదనియు, అంతేగాక, మిడలో వేసుకొనే డివాలు బిళ్లవల్ల వీపుదాలా పెకిమెక్కిరికార్డు. మరియు వాల్యములు తేసేటప్పుడు అనేక పనులకు అడ్డుపడటమే కాకుండా గాయపడటం కూడా జరుగుతుందనియు, క్రామ డవాలాలను వేసుకొనే పద్ధతిని తొలగించి, డవాలకు బదులు బ్యాంకులు, పోస్టాఫీసులలోవలె, బ్యాడ్జీలను ఇప్పించవలసిందిగా, ప్రభుత్వమువారికి రిజిస్ట్రేషన్‌శాఖ ఉన్నతాధికారుల వారికి రిజిస్ట్రేషన్‌శాఖ నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం అభ్యర్థనతో విజ్ఞప్తి చేస్తునే యున్నామ పరిశీలించుట దక్కలేదు. 1970వ సంవత్సరంనుండి 1985 యిప్పటి వరకుకూడా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులోని నాల్గవతరగతి ఆపెండర్సు యొక్క స్థితిగతులను మెరుగు పరచాలనియు, పారితోషిక పనులు, వాటర్ బాయిస్‌ని, రాత్రి కావలా పని, వీటివల్ల పనిభారం పెరిగిపోయిందని ఈసమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తితో తెలియ పరుచుకొనుచున్నాను.

ఏ. వెంకన్న, సెక్రటరీ, ఆంధ్ర ప్రదేశ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా బ్రాంచి సంఘం, ఎర్రుపుగోదావరిజిల్లా, ఏలూరు. (రి. నెం. 63-70) బ్రాంచి ఆఫీసియేషన్ పెనుగొండ.

ఇది మా రోడ్డు పరిస్థితి

ఆర్యా, వేళంగి మెయిన్ రహదారి వెళ్ళే రోడ్డును కలుపుతూ కావవరం వరకు సుమారు 6 కి. మీ రోడ్ కలదు. ఈ రోడ్ ప్రక్కన సుమారు 10 గ్రామాలు కలవు. నిత్య అవసర వస్తువులకు ఎక్కువగా గ్రామస్తులందరు దీని మీదుగా వేళంగి వెళ్ళాలి. ఈ గ్రామం కంటె వేళంగి ఒకమార్కెటింగు సెంటరు. ఈ కథకర రోడ్డు 1970 లో వాడు రోడ్‌గా ఆర్. అండ్ బి వాడు కట్టించాడు. ఇది వేసిన 6 నెలలకు ఇది శుభ్రముగా పాడైపోయినది. దీని పొడవు 6 కి. మీ. దీని పొడవున సుమారు 20 గోటులు కలవు ఒక్కొక్క గోటు సుమారు రెండడుగుల లోతు. 2 మీ. వెడల్పున కలవు. కాళ్ళ రేవు సమితిలో ఏ అధికారి వెళ్ళవలసి వచ్చినా ఈ దారి వెంబడే వెళ్ళాలి. అంతే గాక కాళ్ళరేవు ఎం. ఎల్. ఏ. ఊరు కూడ మా ప్రక్కనే యున్నది. దీనిని ఎవరు ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదు. ఈ రోడ్ మీదుగా వర్షము ఎక్కువ కురిస్తే రిజిలు కూడా ప్రయాణం చేయలేవు. నీరు రోడ్ మీద నుండి అటు ఇటు చేలు మీదకు ప్రవహించుచుండును. ఇక పోతే ఈ దారి మీదుగానే హైస్కూల్ విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు కలసి వేళంగి చదువుకొనుటకు వెళ్ళాలి. వాడు ఎక్కువ వర్షము వస్తే ఆరోజు సెలవు పెట్టి ఇంటి దగ్గర యుండున్నాడు. ఈ విధంగా ఈ దారి దిగజారిపోయినది.

ఏ. సత్యనారాయణమూర్తి, జి. నిడ్యారం, కరపమండలము, (తూ॥ గో॥)

రెవెన్యూస్టాంపులు లేని హెడ్ పోస్టాఫీసు

ఆర్యా, విజయవాడ లాంటి మహానగరంలోని హెడ్ పోస్టాఫీసులో రెవెన్యూ స్టాంపులకు కొరతగా వుందంటే అందరూ ఆశ్చర్యపడాలి. ఇట్టిట 10, 5 వ స్టాంపులుమాత్రం వున్నవి. ఒక్క 15 వ, స్టాంపులు కావాలంటే యివ్వటం లేదు దానికితోడుగా 5 వ. రెవెన్యూ స్టాంపులు కూడా తప్పనిసరిగా తీసుకోవాలట. 25 వ స్టాంపులు అసలు లేనేలేవు ఈవిధంగా పాలా నెలలముందు వుంది ప్రభుత్వమువాడు దీనిని గమనించి ప్రజలకు అసౌకర్యము కలగకుండా చూడగలరని ప్రార్థన.

గుండా దర్శారావు, 164, పద్మశాల, విజయవాడ-520001.

కళ్యాణవేదిక

ఆర్యా, కుల మత ప్రమేయము లేకుండా అన్నివర్గాల, వర్ణాల వారికి, "కళ్యాణవేదిక" శీర్షిక పెట్టుమనికి ఉపయోగకరంగా ఉంటున్నది. వ్యయ ప్రయాసలులేకుండా ఈశీర్షికఆనకరిస్తున్న దనుటలో సందేహంలేదు. నూతనశీర్షికలకు పుట్టల్లు "ఆంధ్రపత్రిక" నని రుజువు చేసుకొంటున్నది మరొకసారి.

ఎం. శివాజి మోదుకూరు 522321.

క్రికెట్‌లో రాజకీయాలు

ఆర్యా, శ్రీలంకలో భారతదేశం క్రికెట్ ఆటువాడు ఆడిఅపమర్యాదలుగా తిరిగి వచ్చాడు. ముఖ్యంగా ఓటమికి కారణం గ్రూపు రాజకీయాలు. ఆటగాళ్ళని ఎన్నిక చెయ్యడం దగ్గర్నుంచి. ఎన్నికయ్యాక ప్రతిభ వున్న ఆడకపోవడం జరుగుతోంది.

ప్రపంచంలో ఒక్క ఇంగ్లాండులో మినహా ఎక్కడా న్యాయమైన అంపైరింగ్ లేదు. పైగా శ్రీలంక పిచ్ సరిగా లేదనే వార్తలు వచ్చాయి. అదే ఓటమికి కారణం అయితే వర్తించేదేమీ లేదు. కాని అదే పిచ్, అంపైరింగ్‌లు శ్రీలంకకు కూడా అమలు జరుగుతోంది. మనదేశం క్రికెట్ జట్టు ముందు ముందు ప్రతిష్ఠ నిలబెట్టాలంటే కపిల్ దేవ్, గవాస్కర్‌లను పూర్తిగా తొలగించాలి వాళ్ళచేత శిక్షణా పాఠశాలలు నిర్వహించి పెట్టాలంటారు అన్నిట్టం చూసుకుని అజారుద్దీన్ ప్రపంచ రికార్డు చేసినా నేడు దీనికాదీన స్థితిలో అంపయ్యాటింగు వుంది ప్రపంచ రికార్డు చేసినంత మాత్రాన అజారుద్దీన్‌ని వుంచాలని లేదు. అలాంటి అసమర్థులను తొలగించాలి. శ్రీలంక ఇటీవల క్రికెట్‌లో ప్రవేశించినా ఆ దేశ ఆటగాళ్ళ ప్రతిభ ప్రశంసనీయమైనది భవిష్యత్‌లో ప్రపంచ విజేతగా పేరొందవచ్చు. (మనదేశంలో లాగా రాజకీయాలు పోటుచేసుకోకుండా వుంటే)

పెమ్మరాజు శ్రీనివాస్, పెమ్మరాజువారి వీధి, అత్తిలి-534 134.

ఏమిటోయ్... ఎదురింటి కమల... తన భర్తని కౌగిలిలో కట్టుకొని ఆడిస్తోందా. అదేలా... ఆడేప్పుడు జీన్సు టీ షర్ట్సు వేస్తుందిగా?... చీరలు ఊసలు కట్టుదుగా

MANI PRASAD

[గత సంచిక తరువాయి]

17 "వ్వ! ఏమిటో... పెద్దిరాజు... ఆ పవిత్రగ్రంథము, తన కొడుకులాగానే భావించుకుని మురిసిపోతున్నాడు సుమా..." అన్నాడు కృష్ణమూర్తి, అర్థ్యాన్ని ప్రకటిస్తూ.

"బాగా చెప్పాడు ఎవడికో పుట్టిన బిడ్డను ఎంత ప్రేమగా చూస్తేమాత్రం తన బిడ్డ అవుతాడుటండీ! తన రక్తాన్ని పంచుకున్న బిడ్డపుడిరే, ఇక ఈ మురిపాలు, ఈ ప్రేమలూ వుంటాయిటండీ ఆ అనామకుడిమీద..." చప్పరించేశాడు అవధాని.

"అయినా ఇదెక్కడి దుర్మార్గం! నవతిరల్లి ఉండవచ్చుకానీ నవతి తండ్రి వుంటాడుటండీ ఎవరికయినా!" అనేసి అదేదో శ్లోకాలా పకపకా నవ్వసాగాడు లోకేశం.

"తన సొంతబిడ్డ కలగగానే. ఇక ఈ బిడ్డను దూరం చేసెయ్యడుటండీ! ఎంతయినా తన బిడ్డతో సమానంగా చూడగలడుటండీ ఆ పరాయివాడిని!" అనుమానాన్ని వ్యక్తంచేశాడు అవధాని.

"ఆ బిడ్డ ఎవరిరక్తాన్ని పంచుకుని పుట్టాడో, ఆ బిడ్డలే, ఆ గుణాలే సంక్రమిస్తాయి ఈ ముసలి ఎంత ఆదర్శధాలాలో పెంచి పెద్దచేద్దామన్నా, అది కుదిరేపనా! నిజం చెప్పాలంటే. ఎదుటివాడు కష్టాలలో ఉన్నప్పుడు, సమస్యలో పతమతములు పోతున్నప్పుడు చూసి ఆనందిద్దామనే మనుష్యులు ఎందరో ఉన్నారు ఈ సమాజంలో. అటువంటివాడు ఆ తండ్రికొడుకులమధ్య అంతరాన్ని సృష్టించదుటండీ! ఆ నవీనాది మనుష్యుకు బాల్యంలోనే గాయంతగిలితే, అతని మనస్సును ఇతడుటు విరిచేసి, వికృతయం చేస్తే' తన తండ్రికి విలువనిస్తాడా! నిర్లక్ష్యం, తలిదండ్రుల, మొండితనం, ఆ బిడ్డను వరించి ఆ తండ్రిని వేధించవూ! ఆ తండ్రికి ఈ బిడ్డ సమస్యగా మారిపోదూ! ఏదో పెద్ద వినయాన్ని, తాను రివెర్సు చేస్తున్నంతగా మదనపడి, హైరానపడసాగాడు అవధాని.

"అవునండోయ్. నిజం చెప్పాడు. ఏదుటివారి జీవితంలో సమస్యవుందా, ఏ లోపం తలెత్తిస్తుందా అని వెయ్యికళ్ళతో వెతికే ప్రబుద్ధులకు ఈ తండ్రికొడుకుల బంధం కనోదంగా మారదుటండీ! వారి మనస్సాక్షిని హరించేసి అశాంతిపాలు చెయ్యడుటండీ. ఊరకం మనుష్యులు..." తన సందేహాన్ని ఉత్సాహంగా చెప్పాడు రాజారావు.

"ఈనాడు జానేదో పనకార్యం చేసానని ఉప్పొంగిపోతున్నా. మరోనాడు ఈ పిలాడు ఆ తండ్రికి మనోవేదనను సృష్టించి, సమస్యగా మారకపోడు," ధాటిలేకుండా అన్నాడు లోకేశం.

"ఏ సమస్య వచ్చినా ఏ బాధవచ్చినా ఎదుర్కోవలసినదీ, అనుభవించవలసినదీ మురళీనేకదా! ఎప్పుడో ఏదో జరుగుతుందని, మనందరం ఊహాగానాలు చేస్తూ, తలబద్దలు కొట్టుకోవటం దేనికిస్తాడు? ఏదైనా ఒక గట్టి నిర్ణయం ఒకవ్యక్తి తీసుకున్నాడంటే దాంలోని పాదకదాధకాలు ఆలోచించే ముందడుగు వేస్తాడు." అన్నాడు రమణమూర్తి

వారందరి సంభాషణ ఆ సంభాషణలోని సారాంశం తన జీవితానికి అన్వయించుకుని క్రుంగిపోయ్యాడు రోహిత్. తన కొలీగ్స్ మాటలు రోహిత్ గుండెలో సమ్మెటలోటులయ్యాయి. అతని కన్నులముందు... రత్నాదేవి, ఆ నవీనిద్ద స్థానాన... దిన్నూ... కడుణా గిరగిరా తిరగసాగాడు.

ఆ తర్వ అతని హృదయంలో ఎన్నడూ జానవుభవించని ఆలజడిని, కల్లోలాన్ని లేవనిచింది

"రోహిత్‌గారూ, మీరేం మాట్లాడటం లేదేమిటి?" అనడిగాడు రాజారావు.

"వింటున్నాను. మీ మాటలను..." అని ఒక్కమాటమాత్రం అనగలిగాడు రోహిత్.

విచిత్రంగా తనవంకే చూస్తున్న రాజారావును చూసి. అతి బలవంతాన తన పెదవులమీదకు మందహాసాన్ని ఎబుళ్ళు తెచ్చుకున్నాడు.

"ఏమో బాబూ, మురళి రత్నాదేవిని పెళ్ళాడి, ఎవరికో పుట్టిన బిడ్డ బాధ్యతను స్వీకరించడం.. ఓహ్! అ అలోచనే, భరించలేనట్లుగా వున్నది నాకయితే ఇతరుపుడుపుడు చేతులో నలిగి, గర్భవతి అయిన 'అమెను పెళ్ళాడేసుకున్న ఈ ఆదర్శం ఈ త్యాగం మరో కలకాలం నిలవవు తనకుమారుడే తన భార్యను వరాయివుడుపుడు అనుభవించాడంటే... ఆ ఊహే భరింపశక్యంకాదు, ఏ మనోవాదికయినా, కుక్కముట్టిన విస్తరిలో, తిరిగి వడ్డించుకుంటారా ఎవరయినా?" అవేశంగా అన్నాడు పెళ్ళికాని యువకుడైన భార్గవ.

భార్గవ మాట

గుడివాడ డివిజన్ ముదుగు పారుదల శాఖలో అవినీతి?

బంటుమిల్లి, అక్టోబరు 8: గుడివాడ డివిజన్ ముదుగు పిటిపాడుల శాఖలోని అధికార్లు కంట్రాక్టర్లతో చేతులు కలిపి సుమారు రు. 10 లక్షలమేరకు అక్రమ పద్ధతులద్వారా బిలులుస్వాహా చేసి తద్వారా రైతాంగం అనేక వ్యయ ప్రయాసలతో పండిస్తున్న పంటను ముదుగునీటిపాలు చేయడానికి కారకులవుతున్నారని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ బొల్లా వెంకన్న ఆరోపించారు.

ప్రతి ఏటా ప్రభుత్వం ముదుగునీటి పారుదల శాఖకు కేటాయించే నిధులనుండి గుడివాడ డ్రైయినేజి డివిజన్‌కు రు. 12 లక్షలు మంజూరుచేయడం జరుగుతోందని, ఈ ఏడాది అన్ని ముదుగుకాల్వలలో సకాలంలో పూడిక, తవ్వకం జరపనందున ముదుగు పాడులకు గుర్రపుడెక్కా తూడు తదితర నీటి మొక్కలు అవరోధం కలిగిస్తున్నవనే నెపంమీద రు. 10 లక్షలు పౌర్జీ పద్ధతుల ద్వారా నామినేషన్ పద్ధతిలో పనులు చేసేవిధంగా ఒక పథకం రూపొందించారని, ఇందువల్ల కాంట్రాక్టర్లు పర్సంటేజీలు, కొంతమంది నీటి పారుదల శాఖ అధికారులు లబ్ధిపొందే అవకాశమున్నదని ఆయన విమర్శించారు.

కైకలూరు, బంటుమిల్లి ప్రాంతాలకు వస్తుంటే ముదుగునీటి కాలువలలో కలుపు పెరగడం అంత ఉధృత స్థాయిలో లేదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శ్రీ వెంకన్న ముదుగునీటి పారుదల శాఖ ఉన్నతాధికార్లు జిల్లాకలెక్టరుతో ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. (క)

ట్రాన్సిస్టర్లు, సైకిలు దొంగ అరెస్టు

నూజివీడు, అక్టోబరు 8: ఈ ఏడు గత ఏప్రిల్‌నెలలో స్థానిక పత్రికా విలేకరి యింట్లోని ట్రాన్సిస్టర్లను, ఇక్కడికి సమీపంలోని అక్కిరెడ్డిగూడెంలో ఒక ట్రాన్సిస్టరును, రమణక్క పేటలో ఒక సైకిలును దొంగిలించిన నేరానికి తిరువూరు జస్టాండు వద్ద తిరుగాడుతుండగా నూజివీడు ఎస్. ఐ. శ్రీ యం. దాస్ అక్కిరెడ్డిగూడెంకు చెందిన కాటూరుపెదకాపు అనునతన్ని అరెస్టు చేసి దొంగిలించిన సైకిళ్లను సమీపంలోని సాధీన పరచుకున్నారు. కేసు విచారణలో వుంది. (క)

బాలిక మానభంగం

నూజివీడు, అక్టోబరు 8: కర్నాటి బుజ్జి (16) అను బాలిక ఆగిరిపల్లికి సమీపంలోని వడ్లమాను గ్రామంలోని తన మేనమామ యింటికి చుట్టం చూపుగా నూజివీడు నుండి వెళ్లింది. ఆ మేనమామ జలసూత్రం తిరువతి వెంకయ్యలో తిరిగే తల్లి బోయిన పాంబయ్య (20) ఈ అమ్మాయిని రాత్రి ఒంటిగంట ప్రాంతంలో మానభంగంచేసి పారిపోయినట్లు నూజివీడు పోలీసులు తెలిపారు.

నూజివీడు డి. యస్. పి. శ్రీ ఆర్. పి. రాజు వ్యాపకీణలో సి. ఐ శ్రీ సి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో యస్. ఐ. శ్రీ యం. దాస్ దర్యాప్తు చేస్తున్నారు.

నూజివీడు-హైదరాబాద్ బస్

నూజివీడు, అక్టోబరు 8: ఇటీవలి రాజా తెలియచేశారు.

వరకు నూజివీడు నుండి కాకినాడ వరకు వయా పత్తుపల్లి, అబ్బాయిపేటల మీదుగా ప్రయోగాత్మకంగా స్థానిక ఆర్. టి. సి. డిపోవారు నడిపిన బస్సుకు ప్రయాణీకుల నుండి రావలసిన కనీస ఆదాయం 60 శాతం వుండవలసివుండగా, అది 60 శాతానికి పడిపోవటం వలన తిరిగి అదే పద్ధతిన యథా ప్రకారంగా నూజివీడు నుండి వయా యేలూరు, రావులపాలెం మీదుగా యీ నెల 1 నుండి నడుపుతున్నట్లు డిపో మేనేజరు శ్రీ రామచంద్ర రాజా తెలిపారు. నూజివీడునుండి పోతురెడ్డి పల్లి మీదుగా నుంకొల్లుపాడుకు నడుస్తున్న బస్సును యీ నెల 1 నుండి వయా అన్నవరం, కుక్కలగూడెం మీదుగా ముక్కొల్లుపాడుకు నడుపుట ప్రారంభించడమైనదన్నారు.

యీ నెల 1 నుండి నూజివీడు నుండి మరొక బస్సును విజయవాడ మీదుగా హైదరాబాదుకు ఉదయం గం. 8 30 కి ప్రయోగాత్మకంగా నడుపుతున్నట్లు శ్రీ రాజా తెలియచేశారు.

తల్లూలనుండి హైదరాబాదుకు, హైదరాబాదునుండి తల్లూలకు నడిచే బస్సులు వచ్చుటకు, బయలు దేరుటకు అడ్డాలు, టాక్సీలకుగాను ఇంకా అనేక వ్యయ, ప్రయాసల వారినుండి ప్రయాణీకులను తప్పించుటకు గాను హైదరాబాదులో 19 పాయింటును యిచ్చినట్లు చేసిన సంగతి తెలిసినదే.

కాని యీ సౌకర్యం నూజివీడునుండి హైదరాబాదుకు నడిచే బస్సుకు లేక పోవటంతో ప్రజలు నిరాశ చెందారు. డి. యం. శ్రీ రామచంద్రరాజాను కలసి మాట్లాడినప్పుడు ఆ 19 పాయింట్లను నూజివీడు బస్సు కాకే ఉత్తరువులు వాంతవరకు లేవని అట్టి ఉత్తరువులు పై అధికారులనుండి రావటంతోటే అవి కూడా అయా పాయింట్లనుకాకే యేర్పాట్లు చేయగలమన్నారు. సంబంధిత ఆర్. టి. సి. అధికారులు ఈ విషయంగా సత్వర ఉత్తరువులు జారీ చేయగలరని ప్రజలు ఆశిస్తున్నారు. (క)

నూజివీడు-హైదరాబాద్ బస్

చిరంజీవుల పథకం ఆచరణసాధ్యమవుతుందా?

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, అక్టోబరు 8: గాంధిజయంతి నాడు ఎంతో ఆర్భాటంతో ప్రారంభించిన "తెలుగు చిరంజీవుల సుస్థిరవం" పథకం ఆచరణ సాధ్యంకాకపోవచ్చని విలువుడు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు మధ్యాహ్న భోజనపథకంలో వంటవార్ని బాధ్యతను స్వీకరించిన ఉపాధ్యాయులు ఇక కాంపౌండర్ పని చేయవలసి వస్తుందనియాందోళనను వ్యక్తంచేస్తున్నారు మధ్యాహ్న భోజనపథకం వలె ఇది గూడా విఫలం చెందవచ్చని అనుమానాలను వెలిబుచ్చుతున్నారు.

ప్రజా ప్రతినిధులు ఆర్భాటంగా పథకాన్ని ప్రారంభించినప్పటికీ ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పెద్దగా ఆసక్తిని చూపడంలేదు. ఈ పథకంలో ముఖ్యంగా ప్రథమ చికిత్సలోపాటు చిన్న చిన్న రోగాలకు అవసరమైన మందులను ఉపాధ్యాయులే ఇవ్వాలి. ఎన్నో సౌకర్యాలు కల్గిన ప్రభుత్వ ఆసుపత్రులలోనే వైద్య సౌకర్యాలు కడుపవుతున్న రోజులలో ఇక పాఠశాలలో లభింపజేయవని ఆశించడం దురాశ కాగలదు.

విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులను పత్రకంగా తయారు చేయడం జరగని రోజులలో ప్రతి విద్యార్థికి దాదాపు 25 పేజీలు గల ఆరోగ్య వివేదికను తయారు చేయడం వందకు పైగా గల కాలమలను పూర్తి చేయడం ఆచరణ సాధ్యంకాక పోవచ్చని విలువుడు భావిస్తున్నాడు.

విద్యార్థులందరికీ సంవత్సరానికి రెండు పర్యాయములు వైద్య పరీక్ష చేయాల వనడం మన వైద్య శాఖకు ఉన్నట్లు కనిపించడంలేదు. ప్రస్తుత పథకం ప్రకారం ప్రభుత్వ వైద్యులు వారానికి రెండు రోజులు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యాన్ని పరీక్షించాలి.

ఉన్నత పాఠశాల కళాశాలల్లో సహితం విద్యార్థులనుండి ఆరోగ్య పరీక్ష కొరకై దుసుం వసూలు చేయడం జరుగుతున్నదని, సంవత్సరం వివరాలో ఒక వైద్యుడువచ్చి ఒకేరోజులో వేలాదిమంది విద్యార్థులకు వైద్యపరీక్ష చేసినట్లు వ్రాస్తుంటాడు.

ప్రస్తుత పథకంగూడా అదే విధంగా యాపొందే అవకాశాలున్నట్లు పలువురు భావిస్తున్నారు.

నూతన విద్యావిధానంపై జాతీయ సదస్సు

గుడివాడ అక్టోబరు 8: నూతన విద్యావిధానంపై 1986 జనవరిలో ఒక జాతీయ సదస్సును విజయవాడలో నిర్వహించాలని "పాప్టో" కార్యనిర్వాహక వర్గ సమావేశం నిశ్చయించింది. ఈ సమావేశాలు ఈ నెల 25 26 తేదీలలో గుడివాడలో జరిగాయి.

స్వాదీనం చేసుకున్న కళాశాలల సిబ్బందికి ఎల్. టి. సి. లు, కళాశాల సర్వీస్ కమీషన్ పే స్కేలుకు, అన్‌ఎయిడెడ్ కళాశాలకు గ్రాంట్ ఇన్‌ఎయిడ్ అమలుపరుస్తూ ఉత్తర్వులు జారీచేసి నందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని సమావేశం అభినందించింది. 50 శాతం పింఛను ప్రయివేట్ కళాశాల సిబ్బందికి వర్తించకుండా చేసే జి. ఓ 309 పరిధినుండి కళాశాల అధ్యాపకులను మినహాయించి ఉత్తర్వులు చేయటంలో జరుగుతున్న జాప్యానికి, కళాశాల అధ్యాపకులకు ప్రొమోషన్లు అమలు చేయనందుకు కలవరం తెలుపుతూ అయా ఉత్తరువులు వెంటనే జారీచేయాలని పాప్టో కార్యవర్గం కోరింది.

కళాశాల అధ్యాపకులకు లాభాత్మక సహాయం 2వ విడత యివ్వాలని కోరింది. ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలసిబ్బందిలో నిరాశ పెడుగుతోందని. దీనిపై తగ్య తీసుకోవాలని మ్యూనుంత్రి, విద్యా మంత్రికి వినతిపత్రం పంపాలని కోరింది.

ఉద్యోగుల భద్రతకు హామీ యిచ్చే విధంగా రాజ్యాంగంలో అధికరణలు 310, 311లను సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా సవరించాలనికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపించడంలేదని తీవ్రంగా ఖండించింది.

ఉద్యోగస్తులు, కార్మికుల ప్రాథమిక హక్కుల పరిరక్షణకు తగిన వ్యవస్థగా జరిగే ఉద్యమంలో పాల్గొనాలని కళాశాల అధ్యాపకులు కార్యవర్గం అభ్యర్థించింది. (క)

ఆలోచన రేకెత్తించిన గాంధీజీ తొలి సమావేశం

గాంధీజీ దక్షిణాఫ్రికానుండి 1915లో భారతదేశానికి వచ్చారు. రాగానే భారత రాజకీయాలలో అగ్రగణ్యుడైన శ్రీ గోపాల కృష్ణ గోఖలే దగ్గరికి వెళ్లి భారతదేశ పరిస్థితులను గురించి తెలుసుకుని వారి కర్తవ్యాన్ని సలహా అడిగినారు.

ఒక సంవత్సరముపాటు ఎక్కడా ఉపన్యాసముగాని, ఏ విషయముపై ప్రకటనగాని చేయవద్దని భారత రాజకీయ పరిస్థితులను తెలుసుకొని, ప్రజలను చూచి వారిని గమనించాలని తదుపరి పరిస్థితులను మదింపు చేసుకొని చేయవలసిన కార్యక్రమాన్ని తానే నిర్ణయించుకోవాలని శ్రీ గోఖలే గాంధీకి సలహాయిచ్చారు. గాంధీ అదేవిధంగా తుచ తప్పకుండా అమలు పరిచారు.

కాశీ విశ్వవిద్యాలయం శంఖుస్థాపనకు వైస్రాయి హార్డింజ్ ప్రభువును మదన్ మోహన్ మాలవ్యా ఆహ్వానించారు. గాంధీని కూడా ఒకరోజున వచ్చి ఉపన్యసించవలసిందిగా మాలవ్యా ఆహ్వానించారు తన గురువు గోఖలే చెప్పిన విధంగా ఆచరించి సంవత్సరం గడువు పూర్తి అగుచుండుటచే గాంధీ మాలవ్యా ఆహ్వానాన్ని అంగీకరించారు. భారతదేశానికి వచ్చిన తదుపరి ప్రప్రథమముగా బహిరంగసభలో గాంధీజీ పాల్గొన్నారు. కాశీపట్నానికి చేరారు. కాశీ విశ్వనాథస్వామిని దర్శనం చేసుకున్నారు. ఆ దేవాలయం చుట్టూ వున్న దుర్వాసన గురించి, గలీజులు చూచి చాలా బాధపడ్డారు. ఒక ప్రక్క దేవుని పవిత్రంగా పూజిస్తూ, మరొకవైపు ఆ పవిత్రమైన దేవాలయ పరిసరాలు దుర్గంధపూరితంగా ఉండి అనారోగ్యాన్ని కల్గించే విధంగా వుండటం తీవ్రంగా విరక్తిస్తూ, పారిశుధ్యాన్ని గురించి హెచ్చరిక చేశారు.

1916 ఫిబ్రవరిలో వైస్రాయి హార్డింజ్ ప్రభువు కాశీపట్నాన్ని సందర్శించగా కనీసపు ఎరుగని విధంగా భద్రతా ఏర్పాట్లుచేశారు పవిత్రవాతావరణలో బాంబులు విసురుతారనే పుకార్లతో వేలాది రక్షకభటులు దారి పొడుగునా, పట్టణమంతా కావలాకాశారు. ఆ భద్రతా ఏర్పాటు చూసి గాంధీ, నివ్వెరపోయారు. పరిపాలన చేసేవారికి అసలు భయమెందుకు? అల్పసంఖ్యాకులు లేనివారు ఎంతకాలమని పరిపాలిస్తారు? అని వ్యాఖ్యానించారు.

వైస్రాయిగారు వస్తున్నారని సభను కోలాహలమానంగా అలంకరణ చేశారు. సంస్థానాధీశులు గర్భవతిగా అరణములతో అపాదమస్తకము ధరించి కనులను మిరుమిటు కొలిపేటట్లు పలను అలంకరించారు. గాంధీజీ మనసు కలతచెందింది మదనమోహన్ మాలవ్యాతో "మీరు మీ ఆభరణములను విసర్జించి వీటిని పేద ప్రజానీకముకొక్క సంపదగా భావించనంతవరకు ఈ దేశానికి లాభము చేకూరదని" గాంధీజీ నిర్మొహమాటంగా హెచ్చరిక చేశారు. "స్వదేశ సంస్థానాలలోగాని, బ్రిటీషు ఇండియాలోగాని ఎవ్వరైనా పెద్ద రాజభవనములు నిర్మించుకొన్నారని విన్నచో నా హృదయము విలవిలయను, వాటి నిర్మాణమునకు అగు డబ్బు అంతయూ పేదప్రజలనుండి బ్రోగుచేసిన దేకదా అని నేను అలోచింతును" అని గాంధీజీ అన్నారు. సంస్థానాధీశులలో తీవ్రసంచలనం కల్గినది. పలికులకు ఆశ్చర్యము కల్గించింది. తదివ్యక్తి గాంధీ నాలుక పలికినటుల తదుపరి విజయము అయినది. సంస్థానాలు భారతయూనియన్‌లో విలీనం కావడం వారి ఆస్తులు ప్రభుత్వ పరంకావడం, చివరకు రాజరికాలు అంధ చేయడం జరిగింది. వారి సంపదలను ప్రజలు అనుభవించుచున్నారు.

"ఆంగ్లేయులిచట పాలకులై యుండగా దేశమెన్నటికీ ఉద్ధరించబడదు. వారిచట నుండి వెడలిపోవలసినదే" అని వారితో చెప్పుటకు వేనేన్నడునూ వెనుకాడను. ఈ ధృఢ సంకల్పాన్ని పరార్థించుకొనుటలో ప్రాణార్పణ చేయవలసి వచ్చినచో వేనం దులకు సంతోషమను" అని గాంధీజీ అన్న మాటలను విన్న పలికులు వారి ధైర్యమును పెంచుకున్నారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బహిరంగంగా, నిర్మొహమాటంగా, గట్టిగా మాటాడినమొదటివ్యక్తి గాంధీయే. ఇది గాంధీ మొదటిఉపన్యాసమే. అయన ఆశయం, సంకల్పం ఎంత గొప్పదో వాటిని సాధించడానికి కూడా అంతే మహత్తరమైన పద్ధతిని అనుసరిస్తుంటారు. సత్యము అహింస, ధర్మసూత్రాలనుపరించి సత్య గ్రహమును లోకోత్తర మహత్తర పద్ధతిలో భారత స్వాతంత్ర్య పోరాటాలను నడిపించి, రవి అస్తమించిన సామ్రాజ్యాన్ని ఎదిరించి బ్రిటిష్‌వారిని భారతదేశాన్నుండి వెడలగొట్టి భారతదేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన మహోత్తమైన నాయకుడు గాంధీ.

"మన భారతదేశము పేరు నాయకత్వంలో ప్రముఖమైనది. హింసాపారుష్యతకు మనదేశంలో ఏ మాత్రము చోటీయవలదని నేను మిమ్ములను అర్థించుచున్నాను. పాలకులకు మీద చెప్పవలసిన మాటలను బాహాటికము లేకుండా స్పష్టముగా చెప్పి చేయుడు, మీ మాటలు వారికి రుచించక, వారి వలన మీకేదైనా కష్టములు కలిగినచో వాటిని ఆనందముగా అనుభవించునట్లు తయారుకండు వారి నెన్నడు దూషింపనద్దు. వరదోషులు పలుకకుడు" అని గాంధీ పలలో చెప్పెను.

విప్లవకాండల దేశభక్తివల్ల అపారమైన గౌరవము ఉన్నది. దేశంకొరకు వాటి ప్రాణాన్యాం చేయుట హర్షనీయమైనదని కాని వారి హింసాత్మకదర్యలు సమర్థనీయం కాదని విప్లవకారులకు హెచ్చరిక చేశారు.

ఈ ఉపన్యాసము భారత స్వాతంత్ర్య చరిత్రలో మరపురానిది- చరిత్ర సృష్టికి మూలకారణమైనది. భారత రాజకీయ నాయకులలో, కార్యకర్తలలోఆలోచనలను రేకెత్తించింది. మహా ఉద్యమాలకు దారి తీసింది. ప్రజలలో నవ చైతన్యానికి నాంది పలికింది. గాంధీవాణి భారత వాణి అయ్యింది.

—మండలివెంకట కృష్ణారావు

దినఫలం

9-10-1985 బుధవారం — శక సం: 1907 — అశ్వయుజం 17

* మేషం : ఇష్టమున్నా, లేకున్నా ఒకానొక వ్యవహారాన్ని తీర్యం కలిగించుకొంటారు. దవార్జనా నిమిత్తంగా ప్రయాణం చెప్ప వీలున్నది, అధిక వ్యయమూ ఉన్నది.
* వృషభం : వ్యాపారంలో మీ మనోరథం ఈడేరుతుంది, వ్యవహారం మర్యాదస్తుల వలనగాని పరిష్కారం కాదు. పదుకులు పేరరించే నిమిత్తం సమీప ప్రాంతాలకు పోవలసిరావచ్చు
* మిథునం : విశిష్ట వస్తు పేరకరణకు అవకాశమున్నది. మిత్రమండలిలో ఆప్తాగోష్ఠికి అవకాశమున్నది. ఇతరులనుండి రావలసిన సైకం అంది అవసరాలు తీరుతాయి.
* కర్కాటకం : సాటివారో, కావలసినవారో, బంధువులో ఒకానొక విషయాన మిమ్ము ఉపేక్షలుపుతారు. ఆ మాటలకు లోనై ఇబ్బంది కొనితెచ్చుకోకండి.
* సింహం : చిత్తశుద్ధితో మీరు గావించిన ఏ కార్యాలైనా చేజారవు. ఏవాదో జడుపవలసిన పని యింతవరకు నెట్టుకొనివస్తుంది.
* కన్య : ఉద్యోగరీత్యా అనుకూల దినం. మీరు ఆశించిన మిత్రులిగాని, అధికారులిగాని, రాజకీయ నాయకులిగాని కలసికోలేరు.
* తుల : విద్యాన శాస్త్ర విషయాలందు ప్రాపులాలదేవారికి అనుకూలం. వస్తువుల మీద చేసే వృత్తిలో కొంత పెంపు కనిపిస్తుంది. అధిక వ్యయ సూచితం
* వృశ్చికం : ఎవరినో చూడాలని ఎంతోకాలంగా ఉబలాటపడ్డారుగా? ఎట్ట ఎదుటవారే ప్రత్యక్షమవుతారు మీ ఆశయం నెరవేరుతుంది.
* ధనుస్సు : పరాయివారిని నమ్మటం, వారికై శ్రమించటం ఏదో మేలు జరుగుతుందని భావించటం వృధా ప్రయాస. అప్పయినా చెల్లి ఒక కార్యం నెరవేర్చుకోవలసిన సమయం.
* మకరం : శ్రద్ధాసక్తులతో, పట్టుదలతో ఒకానొక కుటుంబ వ్యవహారంలో అనుకూలత సాధిస్తాడు అదాయమూ ఉంటుంది.
* కుంభం : మాటకు విలువ పెరిగి, ఏదో మేలు చేకూరగల అవకాశమున్నది. కూస్తీలయందు కొంత పెంపు కనిపిస్తుంది. దవాదాయం కూడా కద్దు.
* మీనం : వ్యవహారరీత్యా అనుకూలం. వ్యాపారం గత కాలానికన్నా మేలుగా ఉంటుంది. కుటుంబ్యా ప్రస్తావనలో, తర్జనభర్జనలతో దినం గడుస్తుంది గమనించండి.

— విద్వాన్ కోటపత్యరంగయ్యశాస్త్రి

ఆంధ్రపత్రిక పాఠకులకి చక్కటి అవకాశం!

కళ్యాణవేదిక

ఉచిత సమాచారం

మంది స్థితిపరులైన. వయసు 24 సంలు, 5 అ 8 అం. ఎత్తు, ఎర్రని రాయగల వైదికకాల మౌద్గల్య గోత్రానికి చెందిన గ్రాడ్యుయేట్ బ్రాహ్మణ యువకునకు, అదే కులమునకుచెందిన గుణవతి అందమైన వధువరి. అందమైన గ్రాడ్యుయేట్ లేదా కనీసం ఇంటర్ పాసైన వధువు కావలెను. వివాహ విషయములను ప్రదింపకోరదగినవారు, వివరాలతో బాక్సు నెం. 2135 c o ఆంధ్రపత్రిక విజయవాడకు వ్రాయండి.

* * *

ఉత్తమ సాంప్రదాయ, ఆర్యవైశ్యుల కుటుంబము "గ్రంథిలి" గోత్రమునకు చెందిన, అ సిపాస్టులున్న దక్కనీలీలము సంస్కారము కలిగి 26 సం. 6 అ. ఎత్తు B. Com (Hon)., పాసయి మద్రాసు నందు వైశ్యోద్యోగంకలో ఉద్యోగం చేయుచున్న వధునికి. అందమైన వధువు. ఎత్తు పున్న, ఆర్యవైశ్య గౌరవ కుటుంబములకు చెందిన వధువు కావలెను. జాతక, వివరములతో సంప్రదించవలెను బాక్సు నెం. 2136 c o ఆంధ్రపత్రిక, విజయవాడ-3

* * *

బి. కాం. ప్రథమ శ్రేణిలోను తెలుగు, ఇంగ్లీషు టైపురైటింగ్ పాసైన వయస్సు 24 సం॥ఇ ఎత్తు 5'-6" గల్గి వ్యాపారము చేయుచున్న ఎర్రటిఅందమైన ఆర్యవైశ్య వధువుకి ఎసిమిదాయగల్గి, ఉక్కపని ముఖ వర్చస్సుగల అందమైన ఆర్యవైశ్య యువతి వధువుగా కావలెను. స్వగోత్రం పుసలూరి మేనమామ గోత్రం జాలిళ్ళ వివరాలతో సంప్రదించండి బాక్సు నెం 2137, c/o ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

* * *

27 సం॥లు వయస్సు కలిగి, పదవ తరగతి స్థాయి చదువుకల్గి, దాసా ప్రవీణ మరియు టైపురైటింగు. ప్యాసు అయిన కౌశ్యపస గోత్ర అరువేల యోగి బ్రాహ్మణ యువకుడికి, 30 సం. వయస్సు కల్గిన, అగిన విద్యార్థినులకిగి, గవర్నమెంటులోగాని, యే ఇతర ప్రైవేటు సంస్థలలోగాని, స్థిరమైన ఉద్యోగములో వధువు కావలెను. వివరములకు : బాక్సు నెంబరు 2138 c o ఆంధ్రపత్రిక. విజయవాడ-3.

* * *

కులమత ప్రసక్తిలేని 12 సంలు ఒకటాలగల 42 సంలు విద్యురికి వికలతవైనను గొప్పవనమున్న వధువు కావలెను. సొంత రిపేరింగ్‌షాపు వెలకు 800 మంది 800 విన్న సొంతఇల్లు కల్గుకావడం ప్రసక్తిలేదు రిజిష్టర్ పెళ్ళిఇష్టం బాక్సు నెం 2139 c/o ఆంధ్రపత్రిక. విజయవాడ-3

* * *

"ఇంజనీరింగ్ చదువుకున్న 17 సంలగల వయస్సుగల సాంప్రదాయ కుటుంబానికి చెందిన, అందమైన శివకరణాల కుల వధువుకు అదేకులమునకు చెందిన వరుడుకావలెను. స్వగోత్రము శ్రీవత్సస. మేనమామగోత్రము కౌశ్యపస. వరుడు బ్యాంకుఉద్యోగి లేదా టీచరుగానీ అనగలవుంటిది." బాక్సు2140 c/o ఆంధ్రపత్రిక విజయవాడ-3.

* * *

బి.ఏ. చదివిన 30 సంలు వెలనాటి వైదిక భారద్వాజస గోత్ర వధువుకు ఇంటరులేక డిగ్రీ చదివిన ఉద్యోగి లేక విరుద్యోగి అయిన వరుడు కావలెను. ఆస్తి పట్టింపులేదు. సంతానము లేని ద్వితీయ వివాహమైనను అభ్యంతరము లేదు 35 సం॥ఎస్ ఎస్ ఎల్ సి. చదివిన వెలనాటి వైదిక భారద్వాజస గోత్ర వధువుకు ఉద్యోగి లేక వ్యాపారి అయిన వరుడు కావలెను. ద్వితీయ వివాహమైనను పరవాలేదు,బాక్సు నెం.2141 c/o ఆంధ్రపత్రిక. విజయవాడ-3.

* * *

తెలుగు స్కాలర్ కోసమీన బ్రాహ్మణులు, భరద్వాజ గోత్రం. అమ్మాయి బి. ఏ., వయస్సు 31 సం॥రుల 6 అం ఆలిండియా రేడియోలో ఉద్యోగము జీతం 1400/- 36 సం॥లకు మించకుండ వధువు వరుడు ఉద్యోగి మంచి హోదాకల్గి యుండవలెను జాతాలేదంలేదు బాక్సు నెం 2142 c/o ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

జనార్దన్ "కుర్రాళ్ళోయ్.. కుర్రాళ్ళు" రికార్డింగ్

"కుర్రాళ్ళోయ్ - కుర్రాళ్ళు" రికార్డింగ్ దృశ్యం. ప్రక్కన "ఆలాపన" షూటింగ్ ప్రారంభోత్సవంలో యం. వి. రఘు, వంశీ, మోహన్, అమరేంద్రరెడ్డి జనార్దనరెడ్డి జగన్మోహనరెడ్డి.

సెప్టెంబర్ 24 మద్రాసు నగరం పూర్తిగా "బంద్" జరిగినరోజు. శ్రీలంక లోని తమిళులకు పూర్వ న్యాయం జరగాలనే తలంపుతో జరిగిన "బంద్"రోజది. అరోజు ఉదయం 6 గంటలనుంచి సాయంత్రం 6 గంటలవరకూ మద్రాసులో ఎక్కడా ఏదీ కదలలేదు. అయితే యిదే రోజున యువదర్శకుడు వల్లభనేని జనార్దన్ పుట్టారు. జనార్దన్ పుట్టినరోజున జరిగిన మరో విశేషమేమిటంటే "కుర్రాళ్ళోయ్ కుర్రాళ్ళు"చిత్రం పూజ...పాటరికార్డింగ్ జరిగింది.

"కుర్రాళ్ళోయ్ కుర్రాళ్ళు
ఢిల్లీలో బతకేవాళ్ళు
ఉయ్యపోక తరిగి వాళ్ళు
వేసవిలో వేసికలోళ్ళు
వెన్నెలంత చల్లనివాళ్ళు"

గోపి వ్రాసిన యీ పాటను కృష్ణ-తక్కర సంగీత దర్శకత్వంలో రమేష్, ప్రకాశరావు, నాగూర్‌బాబు బృందం పాడగా విజయా గార్డెన్స్ టిల్డ్ థియేటర్‌లో రికార్డ్ చేసారు.

"కాలేజీల్లో చదువుకునే కుర్రాళ్ళ మనస్థత్వాలు... కొంతమంది లెక్చరర్స్ వల్ల కాలేజీలు ఏవిధంగా తయారవుతున్నాయి. కాలేజీల్లో కుర్రాళ్ళని ఉపయోగకరంగా తీర్చిదిద్దుతున్నారా అనే అంశాలపై యీ చిత్రకథ సాగుతుంది. యీ సందర్భంలో "ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ ది యూత్" కాబట్టి యీ చిత్రాన్ని డిసెంబర్‌లోగా పిక్చరైజ్ చేయాలని ప్రయత్నం.

శ్వేతదీప్తి ఇంటర్ నేషనల్ సమర్పణలో అభయ ఆర్ట్స్ నిర్మిస్తున్న యీ చిత్రంలో కాలేజీ లెక్చరర్స్‌గా చంద్రమోహన్-సరిత రెండు ముఖ్యపాత్రలను పోషిస్తున్న యీ చిత్రంలో కుర్రాళ్ళుగా వేటి యువతరం పాల్గొంటారు.

సాయినాథ్ సంభాషణలు సమకూర్చుతున్న యీ చిత్రానికి కథ...చిత్రానువాదం - జనార్దన్, సాయినాథ్; గోపి. కృష్ణ-తక్కర, నవకాంత్ గొంతంరాజు బాబు, రేమ్, ఆర్. యన్ ఆర్, ఎ యన్. ఆర్. ముఖ్య సాంకేతికవర్గం. నిర్మాతలు-వల్లభనేని లక్ష్మీదేవి, రాయపాటి రాజేశ్వరిదేవి.

సినిమా వార్తలు

వంశీ "ఆలాపన" ప్రారంభం

యువదర్శకుడు వంశీ దర్శకత్వం వహిస్తున్న హరితచిత్రవారి "ఆలాపన" సెప్టెంబర్ 25న ఉదయం గం. 8 30 నిలకు జెమినీకి సమీపంలోవున్న "బొటానికల్ గార్డెన్స్"లో షూటింగ్ ప్రారంభమైంది.

ప్రముఖనటి జయసుధ యీ చిత్రానికి కెమెరా స్విచ్ చేయడం ఓ విశేషమైతే నేటి యువతకు నచ్చిన దక్కని నటి సుహాసిని లొకేషన్లకు రావడం మరో ప్రత్యేకం. తొలి షాట్‌ను మోహన్‌పై చిత్రీకరించారు దర్శకుడు వంశీ.

1980లో చేసింది. షూటింగ్‌కు అరకు వెళ్ళినప్పుడు అక్కడి పరిసరాల్ని, ఆ లోయల్ని చూసి వ్రాసిన కథ యిది. "లోయలో ఉష" అని అప్పట్లో కథకు పేరుపెట్టుకున్నాను. యీ కథ యింకా ప్రింట్ కాలేదు. అదే కథను "ఆలాపన"గా తీస్తున్నాను. రెండురోజులపాటు మద్రాసులో షూటింగ్ జరిపి మిగతా చిత్రాన్ని మొత్తం అక్టోబర్ 10 నుంచి నవంబర్ 23 వరకూ అరకులోయలోనే చిత్రీకరణచేస్తాము. "తూర్పువెళ్ళే రైలు" ద్వారా పరిచయం కాబడిన మోహన్‌ని మళ్ళీ యీ చిత్రంతో తెలుగు చిత్రసీమకి తీసుకు వస్తున్నాము" అని అన్నారు వంశీ.

మోహన్ - భాస్య ప్రియ జంటగా నటిస్తున్న యీ చిత్రంలో జె. వి. సోమయాజులు, దేవదాస్ కనకాల, పి. విజయ, యూస్సీ, రాళ్ళపల్లి, సుబ్రహ్మణ్యరావు, ప్రదీప్, దీప, తదితరులు ముఖ్య తారాగణం.

తనికెళ్ళ భరణి-కొంపెల్ల విశ్వం కలిసి సంభాషణలు సాగిస్తున్న యీ చిత్రకథకు ఇళయరాజా, వేటూరి, డా॥ సి. నారాయణరెడ్డి, యం. వి. రమణ, అనిల్ మల్లాడ, కొట్ట భరణి సాంకేతికవర్గం. నిర్వహణ-అల్లారెడ్డి జగన్మోహనరెడ్డి. నిర్మాత పెళ్ళకూరు అమరేంద్రరెడ్డి.

జగన్

జ్యోతిష్య శాస్త్రనేత్ర సలహా సమాధానాలకు ప్రశ్న పంపువారు జతపరచవలసిన కూపన్

జనన తేది సమయం
ఇష్ట ప్రశ్నలు
జనకాల

దా. మి. ఎం. షె. లో.

ప్రశ్న :

పేరు :

ఊరు :

జగ్‌మోహన్‌కు సుప్రీంకోర్టు మందలింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 8: బహదూర్ షా జఫర్ మార్గ్‌లోని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ వార్తా పత్రికలకు చెందిన భవనాన్ని ఎగగొట్టాలని ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ జారీచేసిన నోటీసు రాజకీయ దురుద్దేశంతో ఏకపక్షంగా రాజ్యాంగంలోని 14 అధికరణకు విరుద్ధంగా ఉందని నిన్న సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

ఎక్స్‌ప్రెస్ వార్తాపత్రికల పెర్సిపేట్ లిమిటెడ్ మరికొందరు దాఖలుచేసిన రిట్ పిటిషన్‌లను అంగీకరిస్తూ అప్పటి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ జగ్‌మోహన్ వార్తాపత్రిక యాజమాన్యానికి అప్పగించిన భవనంలోకి ప్రవేశించి పడగొట్టామని భయపెడుతూ నోటీసులుజారీచేయడంలో అమిత ఆసక్తి కనబరచినందుకు సుప్రీంకోర్టు ఆయనను మందలించింది.

శ్రీ జగ్‌మోహన్ భారత ప్రభుత్వ అధికారాలను, గృహ వసతి పనుల మంత్రిత్వ శాఖ అధికారాలకంటే ఎక్కువ అధికారాలను ఆపాదించుకొన్నారు. ఆయన వ్యవహారం సాధారణ పరిపాలనా స్థాయికి తగిట్లుగాలేదని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

శ్రీ జగ్‌మోహన్ వత్తిడివల్లనే ఆయా అధికారులు నోటీసులు జారీ చేశారని సుప్రీంకోర్టు భావించింది.

తమ తీర్పును స్పష్టంగా చెప్తూ న్యాయమూర్తులు శ్రీ ఎంక్ట్రామన్ శ్రీ మిశ్రాలు రాజ్యాంగంలో 19 (1) (ఎ) అధికరణ క్రింద గల వక్తా స్వేచ్ఛ హామీని ఉల్లంఘించింది లేనిదీ తమ అభిప్రాయం తెలుపలేదు.

భవనాన్నికట్టడాలు వ్యాపారంచేసుకునే హక్కు రాజ్యాంగంలోని 19(1)ఎ లేక 19 (1)(జి)అధికరణలకు ఉల్లంఘనేనని తీరాలేదని, అట్టిదని తీసుకున్న వారికి ఆ పత్రాల నుండి సివిల్ హక్కుగా లభించినదిగాన సాధారణ సివిల్ విధానంలోనే విచారణ జరపవలసిందని యిచ్చుపుడు న్యాయమూర్తులు పేర్కొన్నారు.

తమ ప్రధాన తీర్పులో న్యాయమూర్తి శ్రీ సేన్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గొంటెనులమూలనే ఉద్దేశ్యంతో నోటీసులు జారీ అయినవనీ, అందువలన నూటిగానూ అతి సమీపంలోనూ పత్రికా స్వేచ్ఛను నష్టపర్చినట్లేనని అ విధంగా రాజ్యాంగంలోని 19 (1) (ఎ) 14 అధికరణలను ఉల్లంఘించారని పేర్కొన్నారు.

అత్తిలిలో గాంధి జయంతి

అత్తిలి, అక్టోబరు 8: గాంధిజయంతి సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో రీడర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో అత్తిలి ఆంధ్రాబ్యాంకు మేనేజరు శ్రీ ఎ తిరహోత్రరాజు అధ్యక్షతన సభ జరిగింది. సభను శ్రీ పిమ్మరాజు వాసిరాజు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు మేనేజరు శ్రీ ఎ అరుణ్‌కుమార్ విచ్చేశారు. శ్రీ డి వి. వెంకటరత్నం ఆధ్వర్యంలో యూకో బ్యాంకు ఉద్యోగులు క్విజ్ మాస్టర్‌గా వినిపించిన డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్రీ పాండురంగారావు వ్యవహరించారు. శ్రీ ఎం తమ్మయ్య హనుమంతరావులు ప్రసంగించారు. శ్రీ వెంకటరత్నం గాంధిజీపై గానంచేయగా, ఎలుపుడు గాంధీ ఆశయాల గురించి మాట్లాడారు.

దుకాణ గుమస్తాల సంఘ కార్యవర్గం

గుమస్తా వర్కర్ల సంఘఆధ్వర్యంలో స్థానిక గాంధీ బజారులో మాజీ మంత్రి శ్రీ ఇందుకూరి రామకృష్ణంరాజు అధ్యక్షతన గాంధి జయంతోత్సవ సభ జరిగింది. శ్రీ బండి చిన సుబ్బారావు, కొత్తపల్లి దిర్మారావు కాటూరి నూకన్న, ప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

అనంతరం షాపు గుమస్తా వర్కర్ల నూతన కార్యవర్గానికి గౌరవ అధ్యక్షులుగా బైపు వీరాస్వామి, అధ్యక్షులుగా లోకం సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా జి వి. సత్యనారాయణ, పెద్దిరెడ్డి అంజిగాడులు, కార్యదర్శిగా బండి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి, కోశాధికారులుగా యెర్లపల్లి దర్శారావు బడేటి దుర్గారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (క)

బాలసింగం దేశ బహిష్కరణ ఉపసంహరణ

మద్రాసు అక్టోబరు 8: ఈలం వాయుజుడు శ్రీ ఎ. ఎస్. బాలసింగం దేశ బహిష్కరణ ఉత్తరువును భారత ప్రభుత్వం ఉపసంహరించుకున్నదని (ఎల్. టి. టి. ఇ.) వర్గాల నిన్న తెలిపాయి.

ఎల్. టి. టి. ఇ. అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తుండే శ్రీ బాలసింగం నిన్న ఉదయం లండన్ నుండి భారత్‌కి బయలు దేరారని ఎల్ టి. టి. ఇ. పత్యుడు శ్రీ శక్తి లండన్ నుండి టెలిఫోన్ ద్వారా పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు.

శ్రీ బాలసింగం నేడు మద్రాసుకు గానీ, ఢిల్లీకి గాని రాగలరు.

తంపు సంప్రదింపులు, భగ్నమైన దరిమిలా మరో యుద్ధం ఈలం త్రీయాలిలోపాటు శ్రీ బాలసింగంని భారత్ నుండి బహిష్కరించారు.

పార్కింగ్ ఫీజు చట్టవిరుద్ధం

హైదరాబాద్, అక్టోబరు8, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని రకాల వాహనాలపైన పార్కింగ్ రుసుంవసూలు చేయడానికి ఎలాంటి అధికారం లేదని అది చట్ట విరుద్ధమని, చెల్లదని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వై. వి. అజనేయులు నిన్న కొట్టివేశారు

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో మెయిన్ రోడ్లపై పార్కుచేసే కార్లు, స్కూటర్లు, త్రిచక్రీలపై, వైకిళ్ళ యజమానులంచి పార్కింగ్ ఫీజు వసూలు చేయడం జరుగుతోందని ప్రజలకు తెలియజేస్తూ 1985 జూన్ 20 న హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జారీచేసిన పత్రికా ప్రకటనను సవాలు చేస్తూ కాంగ్రెసు(ఐ) శాసనసభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి ఒక దుకాణదారు దాఖలు చేసిన రెండు రిట్ పిటిషన్లను న్యాయమూర్తిఅనుమతించారు

ఈ వాహనాల యజమానులకు హైదరాబాద్ కార్పొరేషన్ చేస్తున్న సేవ ఏమీ లేనందున, ఈ పార్కింగ్ ఫీజు వసూలు చేయడం చెల్లదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం నిబంధనలుకాని, బైలాలుకాని పార్కింగ్ ఫీజు వసూలుకు అవకాశం కల్పించలేదని న్యాయమూర్తి అన్నారు

1985 జూలై 1న కార్పొరేషన్ తొలిసారిగా అబిడ్స్‌రోడ్డులో వాడ్కుచేసే వాహనాలపై పార్కింగ్‌రుసుం వసూలు పద్ధతి ప్రవేశపెట్టింది.

న్యూస్ ప్రింటు విధాన ప్రకటనకు ఐ. ఈ. ఎస్. ఎస్. విజ్ఞప్తి

న్యూఢిల్లీ అక్టోబరు 8: న్యూస్ ప్రింటు విధానాన్ని ప్రకటించటంలో తొమ్మిదేళ్ల తీవ్ర ఆందోళనను భారతీయ, తూర్పు దేశాల వార్తాపత్రికల సమాఖ్య (ఐ ఈ ఎస్ ఎస్) అధ్యక్షులు శ్రీ దాబుదేవ్‌రే నిన్న వ్యక్తంచేస్తూ దానిని ప్రభుత్వం వెంటనేప్రకటించాలని కోరారు.

ఒక విధానం లేనందువల్ల ప్రభుత్వం అడ్‌హాక్ అడ్వాన్సులు యిస్తూండటంచేత వార్తాపత్రికల ఉత్పత్తి, పరకాలకు తీవ్ర సమస్య అయిందని శ్రీ రే నిన్న ఒక ప్రకటనలో అన్నారు

వార్తాపత్రికల ఉత్పత్తికి నష్టం జరుగకుండేందుకు విధానాన్ని వెంటనే ప్రకటించాలని ఆ ప్రకటనద్వారా ప్రభుత్వానికి అయన విజ్ఞప్తిచేశారు

అత్తిలిలో తె. దే. కమిటి

అత్తిలి, అక్టోబరు 8: అత్తిలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా శ్రీ కందుల శ్రీరామమూర్తి ఉపాధ్యక్షులుగా శ్రీ వంకు సత్యనారాయణ కార్యదర్శి కోశాధికారులుగా శ్రీ ఎ. సత్యనారాయణ, శ్రీ యిడ్లపల్లి సత్యనారాయణలు ఎన్నుకోబడ్డారు స్థానిక ఎం.ఎల్.ఎ. శ్రీ తనకలరాజు పార్టీ ఎన్నికల పరిశీలకులు శ్రీ కోనూరి జగన్నాధాచార్యులు, శ్రీ జగన్నాధరాజుల ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది.

పిప్పర గ్రంథాలయానికి ఆధ్యాత్మిక పుస్తకాలు

పిప్పర శాఖ గ్రంథాలయంలో కడపల తిరుపతి దేవస్థానంవారు ఉచితంగా ఇచ్చిన ఆధ్యాత్మిక పుస్తకాలను శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి అవిష్కరించారు. సభకు స్టేట్‌బ్యాంకు మేనేజరు శ్రీ సంపత్ కుమార్ అధ్యక్షులు అధ్యక్షత వహించారు దాట్లకు కె సీతారామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీ దండు సూర్యనారాయణ రాజు ఆర్థిక సహాయంతో వర్మకల్ పోటీలలో విజేతలకు బహుమతులిచ్చారు. గాంధీ లాల్‌బహదూర్‌శాస్త్రిల గురించి ప్రసంగించారు గ్రంథాలయాధికారి శ్రీ ఎం వి. గోపాలరాజు వందన సమర్పణ చేశారు.

అభ్యుదయ యువజన సంఘ కార్యవర్గం

అత్తిలిలోని బోయలువారిపాలెంలోగల అభ్యుదయ యువజన సంఘ నూతన కార్యవర్గానికి దింతపల్లి వీరాస్వామి అధ్యక్షుడుగాను బొంతు అప్పారావు ఉపాధ్యక్షుడుగాను, కార్యదర్శి సహాయ కార్యదర్శులుగా కట్టా వేంకటేశ్వర్లు బొక్కా భాస్కరరావులు కోశాధికారులుగా బొంతు నాగారావులు ఎన్నికయ్యారు.

పయోజన కేంద్రాలు

స్థానిక డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రామన్నపేట శ్రీ వెంకటేశ్వరస్వామి గుడివద్ద పయోజనవిద్యా కేంద్రాలను పాలకవర్గ అధ్యక్షులు శ్రీ వి వెంకన్న ప్రారంభోత్సవం చేశారు నరసింహమూర్తి వంగా మారియ్య ఎం. సూర్యనారాయణలు ప్రసంగించారు వెంకన్న పయోజనులకు ఎలకలను పంచిపెట్టారు

కోమ్మరు కాంగ్రెస్ కమిటి

అత్తిలి అక్టోబరు 8. ఇక్కడికి సమీపంలోని కోమ్మరు కాంగ్రెస్ (ఐ) గ్రామశాఖ అధ్యక్షుడిగా శ్రీ మంతెన వెంకటరామరాజు, కార్యదర్శిగా శ్రీలంక పల్లి జీవన్‌కెలాస్ ఉపాధ్యక్షులుగా శ్రీ ఇంరే ఇమాంపేట కోశాధికారిగా శ్రీ గుడిమెట్ల సత్తిరెడ్డిలు ఎన్నికయ్యారు (క)

మృతుల సంఖ్య పెరుగుదల

గౌహతి, అక్టోబరు 8: నిన్నటి రైలు ఢీ- ఐదు ఢీకొన్న ప్రమాదంలో మృతుల సంఖ్య 24కు పెరిగింది గాయాలపల్లి ఆసుపత్రిలో నేడు ఆదివారుగుడు మృతి చెందాడు.

గాయపడిన పెక్కుమంది పరిస్థితి విషమంగానే ఉంది కారణాలు తెలియాల్సి ఉన్నప్పటికీ ఎక్స్‌ప్రెసు నిన్న ఢీకొన్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది.



విజయవాడ కాస్మో జవహర్ ఆడిటోరియం లయనెస్ క్లబ్ ద్వితీయవార్షికోత్సవంలో జిల్లాక్లబ్ ప్రెసిడెంటు దర్శకుడు కె రాంబాబుకు బహుమతి ప్రదానం చేస్తున్నప్పటి దృశ్యం. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీమతి రేగుల లీలాప్రసాద్, శ్రీమతి సర్రా ఉషారాణిలను కూడా ఫోటోలో చూడవచ్చు

పోరు విరమణ పరిశీలన కమిటీ విస్తరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 8: శ్రీలంకలో కాల్పుల విరమణ ఎట్టిట్టంగా అమలు చేయడానికి చర్యలను గురించి, కాల్పుల విరమణ పర్యవేక్షణ సమస్యను గురించి శ్రీలంక తమిళ ప్రతినిధులు నిన్న రెండవ రోజుగా విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ రాయ్‌తో చర్చలు కొనసాగించారు

శ్రీలంకలో తమిళుల సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని గురించి కూడా వీరు చర్చించారు.

ఇది ఇలా వుండగా శ్రీలంకలో కాల్పుల విరమణ పర్యవేక్షణ కమిటిని విస్తృతం చేయాలని ఈలం జాతీయ విమోచన ఫ్రంట్ కోర్కెకు శ్రీలంక నిన్న అంగీకరించినట్లు తెలియజేయబడింది

నిన్నటి చర్చల్లో ఈలంవర్గాలు ముప్పాయిదా సత్రంపై చర్యకు వ్యతిరేకించి తమ నాలుగు కోర్కెలను శ్రీలంక అమోదించాలని పట్టుబట్టింది

తమిళులందరికీ పౌరసత్వం హక్కు స్వయం కర్ణయ హక్కు మొదలయినవి వీరి కోర్కెలలో వున్నాయి.

ఐ. ఏ. ఎస్. అధికారి ఇంట ఆదాయానికి మించిన ఆస్తుల పట్టివేత

హైదరాబాద్ అక్టోబరు 8. సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారి, అయన బంధువుల ఇండ్లపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు జరిపి లక్షలాది రూపాయల విలువ చేసే బంగారం ఆభరణాలను, ఆస్తులను కనుగొన్నారు

ఈ కేసు దర్యాప్తు జరిగేంతవరకూ అటవీగ్రామీణ అభివృద్ధిశాఖలో సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న ఐ.ఏ.ఎస్ అధికారిని సస్పెండు చేయవలసిందిగా అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు శ్రీదుర్గాకుమార్ ప్రభుత్వానికి లేఖరాశారు

ఆదాయానికిమించి ఈఅధికారికిఆస్తులు వున్నట్లు సమాచారం రాగానే అవినీతి నిరోధకశాఖ అధికారులు హైదరాబాద్‌లోని అయన నివాసం, అల్వాల్, దావమబుదుల ఇండ్లపై ఒకేసారి దాడులు జరిపారు హైదరాబాద్‌లోని విజయనగర్ కాలనీలోయా అధికారి రెండు అంతస్తులమేడ వరంగల్జిల్లా చిట్యాలలోని పొలంలో ఒక ఇలా అంబాసిడర్, మారుతీకారులు, ఒక స్కూటరుకూడా వున్నట్లు అధికారులకనుగొన్నారు

అంతేగాక అయనకు లక్షలాది రూపాయల విలువచేసే బంగారం ఆభరణాలూ, అత్యంత విలువఅయిన వస్తువులూ వున్నట్లు ఈ దాడులలో వెల్లడి అయింది.

ఈ అధికారి తనముగ్గురు కుమార్తెలకు విద్యలనిమిత్తం డబ్బు ఖర్చుచేసి వైభవంగా వివాహాలు చేయడమేగాక రాష్ట్రంలోనూ రాష్ట్రం వెలుపలా తన కుమారుడి చదువులకు కూడా విపరీతంగా డబ్బు ఖర్చు చేసినట్లు శ్రీ సుశీలకుమార్ పోయవాడు ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

పాస్‌పోర్టులు కలిగినవారికి సూచన

విజయవాడ, అక్టోబరు 8: పాతరకం పాస్‌పోర్టు పుస్తకాలను ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినందున పాస్‌పోర్టులు కలిగినవారు తగిన వివరాలు ఫీజు అందచేసి క్రొత్తవాటిని పొందాల్సి వుంటుందని పాస్‌పోర్టు అధికారి శ్రీ డి, అం దూ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్. టి. సి. బస్సు రిక్షాను ఢీకొనగా కార్మికుని మృతి

విజయవాడ అక్టోబరు 8: నాగార్జున యూనివర్సిటి ప్రాంతంలో సోమవారం సాయంత్రం ఆర్ టి. సి బస్సు రిక్షాను ఢీకొనగా రిక్షా కార్మికుడు పొట్టియ్య(80) అక్కడికక్కడే మృతిచెందాడు రిక్షాలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి గాయాలు తగిలాయి మంగళగిరి ఎస్. ఐ శ్రీ జగ్ జీవన్‌రామ్ దర్యాప్తుచేస్తున్నారు

ఏలేరు రైతులకు నష్టపరిహారం మంజూరు

ఎలూరు, అక్టోబరు 8. విశాఖ జిల్లా కర్మాగారానికి నీటిని సరఫరా చేసే నిమిత్తం నిర్మించబడుతున్న ఏలేరు రిజర్వాయరు క్రింద భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించేందుకు 880 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి శ్రీరామారావు బడ్జెటులో మంజూరు చేశారని రాష్ట్ర ఎక్సయిజ్ శాఖామంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం నిన్నఇక్కడనిలేఖరులకు చెప్పారు. ఈ రిజర్వాయరు, దాని కాలువల నిర్మాణానికి 1600 ఎకరాల భూమిని చిన్న, సన్నకారు రైతులనుండి 1978లో స్వాధీనం చేసుకోవడం జరిగింది అయితే అప్పటి నుండి వారికిపై సాకూడా పరిహారం చెల్లించబడలేదు. తమ నియోజక వర్గానికి చెందిన ఆ రైతులకు ఒక్కసారిగా ఆ మొత్తం చెల్లించడానికి మంజూరు చేసినందుకు ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలిపారు

అనావృష్టి ప్రాంతాలు మంత్రి దర్శన

ఎట్టిపు గోదావరి జిల్లాలో తీవ్ర అనావృష్టికి గురైన మెట్ట గిరిజన ప్రాంతాలలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం నిన్న పర్యటించారు చింతలపూడి ఉట్టాయగూడెం కొయ్యలగూడెం పోలవరం, గోపాలపురం, నల్లజర్ల పంచాయతి సమితులలో మంత్రి పర్యటించినపుడు ఆయా గ్రామాల ప్రజలు ఎండిపోయిన వరి దుబ్బులను పీడలేని చూపులను మంత్రికి చూపించి తమకడవు వివరాలను కాళ్ళకు పరిష్కారం రూపొందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు మంత్రి శ్రీ పద్మనాభం మొదట చింతలపూడి సమితిలో పర్యటన ప్రారంభించి లింగపాలెం పిల్లనప్పుడు చింతలపూడి సమితిలో 80శాతం పరిపక్వత పూర్తిగా ఎండిపోయిందని రంగాపురం మొదలలంపాడు గ్రామాలలో పూర్తిగా ఎండిపోయిందని ఎం. ఎల్ ఏ శ్రీ విద్యాధరరావు వివరించారు బాలవాగు దాటి నుండి నీటిని కలియగూడెం అయ్యవారగూడెం చెరువులకు మళ్ళించాలని సూచించారు

చింతలపూడి సమితిలోని మొత్తం 21 వేల హెక్టార్ల భూమిలో 20 వేల హెక్టారులో సాగుచేయగా 6 వేల హెక్టార్లలో మాత్రమే పెదుకొంచం దాగుంది యిక ముందుకూడా వర్షాలు లేకపోతే ఆ పెదకూడా చేతికి రాకపోగా ఎకువులకు మేత కూడా ఉండదని సమితి అధ్యక్షులు శ్రీ మండలపు సత్యనారాయణ పేర్కొన్నారు. కే గోపవరం గ్రామంలో సగానికి సగం నీరు లగ్గిపోయిన సామూహిక బావులని మంత్రి సందర్శించారు. ఇంకా కోలవరం సమితిలో పూర్తిగా ఎండిపోయిన పిండరం బొట్టూడుపాడు, గుండిగూడెం, పీ మోలు కొప్పూడు గ్రామాలలో ఎండిపోయిన చెరువులను మంత్రి చూచారు ఎం ఎల్ ఏలు సర్వశ్రీ కె.వివేకానంద, కృష్ణదాసు, శ్రీనివాసరావు సమితి అధ్యక్షులు జాన్ అల్లూరి సత్యరాయుడు ప్రభృతులు స్థానిక సమస్యలను మంత్రికి తెలియజేశారు. (వి)

పెద్దాపురం జివితబీమా అధికారిచే రు. 1కోటి వ్యాపారం

కాకినాడ, అక్టోబరు 8: శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్నం. తూర్పు గోదావరి జిల్లాలతో కలిపి మొత్తం ఏడాం డివిజన్‌లో నెట్టెంటు 30 వ తేదీతో ముగిసిన మొదటి అర్థసంవత్సరాలోను పెద్దాపురం జీవితబీమా సంస్థ అభివృద్ధి అధికారి శ్రీ డి ఆర్. కె. వి ప్రసాద్ కోటిరూపాయల వ్యాపారం చేశారు. (క)

పర్వతారోహకుడు కిరణ్ ఇందర్‌కుమార్ మృతి

బాట్నండు, అక్టోబరు 8: ఎవరెస్టు శిఖరారోహణ ప్రయత్నాన్ని విరమించి భూమిపై గల శిబిరానికి తిరిగివస్తున్న మేజర్ కిరణ్ ఇందర్‌కుమార్ మృతి చెందాడు.

దక్షిణ శిఖరంనుండి దిగేప్రయత్నంలో అయన జారి పడిపోయారని ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది, 8763 మీ ఎత్తుగల దక్షిణ శిఖరారోహణ చేసి మరో 6 గంటలో గల భారీయ సైనిక శిఖరారోహణ బృందం, ఒక సహాయకుడు తిరిగివస్తూ ప్రమాదానికి గురైనారని ఆ వార్త తెలిపింది.

ఎవరెస్టుశిఖరారోహణ ప్రయత్నం భగ్నం

బాట్నండు, అక్టోబరు 8. వాతావరణం సరిగా లేనందున భారతీయ సైన్యబృందం ఒకటి 8848 మీ ఎత్తుగల ఎవరెస్టు శిఖరారోహణ ప్రయత్నం విరమించిందని నేపాల్ టూరిజం మంత్రిత్వశాఖ నిన్న టూమిపైగల కేంద్రంలో రేడియోద్వారా సంప్రదించిన దరిమిలా ప్రకటించింది.

దక్షిణశిఖరానికి 8763 మీ ఎత్తుకి 8మందిగల జట్టు ఉన్నారుదుకు మేజర్ శ్రీ కిరణ్ ఇందర్‌కుమార్ చేరాడనీ, అదు వాత వాతావరణం దాగా లేనందువల్ల వెనక్కు రావలసివచ్చి తిరిగివస్తోందని భూకేంద్రానికి అందిన రేడియోసమాచారం తెల్పిందని మంత్రిత్వశాఖ ప్రతినిధి శ్రీ ప్రేట్టి చెప్పారు

పాలస్తీనియన్ల ప్రతిజ్ఞ

అమ్మన్ అక్టోబరు, 8: ట్యూనీస్‌లోని పాలస్తీనా విమోచన సంస్థ కార్యాలయంపై గతవారం ఇజ్రాయెలీ దాడిలో మరణించిన 31 మందికి ఈ 6 న భవనం చేశారు అంత్యక్రియలకు 15 వేల మందికి పైగా హాజరయ్యారు ఇజ్రాయెల్‌పై పాలస్తీనియన్ సాయుధ వ్యూహరచనలని వారంతా ప్రతిజ్ఞ చేశారు

పాలస్తీనా విమోచన సంస్థ నాయకుడు యాసర్ అరాఫత్ తలపాగాధరుగా నినాదాలు చేశారు

రెండు వరుసలుగా తవ్విన గోతులలో శవపేటికలను వుంచారు. శవపేటికలపై పాలస్తీనా జెండాలను కప్పారు

ట్రక్కులోనుండి ఒక శవపేటికను దించుతూవుండగా "ఒక్కసారి నాకు నివ్వండి" అంటూ ఒక తల్లి ప్రాధేయపడింది.

మృతులలో 21 మందిని గుర్తించడం కూడా సాధ్యంకాలేదు. అందుచేత అశవాలున్న పేటికపై అమరవీరుడని మాత్రమే రాశారు

ఇజ్రాయెల్ దాడిలో దాదాపు 70 మంది మరణించారు

"అమరవీరులు దేవుని ప్రేమకు పాత్రులు" అని పురుషులు నినాదాలు చేయగా, యువకులు పాలస్తీనా విప్లవ గీతాలు పాడారు

మేము మీకు వీడ్కోలు చెప్పడంలేదు. ఎందరి ప్రాణాలు పోయినా పోరాటం ఆగదు. మమ్ములను నాశనంచేయడానికి ఇజ్రాయేల్ ఎంత ప్రయత్నించినా ఉద్యమము సాగుతుంది" అని పాలస్తీనా జనరల్ డిప్యూటీకమాండర్ అబుజిహాద్ అన్నారు.

ఈజిప్టు తిరస్కృతి

ఎథెన్సులో శాంతిసాధనకై జరిపిన తలపెట్టిన అంతర్జాతీయ సదస్సు నుండి పాలస్తీనా విమోచన సంస్థ కార్యాలయంపై ఇజ్రాయెల్ మిసైళ్లు ప్రయోగించాలని ఇజ్రాయెల్ చేసిన విజ్ఞప్తిని ఈజిప్టు తిరస్కరించింది.

సదస్సును సూచనలు చేసే హక్కు ఇజ్రాయెల్‌కు లేదని ఈజిప్టు విదేశాంగ శాఖ అండర్ సెక్రటరీ అన్నాడు.

కోస్తా ఆంధ్రజిల్లాల కాంగ్రెస్ సభలు: వాలిన వివరణ

అమలాపురం, అక్టోబరు 8: కాంగ్రెస్ (ఐ) కమిటీలను జిల్లా స్థాయిలో అతి త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్రమంత్రి కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ వాలిన సూర్యప్రకాశరావు చెప్పారు. కమిటీలలో సేవాతత్పరతగల కార్యకర్తలకు హరిజనులకు స్థానం కల్పించబడుతుందని శ్రీ వాలిన చెప్పారు కార్యకర్తలు, పార్టీ అభిమానులు అభిప్రాయ సేకరణకుగాను వివిధ జిల్లాలలో కాంగ్రెస్ (ఐ) పార్టీ కార్యక్రమాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించడానికి తాను కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పాదయాత్రలు జరుపనున్నట్లు శ్రీ భాస్కరరావు చెప్పారు. కాంగ్రెస్ శతవార్షికోత్సవాల సందర్భంగా కోస్తా ఆంధ్రా జిల్లాల మహాజనసభ నవంబరు అరవున గాని, డిశంబరు మొదటి వారంలో గాని ఏర్పాటు చేయనున్నట్లు దీనికి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ కూడా హాజరవుతారని శ్రీ వాలిన సూర్యప్రకాశరావు చెప్పారు. (క)

ఇటీవల ప్రకాశం జిల్లా రచయితల ద్వితీయ మహాసభల సందర్భముగా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ తప్పిడి వెంకయ్యను సన్మానిస్తున్న ఆత్మీయసంఘ అధ్యక్షుడు శ్రీవి.జగదీశ్వరరావు ప్రక్కన వి మోహనరావును కూడా ఈ చిత్రంలో చూడవచ్చును.

విశాఖ మేయర్ రెడ్డికి రాజమండ్రిలో సన్మానం

రాజమండ్రి అక్టోబరు 8: తెలుగు దేశం పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాలరాసే విధంగా ప్రవర్తిస్తోందని విశాఖ మేయర్ శ్రీ ఎస్. ఎస్. ఎస్. రెడ్డి విమర్శించారు.

స్థానిక శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కళాశాల మండపంలో శ్రీ ఎస్ ఎస్ ఎస్. రెడ్డి పౌరి విశాఖ మేయర్‌గా పనిచేయడం సాధించిన సందర్భంగా సన్మానం జరిగింది.

రాష్ట్రంలోని మునిసిపాల్టీలన్నీ తమ చేతుల్లోకి తీసుకోవాలన్న దురాశతో మున్సిపాల్టీలను రద్దుచేయాలనే సంకల్పం మంచిది కాదని ఒకవేళ అదేవిధంగా జరిగిన పక్షంలో ప్రజాస్వామ్య పరిరక్షణలో ద్యమం ఏవిధంగా జరిగిందో అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల సహకారంతో ఓ పెద్ద ఉద్యమాన్ని చేపట్టడం జరుగుతుందని శ్రీ రెడ్డి హెచ్చరించారు.

సభకు అధ్యక్షత వహిస్తూ పట్టణ మునిసిపల్ చైర్మన్ శ్రీ ఏ వి వై రెడ్డి సీతకిరణాలకి సన్మానంచేయడంగా శ్రీ ఎస్. ఎస్. ఎస్. సన్మానాన్ని అభివర్ణించారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ గ్రంధి సుబ్రహ్మణ్యం సన్మాన పత్రం చదువగా శ్రీ రెడ్డి దంపతులను సూతన వస్త్రాలతో సత్కరించారు వేదమంత్రాలు మంగళ వాయిద్యాల మధ్య శ్రీ ఎస్ ఎస్ ఎస్‌ను పలువురు ప్రముఖులు అభిమానులు సన్మానించారు

విశాఖ కార్పొరేటరు శ్రీమతి లక్ష్మీరెడ్డి ప్రముఖ వాణిజ్యవేత్త శ్రీ పొన్నూరు రామచంద్రరావు, కాంగ్రెస్ పట్టణ ప్రముఖులు శ్రీ వల్లా అప్పారావు శ్రీ శ్రీకాకుళపు సత్యానందం ప్రముఖ న్యాయవాది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ పోలుకొచి సూర్యనారాయణమూర్తి, విశాఖ కార్పొరేటర్ శ్రీ బొడ్డేటి సూర్యనారాయణ శ్రీ ఎస్ జాన్ ప్రభృతులు ప్రసంగించారు.

చివరగా శ్రీ కొప్పూరి వాగిరెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ టి. కైలాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు (క)

"బోనస్‌పై విధాన నిర్ణయం చేయలేదు"

న్యూఢిల్లీ, అక్టోబరు 8: ఉత్పత్తిలో ముడిపడిన బోనస్‌పై ఒక విధానాన్ని తయారుచేయడానికి కొలంద్ద నిర్ణయించలేదని యిచ్చినహామీలను కేంద్ర సమీక్ష చేసింది కేంద్ర ప్రభుత్వోద్యోగుల కార్మికుల సమస్యలన్నీ అరోపించింది

ఈ సంవత్సరం అక్టోబరు 31కి బోనస్ సమస్యపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పార్లమెంట్ కార్మికులతో సహా అధికారులు గత 3 సంవత్సరాలుగా ఉద్యోగులకు హామీ ఇస్తూనే ఉన్నారని ఎమ్మార్య ఒక ప్రకటన గావించింది ఈ హామీలు ఉన్నప్పటికీ ఏ విధానం రూపొందించడానికోసారి ఏకవచనంగా ప్రభుత్వం 18 రోజుల అడ్‌హాక్ బోనస్ ప్రకటించింది.

యాజమాన్యంలో కార్మికుల పాలుకు ప్రభుత్వం కట్టుబాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 8: యాజమాన్యంలో కార్మికులు పాల్గొనేటు చేయటానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ వసంత సాఠే నేడు ఇక్కడ అన్నారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమలలో కార్మిక మంత్రిత్వ శాఖ తయారు చేసిన సమగ్ర నమూనాను అమలుచేస్తున్నామని అయన కార్మికులు పాల్గొనుట అనే అంశంపై ఒక సదస్సును ప్రారంభిస్తూ అన్నారు.

సంజాబ్ సరిహద్దు, జల కమిటీల పునర్నిర్మాణం

ఇండిమార్ అక్టోబరు 8: సరిహద్దు, జలాల తగాద

భారత ప్రభుత్వము

కార్మిక మంత్రిత్వ శాఖ

డిజిఇ & టి, అడ్వాన్సుడు ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్

విద్యానగర్, హైదరాబాద్-500007 (ఆంధ్రప్రదేశ్)

అడ్మిషన్ నోటీసు

1985 నవంబర్ 1వ తేదీనుండి ప్రారంభమయ్యే పారిశ్రామిక కార్మికులకు పాడు పైమ (సాయంత్రం) కోర్సునందు ప్రవేశానికి అర్హత పొందినవారి దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రోగ్రామ్ A మరియు B నందు యూనిట్ పద్ధతిమీద యీ కోర్సులు నిర్వహింపబడును. శిక్షణ కార్యక్రమం A మరియు B రెండునూ యీ క్రింద గల ట్రేడులలో నిర్వహింపబడును.

క్రమ సంఖ్య 1. ఫిట్టర్. క్రమ సంఖ్య 2. టర్నర్. క్రమసంఖ్య 3. ఎలక్ట్రీషియన్. క్రమసంఖ్య 4. వెల్డర్ (గాస్ & ఎలక్ట్రిక్)

వయోపరిమితి : కనీసం 18 యేండ్లు - హెచ్చు వయోపరిమితి లేదు.

అర్హతలు మరియు అనుభవం

క్రమసంఖ్య నం. 1 & 2 లకు :- మెట్రిక్యులేషన్ లేదా దీనికి సమానమైనదానిని పుత్తీర్ణులై వుండాలి. లేదా 10+2 పద్ధతిక్రింద 10వ తరగతి పుత్తీర్ణులై వుండాలి. మరియు ఏదైనా పేరుగల పరిశ్రమలో ఈ ట్రేడునందు మూడేండ్ల ప్రత్యక్ష అనుభవం వుండాలి.

క్రమ సంఖ్య నం. 3 నకు :- మెట్రిక్యులేషన్ లేదా తత్సమానమైన పరీక్షను సైన్సు (ఫిజిక్సు మరియు కెమిస్ట్రీ) లో పుత్తీర్ణులై వుండాలి. లేదా 10+2 పద్ధతి క్రింద 10వ తరగతిని ఫిజిక్సు & కెమిస్ట్రీలలో పుత్తీర్ణత పొందవలెను. మరియు పేరుపొందిన ఏదైనా పరిశ్రమలో యీ ట్రేడులో మూడేండ్ల ప్రత్యక్ష అనుభవం వుండాలి.

క్రమ సంఖ్య నం. 4 నకు :- 8వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షను పుత్తీర్ణులై వుండి, ఒక పేరుపొందిన పరిశ్రమలో యీ ట్రేడు నందు మూడేండ్ల ప్రత్యక్ష అనుభవం వుండాలి

నెలకు రు. 2/- చొప్పున ట్యూషన్ ఫీజును ఒక సంవత్సరానికి (12నెలలు) ముందుగా వసూలు చేయబడును. ప్రవేశ సమయంలో కాషన్ మనీ డిపాజిట్ రు25/- చెల్లించాలి. ఈ కాషన్‌మనీ డిపాజిట్ రు25/-లు యీ కోర్సు పూర్తియైన తర్వాత తిరిగి యివ్వబడును, హాస్టలు వసతి ఏర్పాటు చేయబడదు.

దరఖాస్తు ఫారము డైరెక్టర్, ఐ. టి. ఐ., హైదరాబాద్ వారి కార్యాలయమునుండి 1-10-85 తేదీనుండి పొందవచ్చును. దరఖాస్తు ఫారములను తీసికొను చివరి తేదీ 16 అక్టోబర్ 1985.

డి. జి. ఇ & టి./డైరెక్టర్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూట్ వారు ఏకారణ్ని తెలియజేయనవసరంలేకుండా ఏ కోర్సునైనా కొనసాగింపకుండా వుండే అధికారం కల్గివున్నారు. davp 590 (88) 85.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

దీక్షలేషన్

5 - వ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచబడిన కరీంనగరము జిల్లా మల్యాల తాలూకాలోని బల్వంతపూడు గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే హరిజన ఇండ్ల స్థలాల నిమిత్తం అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 1923 లో 38 వ చట్టంద్వారా సవరించిన విధంగా ఉండే 1894, భూసేకరణ చట్టంలోని 4 వ విభాగపు (1) వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయము గురించి అందుకు సంబంధించిన వారందరికి ఎడుక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4 వ విభాగపు (2) వ ఉప విభాగంద్వారా అత్యవసర అధికారాలను వినియోగించేందుకు తహసీల్దారు మల్యాల మరియు ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు,

(1) ఆ చట్టంలోని 17 వ విభాగపు (4) వ ఉప విభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే తర్యతీసుకోవల్సిన అవసరం వున్నదృష్ట్యా. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5-వ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

జిల్లా : కరీంనగరము తాలూకా : మల్యాల గ్రామము : బల్వంతపూడు.

షెడ్యూలు

బస్కి పట్టా స. నెం. 4/బి శ్రీ ముత్యాల లింగారెడ్డి ఒక బర్రా బాయితో	ఎ. గు 4.32 కాస్తుకు యోగ్యమైనది.

సరిహద్దులు :-

ఉత్తరం : సర్వాపురం శివాడు మొత్తం	4.32 ఎకరములు
దక్షిణం : స. నెం. 3 మరియు 7 తూర్పు పడమర | స. నెం. 4	

(సం) జిల్లా కలెక్టరు
కరీంనగరము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రెవెన్యూ డిపార్టుమెంట్

నోటిసికేషన్

నమూనా 2 - ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచబడిన కరీంనగరము జిల్లా మల్యాల తాలూకాలోని బల్వంతపూడు గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే హరిజన ఇండ్ల స్థలాల నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 1923 లో 38 వ చట్టంద్వారా సవరించిన విధంగా ఉండే 1894, భూసేకరణ చట్టంలోని 4 వ విభాగపు (1) వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయము గురించి అందుకు సంబంధించిన వారందరికి ఎడుక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4 వ విభాగపు (2) వ ఉప విభాగంద్వారా అత్యవసర అధికారాలను వినియోగించేందుకు తహసీల్దారు మల్యాల మరియు ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు,

(1) ఆ చట్టంలోని 17 వ విభాగపు (4) వ ఉప విభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే తర్యతీసుకోవల్సిన అవసరం వున్నదృష్ట్యా. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5-వ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

జిల్లా : కరీంనగరము తాలూకా : మల్యాల గ్రామము : బల్వంతపూడు.

షెడ్యూలు

బస్కి పట్టా స. నెం. 4/బి శ్రీ ముత్యాల లింగారెడ్డి సర్వాపూడు శివాడు ఒక బర్రా బాయితో	ఎ. గు 4.32 కాస్తుకు యోగ్యమైనది.

సరిహద్దులు :-

ఉత్తరం : సర్వాపురం శివాడు మొత్తం	4.32 ఎకరములు
దక్షిణం : స. నెం. 3 మరియు 7 తూర్పు పడమర | స. నెం. 4	

జిల్లా కలెక్టరు
కరీంనగరము

పాడుపడిన గృహాలలో పాఠశాలలు !

సోంపేట, అక్టోబరు 8 : రాష్ట్రంలో మరికొన్ని కొత్త విద్యాలయాలు తెరవనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ప్రకటించారు. ఉన్న పాఠశాలల తీరు అస్తవ్యస్తంగా వుంటుంటే. కొత్త విద్యాలయాల మాటెందుకు అంటూ ప్రశ్నిస్తున్నారు సోంపేట పౌరులు.

మండల కేంద్రంగా వున్న సోంపేట జనాభా 22 వేలు. అన్ని వసతులూవున్నా అభివృద్ధి మన్నాఅని చెప్పుకోవచ్చును. పాఠశాలల పరిస్థితి చూస్తుంటే. అవి పాఠశాలలో. పాడుపడిన గృహాలో అర్థం కావటంలేదు పేరుమోసిన్నవున్న స్కూలు భవనాల దుస్థితి చూసి. ఏపిల్లలదులైన పిల్లల ప్రాణాలు పణంగా పెడుతూ విద్యాభ్యాసం చేస్తున్నారనటంలో సందేహం లేదు. ప్రాథమిక పాఠశాలల స్థాయినుంచీ డిగ్రీ కాలేజీ స్థాయి కలిగిన ఉన్నత పాఠశాలల వరకూ బాడా కనీస వసతులు కరువయ్యాయి.

పాఠశాలభవనాలకు అకాశమే పైకప్పు. ఖాళీ ఆవరణల మీద, చెట్లనీడలో, పశువుల శాలల్లో విద్యాబోధనలు సాగుతుంటాయి.

సోంపేట జూనియర్ కళాశాల పరిస్థితి చూస్తే, కనీస వసతులు కూడా కరువయ్యాయనటంలో అతిశయోక్తి లేదు. పన్నెండేళ్ళ క్రితం ప్రారంభమయిన ఈ కళాశాల పరిస్థితి మరీ అధ్వానంగా మారింది. పాలుడు ఇక్కడి జూనియర్ కళాశాలకు అనుబంధంగా వున్న హైస్కూలు విభాగంలో వెయ్యి మంది విద్యార్థులు వున్నారు. ఇంటర్ తరగతులకు చెందిన మరో 500 మంది విద్యార్థినీ విద్యార్థులు వున్నారు. బోధన సిబ్బంది 40 వరకూ వున్నారు రాజుల కాలం గుర్తుకు వచ్చే విరిగిన కుర్చీలలో విద్యాబోధన ఈ కాలేజికి అలంకారం. పైకప్పులు కూలి ధ్వంసం మయిన షెడ్లలో హైస్కూలు విద్యార్థులు, గడ్డిపాకలలో కనీస సౌలభ్యం విద్యనభ్యసిస్తున్న జూనియర్ కళాశాల విద్యార్థులు, చెట్లనీడల్లో కాలక్షేపం చేస్తున్న డిగ్రీ విద్యార్థులూ చదువులు కొనసాగిస్తుండడం ప్రత్యక్షంగా కనిపించింది.

హైస్కూలును పరిశీలిస్తే, వర్షం వచ్చినా, వచ్చే సూచన కనబడినా, పాఠశాలకు సెలవే !

పిచ్చిమొక్కలు, గడ్డివాముల మధ్య వున్న ఈ హైస్కూలులో గతసంవత్సరం ఏప్రిల్ నెలలో ఒక విద్యార్థి పాముకాటుకు గురై మరణించాడు, కాగా అప్పటి ఈ సంఘటన సంచలనం కలిగించి. పట్టణ ప్రజలు తమ పిల్లల్ని కొద్దిరోజులు స్కూలుకు పంపకుండా అడ్డుపడారు కాని, ఈ హైస్కూలు స్థితి మారలేదు !

హైస్కూలు స్థితి ఇలావుంటే, ఈహా తెలియని పసికందులు చదువు వేడ్చుకొనే ప్రాథమిక పాఠశాలల దుస్థితి ఇంకా దిగజారి వుంది. సోంపేటకు అరకిలోమీటరు దూరంలోని మొరి కొతూరు గ్రామంలో 1978 వరకూ ఒకపాకలో నిర్వహింపబడిన ఈ పాఠశాలను, ఆ పాక కూలిపోగా, ఆ పాక ప్రక్కనే వున్న శిథిలావస్థలో వున్న వ్యవసాయ శాల విత్తనాల గోదాన్‌లోకి మార్చారు. ఈ గోదాన్‌కు పైకప్పు లేదు. మొండిగోడలే వున్నాయి. ఈ గోడలు ఏ క్షణాన నైనా కూలిపోవటానికి సిద్ధంగా వున్నాయి.

ఈ పాఠశాల విషయమై పాఠశాలసందర్శిత అధికారులను ప్రశ్నించగా, ఈ పాఠశాల మరమ్మతు చేయడానికి ఒక కాంట్రాక్టరుకు పనులు అప్పగించారని తెల్పింది. అయితే మరమ్మతులు చేసిన కొద్దిరోజులకే పైకప్పుపై వున్నరేకు గాలివానకు ఎగిరిపోగా, అప్పటినుండి ఇప్పటివరకూ ఈ పాఠశాల అతగతి లేకుండా దిక్కుమొక్కులా పడివుంది. ఈ పాఠశాల పైకి భరిగుర్చి స్థానిక డి.డి.,ఒకరు తెలిసినా పట్టించుకోలేదని కొందరు ఆరోపించారు. ఈ పాఠశాలను మెలుగుపరచే ఆవశ్యకత ఎంతైనా వుంది.

సోంపేట పట్టణంలోవున్న మరికొన్ని పాఠశాలలు పీడి అడగుల్ని, పబ్లిక్ పార్కుల్ని ఆసరాగా నడిపిస్తున్నాయి. బదరోల్ల కూడలిలో వున్న ప్రాథమిక పాఠశాల పెంకులురాలుతూ, చెట్టుమొలచి పైకప్పే పబ్లిక్ పార్కులా వుంది ఏదో క్షణాన కూలిపోక తప్పని పరిస్థితిలో వుంది. శ్రీకాయిన వీధిలో వున్న మరో పాఠశాల వీధిఅడుగులో ఒక భక్త కమిటీ ఆవరణలో నిర్వహింపబడుతోంది. మరో ప్రాథమికపాఠశాల పంతులవీధిలో నూతిగట్టుపై, చెడువుగట్టున కొనసాగుతోంది ఉన్న హైస్కూలు భవనం దుస్థితి ముందే చెప్పుకున్నాం. ఈహైస్కూలు పరిస్థితి గూర్చి ప్రిన్సిపాల్ శ్రీ రిమూమ్‌రెడ్డి ప్రశ్నించగా కళాశాల కార్పొరేషన్ డి. 20 వేలు కలవున్నా, భవనాలు బాగుచేసే ఉద్దేశం మాత్రం ఆర్. డి. డి. కు కలుగలేదని ఆయన విచారించాడు ఈ విషయమై జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసరుకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా. ఎక్కడవేసిన గొంగళి అక్కడే వున్నట్లుందని ఆయన వాపోయాడు. త్వరలో ఈ పరిస్థితి మెలుగుపడి నూతన భవనాల నిర్మాణం కాగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశాడు.

కళాశాల కనీస వసతులు ఇలావుంటే, అదే హైస్కూల్‌లో వాటికి తోడుగా ఉద్యోగుల కొరతలు ఉసురో మంటున్నాయి. బోధన సిబ్బంది కొంత కొరత. కాగా పెపన్, గుమాస్తాల ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. యు. జి సి.కి ట్రాన్స్‌ఫర్ అయి నెలలు గడుస్తున్నా, ఆ పోస్టు ఈనాటికీ ఖాళీగానే వుంది.

కొత్త కాలేజీల మాట అటుంచి, రాష్ట్రప్రభుత్వం కనీస వసతులేని కళాశాలను అభివృద్ధి చేయటం ప్రగతికి ఎదురుకి సంకేతం. ఈమాటెరుగని పసికందుల ప్రాణాలను పణంగా పెట్టకముందే, విరిగిన పెద్దలను బాగుచేయించే బాధ్యత ఎంతైనా వుంది (క)

ఆంధ్రపత్రిక

కాన్వాసర్లు కావలెను

* నెల్లూరు
* ప్రకాశం
* ఖమ్మం

జిల్లాలలో ఆంధ్రపత్రిక ప్రచురణలకు విరివిగా చందాదారులను చేర్చించడానికి అనుభవము, మంచి పొరవగల వారు వెంటనే కావాలి. పూర్తి వివరాలతో వెంటనే దరఖాస్తు చేయండి. యువకులకు ప్రాధాన్యత గలదు.

సీనియర్ సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

మచిలీపట్నం పురపాలక సంఘం

ఉద్యోగ ప్రకటన

రె. క. నెం. 5820/83. సి. 3. తేది : 4-10-1985.

మచిలీపట్నం పురపాలక సంఘ యాజమాన్యమున గల ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ దిగువ నుదహరించిన ఉద్యోగాలకు పూరించుటకు తగిన అర్హతకల్గిన అభ్యర్థులనుండి తి. 25-10-1985వ తేదీలోగా నిర్ణీత దరఖాస్తు ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి. నిర్ణయించిన తేది తదుపరివచ్చు దరఖాస్తులు స్వీకరింపబడవు.

	ఓపెన్ కాంపిటేషను	షెడ్యూలు తెగ	అంగవైకల్యము పొందినవారు	మొత్తం
1. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులపోస్టులు	—	3	1	4
2. పి.యిటి.(తన్నీరిదేవిడ్) జీతము రూ.893/-లపై.	1	—	—	1

విద్యార్హతలు :— 1. సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు :- సెకండరీ గ్రేడు శిక్షణ (తెలుగు) సర్టిఫికేట్
II. పి. యి. టి. : పి. యి. టి.లో అండర్ గ్రాడ్యుయేట్ డిప్లొమా.

వయో పరిమితి :— తి. 1-10-85 తేదీ నాటికి 18 సం॥ నిండి 36 సం॥లకు మించకుండా.

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయి జీతము :- రూ. 580-15-590-20-850 మరియు ప్రభుత్వమువారిచే మంజూరు చేయబడిన యితర అలవెన్సులు.

షరా :- నిర్ణీత దరఖాస్తు ఫారము పురపాలక సంఘం ఆఫీసులో రూ. 5/- లు చెల్లించి పొందవచ్చును. షెడ్యూలు తెగ అభ్యర్థులు దుసుము చెల్లించనవసరము లేదు.

(సం) సి. హెచ్. తిరుపతిరావు,
మచిలీపట్నం, తేది 4-10-85 కమీషనరు.

వార్తా కదంబం

దుర్భిక్షం అధ్యయనానికి అయ్యన్నపాత్రుడు విశాఖజిల్లాలో పర్యటన

విశాఖపట్టణం, అక్టోబరు 8 : విశాఖపట్టణంలో జిల్లాలోదుర్భిక్ష పరిస్థితిని అధ్యయనంచేసేందుకు జిల్లాలోని అన్ని మండలాలలో ఈ 7వ తేదీనుంచి 9వ తేదీవరకు పార్టీ మెంటు సభ్యుడు శ్రీ అప్పలనరసింహం, ఇతర స్థానిక ఎం. ఎల్ ఎలతో కలసి తాము పర్యటిస్తామని యువజన, సాంస్కృతిక వ్యవహారాలు సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. హెచ్. అయ్యన్నపాత్రుడు విశ్వక్కడ విలేకరులకు తెలియజేశారు.

తమపర్యటనకు అక్టోబరు 12న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు సమర్పిస్తామని ఆయన వివరించారు.

జిల్లాలోవున్న 42 మండలాలలో 18 మండలాలు దుర్భిక్ష ప్రాంతాలుగా ప్రకటింపబడినట్లు శ్రీ అప్పలనరసింహం తెలియజేశారు. ఎలమంచిలి, అరకువేలి, పాయకరావుపేట మొదలైన ప్రాంతాల్లో తీవ్ర దుర్భిక్షపరిస్థితి నెలకొన్నదని. వీటితోకూడా దుర్భిక్షప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లామున్సిఫ్‌పై న్యాయవాదుల నిరసన

గూడూరు అక్టోబరు 8 : ఒక క్రిమినల్ కేసు సందర్భంలో గూడూరు జిల్లా మున్సిఫ్ శ్రీ వి. తిరుపతిరెడ్డి న్యాయవాది శ్రీనివాసామి నాయుడు ఎల్లు గడిసిన 27వ అమావాస్య తరంగా వ్యవహరించారనే ఆరోపణపై గూడూరు న్యాయవాదులు నిరసనగా జిల్లాముసిఫ్ కోర్టును బహిష్కరిస్తున్నారు.

జిల్లా ముసిఫ్‌ను బదిలీ చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ప్రధాన న్యాయమూర్తికి విన్నపం పంపారు జిల్లా జడ్జి శ్రీ శివషాంబమూర్తి ఈ 1వ బార్ అసోసియేషన్ సభ్యులతో ఈ విషయం చర్చించారు.

మున్సిపల్ అధ్యక్ష ఎన్నిక

గూడూరు పురపాలక సంఘ అధ్యక్షుడి ఎన్నిక ఈనెల 10వ తేదీనజరుగుతుంది

మహిళా శిశుసంక్షేమ విస్తరణాధికారి శ్రీమతి పరిచక్ష స్వాధీనంలో ఎన్నికల నిర్వహణ సందర్భంగా గూడూరు పంచాయితీ సమితి విద్యోలు ఉత్సవం ఏర్పాటు చేసింది. శ్రీమతి పరిచక్ష పేపరులను సం. ఎల్. ఏ శ్రీ బి. దుర్గాప్రసాదరావు. బి డి వో శ్రీ ఎస్. వి. సుబ్బారావు ప్రభృతులు పరిశీలించారు. (క)

పిఠాపురం మునిసిపల్ కమీషనర్‌పై అవిశ్వాస తీర్మానం గెలుపు

పిఠాపురం అక్టోబరు 8 : పిఠాపురం మునిసిపల్ కౌన్సిలర్ చైర్మన్ దాట్ల నుండి క్యాంప్రసాద్ అధ్యక్షతన నేడుసమావేశమైనప్పుడు వైస్ చైర్మన్ శ్రీ కొత్తెం మాణిక్యం కమీషనర్ శ్రీగాదేపల్లి సత్య శ్రీగంగి చైర్మన్‌తోన హాజరించనందుకు ఆయనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు కౌన్సిలర్లు శ్రీయుతులు గండేపల్లి సత్యనారాయణ, డి. వి. కే. నూర్యారావు తీర్మానాన్ని బలపరిచారు. మొత్తం 25 మంది సభ్యులలో శాసన సభ్యులు శ్రీ పెన్నా నాగేశ్వరరావుతో సహా 17 మంది తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు. (క)

చీరాలలో 2288 కె.జి.ల పామోలిన్ పట్టివేత

చీరాల, అక్టోబరు 8 : ఇటీవల మద్దాల రామసంధ్రిరావు అనే ఆయిల్ స్టాకిస్టు గోదాములపై పౌరసప్లయి కమీషనర్ తదితర అధికారు దాడిచేయగా, 2288 కె.జి.ల పామోలిన్ ఆయిల్ లెక్కలోకి రాని అదనపు నిల్వలు బయటపడి. వాటిని స్వాధీనం చేసుకొనడం జరిగింది. మండల రెవిన్యూ అధికారి శ్రీ వి. సుబ్బాయుడు, సివిలెన్సు ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. చక్రపాణి కూడా యీ దాడిలో పాల్గొన్నారు.

పోలీసు వారు, ఆ వ్యాపారస్థుని అరెస్టు చేశారు

చాకడిపోల నుండి కొనుగోలు చేయబడుతుంది. నల్లబజారులో అమ్మబడుతుంది అని తెలియవచ్చింది (క)

విశాఖలో 'కళాకేంద్రం'ను మంత్రి ప్రారంభోత్సవం

విశాఖపట్టణం, అక్టోబరు 8 : ఇక్కడి లలిత కళల సంస్థ అయిన కళాకేంద్రంలోని సాంస్కృతికి వ్యవహారాల శాఖామంత్రి శ్రీ ఎ. హెచ్. అయ్యన్నపాత్రుడు నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కళాకారులు హాజరయ్యారు

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ మంత్రి కళాకళల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన పలువిధ చర్యలను వివరించారు. తెలుగుపద్మావిపీఠం కార్యకలాపాలను సమన్వయ పరచేందుకు ఈ సంవత్సరం జిల్లాలవారీగా అకాడమీలు ఏర్పాటు అవుతాయని మంత్రి పేర్కొన్నారు.

సాంస్కృతిక కార్యకలాపాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానం పొందిందని తెలుగుదేశం ఎం. వి. శ్రీ అప్పల నరసింహం పేర్కొంటూ, రాష్ట్రంలో కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా వున్నదని అన్నారు.

స్థానిక కళాకారులను ప్రోత్సహించిన వారికి ఉపాధి కల్పించడమే సంస్థ లక్ష్యమని కార్యదర్శి శ్రీ ఎ ఎస్. ఎస్. ప్రసాదరావు పేర్కొన్నారు. ఈ సంస్థలో 'భరతనాట్యం' మాత్రమే నేర్పబడుతుందని ఆయన వివరించారు.

'తిరుమల నిధులు ప్రభుత్వ ఖజానాలో చేర్చడం దురదృష్టం'

పొన్నూరు, అక్టోబరు 8 : తిరుమల తిరుపతి దేవస్థానం నిధులూ రాష్ట్రఖజానాలో (ట్రెజరీలో) డిపాజిట్టు చేయడం చాలా దురదృష్టకరమయిందని, దేవస్థానంనిధులు హిందూ ధర్మ కార్యక్రమాలకు వినియోగించడం ధర్మం, న్యాయమైనదని, భక్తుల ఉద్దేశ్యం కూడా శ్రీవారి కానుకలు ఇతర వాటికి ఉపయోగించకూడదన్న భావనేనని ఇతర మతాల నిధుల తోలికిపోకుండా రాష్ట్రప్రభుత్వం ఒక్క హిందూ దేవాలయాల నిధులను ఉపయోగించుకొనాలను కోవటం మతాతీత స్వభావానికి వ్యతిరేకం కాగలదని గుంటూరు పట్టణంలోని శ్రీ జగన్నాథస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానాల ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పట్నం కోటేశ్వరరావు తెలియజేశారు (క)

ఢిల్లీ పోలేరమ్మ జాతర

పొన్నూరు, అక్టోబరు 8 : గుంటూరు జిల్లా నిడుబ్రోలులోని గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ ఢిల్లీ పోలేరమ్మ జాతర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. అమ్మవారి విగ్రహమును సింహవాహనంపై యుంచి గ్రామోత్సవం చేశారు. స్థానిక క్షత్రియ హిందూ పరిషత్ మహిళా భజనలు చేశారు

ఉత్సవాలను శ్రీయుతులు నన్నపనేని కృష్ణమల్లేశ్వరరావు, యామంగి కంకరరావు గారు ఉత్సవాలు నిర్వహించారు. (క)

గోపాలపురంలో గాంధీ జయంతి

కొయ్యలగూడెం, అక్టోబరు 8: పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురంలో రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీ పెడిచర్ల కృష్ణమూర్తి జాతీయ పతాకావిష్కరణ చేసి విద్యార్థులు నుద్దేశించి ప్రసంగించారు అక్టోబరు 2న గాంధీ జయంతి జరిగింది

గోపాలపురం ప్రభుత్వ బాలుర హాస్టలులో అసిస్టెంటు సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ పల్లూరి రాజేశ్వరరావు పతాకం ఆవిష్కరించి ప్రసంగించారు.

లైన్సుమెన్ వాడు కూడా గాంధీజీ జయంతి జరిపాడు పాఠశాల బాలురకు శ్రీ అల్లూరి సర్వారాయుడు దుస్తులు పంచిపెట్టాడు.

బందపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల బాలురకు ఆరోగ్య శిబిర కార్యక్రమానికి శాసనసభ్యుడు శ్రీ కె. వివేకానంద ప్రారంభోత్సవం చేశారు.

కిర్లోస్కర్ ట్రాక్టర్ కంపెనీ వారు గైతు దినోత్సవం జరిపారు సమితి అధ్యక్షుడు శ్రీ అల్లూరి సర్వారాయుడు అధ్యక్షత వహించారు

శ్రీయుతులు సాంబశివరావు పిన్నమనేని ప్రభృతులు పాల్గొనగా రాజారావు ప్రసంగించారు. (క)

శ్రీకాకుళంలో యువజనోత్సవాలు ముగింపు

శ్రీకాకుళం, అక్టోబరు 8 : శ్రీకాకుళం నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించబడిన 3 రోజుల జిల్లాస్థాయి యువజనోత్సవాలు 6వ తేదీతో ముగిసాయి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ హెచ్. ఎస్. బ్రహ్మానందం శ్రీకాకుళం మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ ఎ. వి. నరసింహం పథకు అధ్యక్షత వహించారు. యూత్ కోఆర్డినేటర్ శ్రీ ఎస్ ఎస్ రామారావు తొలుత స్వాగతం పలికారు శ్రీ ఎం. ప్రకాశం, శ్రీ వి. వి. ఆర్. కృష్ణమూర్తి, శ్రీ వి. ఎస్. శాస్త్రి శ్రీ కె.ఎస్ ఎన్. మూర్తి ప్రసంగించారు ఆటలపోటీలలో గెలుపొందినవారికి డాక్టర్ పి.వి రాజారెడ్డి బహుమతులు అందజేశారు. శ్రీ ఎం. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (క)

అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో దొంగకలప పట్టివేత

అల్వారావుపేట, అక్టోబరు 8:ఇక్కడకు దగ్గరలోని గిరిజన ప్రాంతమైన రామాడు పల్లిలో ఆర్. కె ఇండస్ట్రీస్ అనే అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ గత ఆదు మాసములు నుండి ఆటవీశాఖ అధికారుల కళ్ళు కప్పి అడవులనుండి అక్రమంగా అగ్గిపెట్టెలకు పనికివచ్చే కలపను తెచ్చి సుమారు 45 బస్తాల కలపను బస్తాలలో కూర్చి దాచి ఉంచగా అల్వారావుపేట ప్రాంతానికి ఐ. ఎస్ ఎస్. ప్రొబేషనర్ అపీసరుగా నియమించబడిన శ్రీ రాంప్రసాద్ దాడి చేసి ఫ్యాక్టరీకి సీలువేసి ఆ అక్రమ కలపను స్వాధీనపరచుకున్నారు.

ఈ గిరిజన ప్రాంతంలో నడుస్తున్న ఈ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీకి ప్రభుత్వం నుండి ఎటువంటి లైసెన్సు లేదని తెలుస్తోంది.

ఈ కలప విలువ సుమారు రు 50 వేలు ఉంటుందని అంచనా. సీలువేసిన ఫ్యాక్టరీ విలువ కూడా లక్ష రూపాయలు ఉంటుందని తెలుస్తోంది. (క)

రాజోలులో రామాయణ ప్రవచనం

రాజోలు, అక్టోబరు 8 : కాకినాడ ఆంధ్రవాల్మీకి రామాయణ సమితి సభ్యులు శ్రీ సత్యానందగిరి మహారాజ్ రాజోలు కిలాయంలో 15 రోజులు రామాయణ ప్రవచనం జరిపి సామూహిక సామూహ్య పట్టాభిషేకాలు జరిపించి పైభవోపేతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు పట్టణ వైశ్య సంఘం, ఆధ్యాత్మిక ప్రచార సంఘం శ్రీల గీతా సమాజం, సత్యకొయ సేవా సమితులు ప్రాయోజకులుగా సర్వాంగ సత్కరించాయి. (క)

దసరా మామూళ్ల నిషేధం

కనిగిరి, అక్టోబరు 8: ఇక్కడిపోలీసు స్టేషనులోగల నోటీసు బోర్డులో "పోలీసు వారికి దసరా మామూళ్ళు ఇచ్చుటగాక పోలీసులు తీసుకొనుటగాని చేయకూడదని" వ్రాసి ఉన్నాడు. ఈ విషయమై కనిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్ పేరయ్య వివరణ ఇస్తూ. కనిగిరి, పామూడు, చంద్రశేఖరపురం, వెలిగండ్ల పోలీసు స్టేషన్లు పరిధిలో ఈ విషయమై నిర్దిష్టమైన సిరోర్డులు ఇచ్చిన తగిన చర్యలు గైకొనగలమని తెలిపాడు. (వి)

ఆకివీడు గ్రామ పంచాయితి

టెండరు నోటీసు

రిక. నెం. 951/85ఎ తేదీ 3.10 85

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు గ్రామ పంచాయితీకి ఈ దిగువ నుదహరించిన సామాగ్రి సరఫరా చేయుటకు మరియు రోడ్డువనులు చేయుటకు ఈదిగువ పంతకములదాదుపరిచేగాని లేక వారిచే అనుమతిపొందిన మరియొకరిచే గాని తేది 18-10-85 సం.రం మధ్యాహ్నం గం. 4-00 లు వరకు సీలు వేయబడిన పెండిడ్లు తీసుకొని, సదరు అందుకోబడిన పెండిడ్లు అదే రోజు మధ్యాహ్నం గం. 4-30 లకు తెరవబడును పెండిడ్లు దాఖలుచేసుకొనదలచువారు పెండిడుకు ముందుగా ఆయా అయిటముల కెదురుగా సదుహరించిన సొమ్ము ధరావతుగా చెల్లించవలయును మిగిలిన వివరములు పంచాయితీ కార్యాలయము పనిచేయు అన్ని వేళలందు తెలుసుకొనవచ్చును.

| వ. నెం. | వివరం | ఎస్టిమేటు విలువ | చెల్

క్రీడారంగం:

షాహిద్ నాయకత్వం

బొంబాయి అక్టోబరు 8: ఇంగ్లండులో అక్టోబరు 18 నుండి జరిగే నాలుగు దేశాల హాకీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనే భారత జట్టుకు ఒలింపిక్ క్రీడాకారుడు మొహమ్మద్ షాహిద్ నాయకత్వం వహిస్తాడు

16 మంది సభ్యులు గల ఈ జట్టులో 10 మంది జూనియర్ ప్రపంచ కప్ ఆట గాళ్లకు స్థానం లభించడం విశేషం.

జట్టు సభ్యులు - ఆర్. ఎస్. రావత్, దియాగోడె సౌజా, మనోహర్, వివిర్ కుమార్, సర్దారసింగ్, అబుల్ అజీజ్, బోలిస్ కర్వాల్‌హో, గుణదీప్ కుమార్ జూదే ఫెలిక్స్, మహమ్మద్ నయీమ్ మహమ్మద్ షాహిద్, తోయినాసింగ్, బల్విందర్‌సింగ్, సుజోయ్‌ఖండేకర్, కులజిత్ మీతై, వివేక్‌సింగ్.

భారత హాకీ సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ డి.ఎస్ మూర్తి జట్టు మేనేజర్.

మాజీ ఒలింపిక్ క్రీడాకారులు హర్మిక్ సింగ్. చార్లెస్ కార్నెలియస్ కోచ్‌లుగా వుంటారు.

సెమీ ఫైనల్స్‌లో ఆంధ్ర

మద్రాసు, అక్టోబరు 8: గులాం అహ్మద్ టాపీ క్రికెట్‌పోటీలో ఆంధ్ర, కర్నాటక జట్లు సెమీ ఫైనల్స్‌లో ప్రవేశించాయి,

ఆంధ్ర, కేరళ జట్లమధ్య జరిగిన పోటీ డ్రా అయింది. అయితే మొదటి ఇన్నింగ్స్‌లో 24 పరుగుల ఆధిక్యత కారణంగా సెమీఫైనల్స్‌లో ఆంధ్రకు అర్హత లభించింది.

కేరళ స్కోరు 115, 219 (ఏకెట్లు)

ఆంధ్ర స్కోరు 142 151(6 వికెట్లు)

కర్నాటక జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో గోవాపై 117 పరుగుల ఆధిక్యత కారణంగా సెమీఫైనల్స్ చేరుకుంది.

ఆంధ్ర జట్టు హైదరాబాద్‌లోను కర్నాటక జట్టు తమిళనాడులోను ఆడవలసివుంది.

హ్యాండ్‌బాల్ జట్టు

విజయవాడ, అక్టోబరు 8: గుంటూరులో ఈ నెలలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల హ్యాండ్‌బాల్ పోటీలకు, దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు పాల్గొనే నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ఈ క్రింది వారు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి. గాంధీ తెలిపాడు

కెప్టెన్ పి. అప్పారావు, బి. డి. ఎస్. రాజు, అబ్దుల్ రఫీక్ బాషా, కె. శ్రీనివాసరావు, ఆర్. మన్నన్, కె. శాంతిబాబు, పి. దంతిబాబు డి. ఎస్. డి. శ్రీనివాస్, సురేష్, పి వి.ఎస్. ప్రసాద్, కె. వెంకటేశ్వరరావు కె. వెంకట నారాయణ హ్యాండ్‌బాల్ జట్టు సభ్యులుగా ఎంపిక అయ్యారు. పి. గాంధీ జట్టు మేనేజరు.

129 కోట్లతో ఇళ్ల నిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 8: రానున్న మూడు సంవత్సరాల వ్యవధిలో (1985 88) రాష్ట్ర గృహ నిర్మాణ మండలి 129 09 కోట్ల రూపాయలు వెచ్చించి 48 వేల 560 గృహాలను నిర్మించడానికి సంకల్పించింది.

ఇందులో మధ్యతరహా ఆదాయ వర్గాల కోసం 11.507 అల్పాదాయ వర్గాలవారి కోసం 33 483, అల్పాదాయ వర్గాలకు చెందిన మరో కొంత వారికి 3.520 గృహాలను నిర్మిస్తారని. ఈ పథకానికి హక్కుదారు ఆర్థిక సహాయాన్ని అందిస్తారని ఒక అధికారప్రతినిధి తెలిపాడు.

సిమెంట్ కొరత కారణంగా దానికి బదులు డిహైడ్రేటు చేయబడిన సున్నంతో ఇళ్ళనిర్మాణం కొనసాగుతుందనీ 8½ లక్షల రూపాయలకు వెచ్చించి డిహైడ్రేటు చేయబడిన సున్నంను కొనుగోలు చేయడం జరుగుతుందని ఆ ప్రతినిధి తెలిపాడు.

50 మంది యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 8: ఇళకుడి ఆఫ్ రాజాబాద్‌లోని మెట్రోవాటర్ వర్క్స్ చీఫ్ ఇంజనీరు కార్యాలయం ఎదుట నిన్న ప్రదర్శనలు జరిపిన 200 మంది పాతబస్తీ యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలలో 50 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసులు, ప్రదర్శకులలో వున్న కొందరు స్త్రీలను, పురుషులను కొట్టినట్లు తెలుస్తున్నది.

పాతబస్తీలో మంచినీటి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మరిన్ని గొట్టపు బావులు త్రవ్వించాలని హరిజనులు వేదనున్న ప్రాంతాల్లో కుండలు ఏర్పాటు చేయాలని కోరుతూ, ప్రదర్శకులు వివాదాలు చేశారు

ప్రదర్శనకు శ్రీయుతులు జి. రాజరత్నం, ఎ. సత్యనారాయణ, జి. కన్యాలాల్ నాయకత్వం వహించారు.

కళువబాల

నవనవనితా పక్షపత్రిక

అక్టోబరు 1-15 సంచిక

వెలువడినది.

ముఖచిత్రం :

రమ్య, పాకశాస్త్రవేత్త యస్. యన్. బిజీ

★ మా శ్రీవారు
★ మనస్విని } (రెండు వైవిధ్యంగల కథలు)

★ జీవితంలో వసంతం (పూర్తి నవల)

★ హన్నమాండ్‌లీకోవా (టెన్నిస్ తారాపరిచయం)

★ అమెరికాలో ఆంధ్ర నాట్యమే

★ ఒక "పాకశాస్త్రవేత్త"తో స్పెషల్ ఇంటర్వ్యూ

★ పెరటితోటలో కూరగాయలు పెంపకం

ఇవిగాక

సీరియల్ నవలలు, పంటలు, ఫిలింతార ఛాయ రాశిఫలం, మహిళా వికాసం మొదలగు శీర్షికలన్నీ

పై సంచిక దసరా ప్రత్యేక సంచిక

కాపీకై ఆంధ్రపత్రిక ఏజెంట్‌ను అడగండి.

Printed and Published for NageswaraRao Estates Private Ltd. by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar. Vijayawada-3. Editor S. Radhakrishna Phones: Business: 61247, 61248 Editorial: 75667.

చిత్రసమీక్ష

విక్టర్ బెనర్జీ

ఎ పాసేజ్ టు ఇండియా

ఫరాస్ జంక్షన్ ఆంగ్లచిత్రం విడుదలయినప్పుడు దేశంలో పెద్ద అలజడి లేచింది. "భారతీయులు కుక్కలు" అన్న మాటను అందులో ప్రయోగించడమే ఇందుకు కారణం. ప్రజల కరతన శంఖారావం వలెనో తరువాత ఆ మాటను తీసివేశారనుకోండి! అది వేరే విషయం. భారతీయులపట్ల ఆంగ్లేయులకున్న భావనను ఫరాస్ జంక్షన్ చిత్రం ప్రతిబింబించిందని అప్పట్లో అనుకునేవారు. అయితే ఆంగ్లేయులంతా అలాంటి వారు కాదు వారిలో కొందరు భారతదేశంపట్ల భారతీయులపట్ల అన్యాయానురాగం వున్నవారేనని చెప్పడానికి ప్రయత్నాలు జరిగాయి. ప్రముఖ ఆంగ్లరచయిత ఇ. ఎం. ఫాస్టర్ అలాంటి ప్రయత్నాలు చేసిన వారిలో ఒకరనవచ్చు. ఎన్నో దశాబ్దాల క్రితం ఫాస్టర్ వ్రాసిన "ఎ పాసేజ్ టు ఇండియా" నవల మంచి పేరు సంపాదించింది. ఈ నవలను ప్రముఖ ఆంగ్ల చిత్ర నిర్మాత డేవిడ్ లీన్ పెద్ద ఎత్తున భారతదేశంలోనే నిర్మించాడు. దీనిని మొన్న మధ్య విజయవాడలో ఉత్సవశిలో ప్రత్యేకంగా చూపించారు.

చిత్రంలో ఆనాటి వాతావరణాన్ని సృష్టించడానికి దర్శకుడుగా లీన్ గట్టి ప్రయత్నమే చేశాడు. అప్పట్లో బాడకలలో వున్న రైలుబండిని ఒక దానిని మళ్ళీ నిర్మింపజేసి ఈ చిత్రంలో వాడారట! అలాగే గుర్రపు బగ్గీలు. కార్లు కూడా!

అడెలా క్వెస్టెడ్ అనే ఆంగ్ల యువతి ఇంగ్లండులోని ఒక రేవు పట్టణంలో ఓడెక్కటంకోసం ఓడ ఎక్కడంతో చిత్రకథ ప్రారంభమవుతుంది. ఆమెతో పాటు ఆమెకు కాబోయే అత్తగారయిన మిసెస్ మూర్ కూడా వస్తుంది మిసెస్ మూర్, క్వెస్టెడ్ కలసి చంద్రాపూర్ చేరుకొంటారు. అక్కడ చంద్రాపూర్ మెజిస్ట్రేటు క్వెస్టెడ్‌కు కాబోయే భర్త అయిన రోనీ స్వాగతం యిస్తాడు.

బొంబాయి ఓడరేవులోను, రైలులోను, చంద్రాపూర్ స్టేషన్‌లోను ఆ తరువాత చంద్రాపూర్ ఆంగ్లేయుల క్లబ్‌లోను అధికారంలోవున్న ఆంగ్లేయుల దాబు. దర్పం మిసెస్ మూర్‌కి, క్వెస్టెడ్‌కి ఏ మాత్రం నచ్చవు భారతీయుల గురించి తెలుసుకోడానికి. భారతదేశం అందవలసినదానిని. చారిత్రక ఔన్నత్యాన్ని తిలకించడానికి వచ్చిన వారిద్దరికీ తోటి ఆంగ్లేయుల ప్రవర్తన కృత్రిమంగా కనిపిస్తుంది. క్వెస్టెడ్ ఒక రోజున సైకిల్ మీద అడవుల్లోకి వెడుతుంది అక్కడ శిథిలావస్థలోవున్న ఒక దేవాలయం. అందులోని శృంగార చిత్రితమయిన బొమ్మలో అమెలో ఏదో తెలియని అనుభూతిని కలిగిస్తాయి,

డాక్టర్ అజీజ్ అనే ముసిం యువకుడు మిసెస్ మూర్‌కి పరిచయమవుతాడు. మరబార్ గుహలను మిసెస్ మూర్‌కి — మిస్ క్వెస్టెడ్‌కి చూపించడానికి డాక్టర్ అజీజ్ అంగీకరిస్తాడు. ఆ గుహలలో ప్రేతాత్మలు వుంటాయని హిందూయేతరుడయిన ప్రొఫెసర్ గోడ్బోలే హెచ్చరిస్తాడు. మరబార్ గుహల వద్ద మిసెస్ మూర్ అలసిపోయి కూర్చుంటుంది. మిస్ క్వెస్టెడ్‌ను అజీజ్‌తో కలిసి మిగిలిన గుహలను చూడవలసిందిగా పంపుతుంది. వారి వెంట ఒక గైడు కూడా వుంటాడు. డాక్టర్ అజీజ్ సిగరెట్ త్రాగడానికి అవతలికి వెళ్ళినప్పుడు క్వెస్టెడ్ ఒంటరిగా ఒక పెద్ద గుహలోకి వెడుతుంది. ఆ తరువాత కొద్ది క్షణాలకు అమె పెద్దగా కేకలు వేసుకుంటూ భీతావహురాలయి కొండ క్రిందకు పారిపోయివస్తుంది. అదే సమయంలో అటువచ్చిన ఒక ఆంగ్ల స్త్రీ ఆమెను తన కారులో ఇంటికి తీసుకొని వెడుతుంది క్వెస్టెడ్ శరీరం నిండా గాయాలే. మిసెస్ మూర్, అజీజ్ తిరిగి యింటికివచ్చేసరికి అజీజ్‌ను మానభంగం ప్రయత్నం నేరంపై పోలీసులు అరెస్టు చేస్తాడు. అజీజ్‌కు మిత్రుడయిన ప్రిన్సిపాల్ ఫీల్డింగ్ అజీజ్‌ని రక్షించడానికి నడుం కడతాడు.

క్వెస్టెడ్‌గా జూడీ డేవిస్ మిసెస్‌మూర్‌గా పెగ్గీఆష్ క్రాఫ్ట్ డాక్టర్ అజీజ్‌గా విక్టర్ బెనర్జీ, ఫీల్డింగ్‌గా జేమ్స్‌పాన్స్, ప్రొఫెసర్ గాడ్బోలేగా అలెక్‌గినెస్ నటించారు. అమాయకుడయిన అజీజ్‌గా విక్టర్ బెనర్జీ, మిసెస్ మూర్‌గా అస్క్రాఫ్ట్‌ల నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొంటుంది.

ఎం ప్రయోజనం కోసం డేవిడ్ లీన్ ఈ చిత్రాన్ని తీశారన్న సంగతి అంతతేలికగా తోడవడదు. భారతీయులంటే అభిమానం వున్న ఆంగ్లేయులు కూడా వున్నారని చెప్పడంకోసమేనా? కాంగ్రెస్ పార్టీని స్థాపించిన హ్యూమ్‌ని, గోదావరి బ్రిడ్జిని నిర్మించిన ఆర్థర్ కాటన్‌ని భారతీయులెలా మరిచిపోగలరు? 300 ఎండుపాటు భారతదేశాన్ని కొల్లగొట్టిన తెల్లదొరల పాలనను ఎలా విస్మరించగలరు?

—వెంకట్రావ్.

విన్నకోట మాధవరావు కాలధర్మం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 8: విమర్శ కావలిగ కావ్యతత్వ విశారద శ్రీ విన్నకోట మాధవరావు తమ 81వ ఏట హైదరాబాద్ గగన్ మహల్ ఆస్పత్రిలో స్వల్ప అస్వస్థతతో 4వ తేదీ రాత్రి 10-40 గంటలకు నిర్యాణం చెందారు

శ్రీ మాధవరావుగారి మృతితో తెలుగు దేశం ఒక మంచి విమర్శకుడిని, రచయితని కోల్పోయింది, వీరి రచనలు పెక్కు. అందులో మూడు గ్రంథములు విశ్వవిద్యాలయాల్లో పాఠ్య గ్రంథాలుగా వున్నాయి. వారి రచనలు లిన్నిటలో పేరు పొందినవి. ప్రామాణిక గ్రంథాలుగా పరిగణింప బడుచున్నవి 1. ప్రబంధ వాఙ్మయ పరిణామము (కావ్యరీతులు) 2. కావ్యశిల్పము.

శ్రీ మాధవరావుగారికి ముగ్గురు కుమారులు. అయిదుగురు కుమార్తెలు, కొన్నివేల మంది శిష్యులు. ప్రశిష్యులు, బంధువులు. మిత్రులు వున్నారు.

రెండు దశాబ్దాల ముందు తెలుగు దేశంలో పాహతి పేరా సంస్థగా వెలసిన ఆంధ్ర నలందాకు శ్రీ మాధవ రావు వ్యవస్థాపక కార్యదర్శి. ఆంధ్ర నలందా సంస్థకు కీ. శే. డాక్టర్ అడుసుమిల్లి నారాయణ రావు వ్యవస్థాపకుడు శ్రీ మాధవరావు గారి ఆధ్వర్యంలో సంస్కృత కళాశాల, పాఠశాల గ్రంథాలయము నిర్మిస్తూంగా కొనసాగాయి,

శ్రీ మాధవరావు చిన్ననాటి నుంచి కవితాధారుడు. శ్రీ పింగళి లక్ష్మీకాంతంతోను, మండలూరి కృష్ణారావు తోను కలసి పెక్కు నాటకాలలో నటించారు. కళాప్రబోధ నాట్యమండలి అధ్యక్షులుగా, వ్యవస్థాపకులుగా వ్యవహరించారు. అనేక నాటక పోటీలలో పాల్గొని బహుమతులు పొందారు.

పంటలపై డి.డి.టి. చల్లవద్దు

న్యూఢిల్లీ అక్టోబరు 8: పంటలపై డి.డి.టి. చల్లడం నిరమించాలని డాక్టర్ కె. ఎన్. మెహ్రోత్రా అనే శాస్త్రవేత్త సూచించాడు.

ప్రస్తుతం ఆరోగ్యరంగంలో దాదాపు 12 వేల టన్నులు వ్యవసాయ రంగంలో 2 వేల టన్నులు డి. డి. టి. ఉపయోగిస్తున్నారు.

డి. డి. టి. వల్ల మరణాలు సంభవించినట్లు వార్తలు రానప్పటికీ దాని వల్ల ప్రమాదం వుందని అయన హెచ్చరించాడు

ప్రజారోగ్యానికి సంబంధించి డి. డి. టి. ని వెంటనే తొలగించడం కష్టమనీ, అయితే డి. డి. టి. వల్ల కలిగే హానిని తగ్గించడానికి చర్యలు గైకొనాలని అయన సూచించాడు.

కరవు బాధితులకు ప్రత్యేక విభాగం

అనంతపూర్, అక్టోబరు 8: ప్రకృతి వైపరీత్యాలకు గురయినవారికి తక్షణ సహాయం అందించేందుకు కేంద్రం ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటుచేయాలని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీనాయకుడు శ్రీ పి. ఉపేంద్ర విజ్ఞప్తిచేశాడు.

కేంద్ర అహార వ్యవసాయశాఖలోకాని, గ్రామీణాభివృద్ధి శాఖలోకాని ఈ విభాగాన్ని ఏర్పాటుచేయ దగునని అయన సూచించాడు.

వరదలు, తుఫానులు, దుర్భిక్షంవంటి ప్రకృతి వైపరీత్యాల బాధితుల సహాయార్థం ఇప్పుడు అనుసరించే పద్ధతి జటిలంగా వున్నందున బాధితులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఇక్కడ జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అయన అన్నాడు.

తాను సూచించిన విధంగా ప్రత్యేక విభాగం ఏర్పాటుచేస్తే దేశంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా వెంటనే బాధితులకు సహాయం అందించడానికి వీలవుతుందని అయన అన్నాడు.

ఈ విషయంలో కేంద్రం రాష్ట్రాల మధ్య తగు ఏర్పాట్లు జరగాలన్నాడు.

నదీ జలాలను, సహజ వనరులను వినియోగించుకునేందుకు కేంద్రమే హేతుబద్ధమైన విధానం రూపొందించాలని జాతీయ పవర్ గ్రేడ్‌లాగా ఇందుకు ఏదయినా ఉపాయం ఆలోచించాలని. దీనిని జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో చర్చించాలని ప్రధానికి అయన సూచించాడు.

ఆంధ్రప్రదేశ్‌లో 18 జిల్లాలు దుర్భిక్షానికి గురవడంతో డి. 860 కోట్లు విలువగల పంటలు నష్టమైనాయని చెప్పాడు. ఈ పరిస్థితి నెదుర్కొనడంలో డి. 460 కోట్లు సహాయం ఇవ్వని కేంద్రాన్ని రాష్ట్రం అర్థించిందని చెప్పాడు.

డెర్బీ గురుద్వారాకు పోలీసు దిగ్బంధన

లండన్, అక్టోబరు 8: ఇరవయికి 175 కి.మీ.ల దూరాన ఉన్న డెర్బీవద్ద సిక్కు తీవ్రవాదులకు బారిని వ్యతిరేకించేవారికి మధ్య ఒక గురుద్వారా కైవసానికై జరిగిన ఘర్షణలో పోలీసులు ఆ గురుద్వారా చుట్టుపట్ల ప్రదేశాన్ని నిలువేసివేశారు.

గురుద్వారాలో ప్రార్థనలకై తమకు ప్రవేశం లభించలేదని తీవ్రవాద సిక్కులు విరసన ప్రదర్శనలు చేయడం, గతరాత్రి మూకుమ్మడి దహనాలు జరిగాయి. అంతకుముందు వారు కోర్టు ఉత్తర్వులపై శాంతియుతంగా గురుద్వారాను ఖాళీచేశారు వారు మేనేజిమెంటు కమిటీకి గంటివేసి వారంరోజులు గురుద్వారాను ఆక్రమించి ఉన్నారు అయితే వారు ఖాళీ చేయాలని ఆ కమిటీ కోర్టు ఉత్తర్వు పొందింది. ఎన్నికయిన ఆ కమిటీకి గురుద్వారా నిర్వాహణను నష్టగింపజేయడం ద్వారా కోర్టు ఉత్తర్వు అమలుకు పోలీసుల ప్రయత్నిస్తూవచ్చారు. చివరకు తీవ్రవాదులు ప్రశాంతంగా దానిని ఖాళీచేశారు. అయితే వారు తిరిగి ప్రార్థనల కోసం వస్తామనగా కమిటీ అనుమతించలేదు.

ఈ రాత్రి ఆ ఎడెత్రంలో ఉద్రిక్తత నెలకొన్నది. అరెస్టులు మాత్రం ఎమీ జరుగలేదు. పర్యవసాన నివారణకు పోలీసులు పూర్తిఅలర్టుతో అయత్రమై ఉన్నారు

గత ఒక సంవత్సరంలో తీవ్రవాద సిక్కులు, ముఖ్యంగా అంతర్జాతీయ సిక్కు యువకుల సమాఖ్య దేశంలో పెద్ద గురుద్వారాలన్నిటిని కైవసం చేసుకొనడానికి ప్రయత్నిస్తూ ఉన్నారు. వారు చాలా వరకు సఫలురై, పెద్ద ఆదాయాలున్న చాలా గురుద్వారాలు కైవసం చేసుకున్నారు

రసాయన సంస్థలపై తణిఖీ బృందం

న్యూఢిల్లీ, అక్టోబరు 8: భోపాలు విషవాయు విషాదం వంటివి తిరిగి జరగకుండా ఉండేందుకుగాను, పారిశ్రామిక నగరాలలో నిర్మితమైన ప్రమాదకర రసాయన పరిశ్రమలపై తణిఖీ, సర్వే చేసేందుకుగాను ప్రభుత్వం నిపుణులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తోంది.

పబ్లిక్ హెల్త్ పేజ్ రంగంలోగల రసాయన, పెట్రో రసాయన, ఔషధోత్పత్తుల సంస్థల సీనియర్ ఎక్జిక్యూటివ్‌ల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ 7న కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎన్ డి తివారి ఈ విషయం వెల్లడించాడు.

ఆ ప్రతి విషయంలో నిర్దోషమైన వ్యవస్థను ఏర్పరచడం ప్రభుత్వ ఉద్దేశమని, దీనిని సాధించేందుకు గాను ప్రభుత్వము కఠిన చర్యలు తీసుకొనడానికి వెనుకాడదని అయన చెప్పాడు

కాసన సంబంధంగాను, వ్యవస్థా పరిశ్రమణ సందర్భంగాను గట్టి చర్యలు తీసుకొనబడాయనకూడా శ్రీ తివారీ అన్నాడు

భోపాల్ విషవాయు విషాదం తర్వాత కూడా రసాయన పరిశ్రమలనుండి గ్యాసు వ్యాప్తివార్తలు రావడాన్ని బట్టి, మొదట్లో కొద్ది జాగ్రత్తలుపడ్డా, మళ్ళీ మామూలు పరిస్థితులూ వ్యవహారాలు సాగుతున్నట్లు అనిపిస్తుందని అయన విచారం వ్యక్తం చేశాడు.

కాలం చెల్లిపోయి, ప్రమాదకరంగా తయారయిన రసాయన సంస్థలను వేర్పరచాలని అయన అన్నాడు వానిని అధునికరించాలని, సామర్థ్యం పెంచాలని, పూర్తి భద్రతా జాగ్రత్తలు కల్పించాలని కేవలం కొత్త సంస్థలను తుప్పుతెప్పలుగా ఏర్పాటు చేయడం చాలదని అయన అన్నాడు

అమృతసర్, అక్టోబరు 8: ఐదుగురు వీటిపాడుల నివాసులతో కూడిన బృందం ఒకటి అక్టోబరు 14 నుండి 16 రోజులు సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తుందని విన్నవించటం అధికారికంగా ప్రకటించబడింది

పోలీస్‌స్టేషన్‌పై సైనికుల దాడిపై కేంద్రానికి కేరళ ప్రభుత్వం నివేదిక

త్రివేంద్రం, అక్టోబరు 8: ఇక్కడికి సమీపంలోని నేమం పోలీస్‌స్టేషనుపై ఈ 6న సైనిక సిబ్బంది దాడి జరపటం గురించి కేరళ ప్రభుత్వం ఒక అత్యవసర నివేదికను కేంద్రానికి పంపుతున్నది. ఈ దాడిలో 9 మంది పోలీసులకు గాయాలయ్యాయి.

నేడు ఆ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన రాష్ట్రహోంమంత్రి శ్రీ బాయ్‌లర్ రవి పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, ఈ సంఘటనగురించి దర్యాప్తు జరిపేందుకు కావలసిన యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని అన్నారు. ఈ దాడికి ప్రేరేపణపీడీలేదని పోలీసులు, ఇతరులు తమకు చెప్పారని శ్రీ రవి తెలిపాడు.

లారీ ఢీ: వ్యక్తి మృతి

నూజివీడు, అక్టోబరు 8: స్థానిక కొత్త పేటలోని చిన్న గాంధీబొమ్మ వద్ద బస్సిడి పుల్లారావు (50) వీరాపలాలు అమ్ముకుంటూ ఒక యింటిముందు వుండగా. ఆగిరిపల్లి వైపు నుండి వస్తున్న ఒక లారీ మలుపు తిరగబోయి పుల్లారావును ఢీకొనగా తలమీద బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించాడు.

ఆ సమీపంలోనే వున్న (యూబాలుడు మరణించిన పుల్లారావు మనుమడే) భయంకరమైన ఆ దృశ్యాన్ని చూచి భయకంపితులై ఆటు ఇటు పరుగెత్తడంతో సమీపంలో ఎలక్ట్రిక్ స్తంభానికి కొట్టుకున్నందున వ్యక్తి గాయాలు తగిలాయి.

శవం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయబడింది. దెబ్బలు తగిలిన ముగ్గురుపిల్లల్ని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకై చేర్చారు.

డి. యస్. పి. రాజు పర్యవేక్షణలో సి. ఐ శ్రీ పి. కోటేశ్వరరావు అధ్వర్యాన్న యస్. ఐ. శ్రీ. యం. దావ్ దర్యాప్తు చేస్తున్నాడు. (క)

పాప్యులర్ ఘామార్టు

క్వాలిటీ కలిగి వివిధ వెరైటీ లలో 5 నుండి 20 శాతం పైగా అనగా 2 నుండి 30 రూపాయల వరకు రేట్లు రాయితీగా వుంచామని పరిశీలించిన గమనించగలరు మరియు జత కూని ఉచిత బహుమతి లాటరీ కూపన్ కూడా పొందండి.